


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 30-7-2025 పేజీలు: 24




## 20,000 స్టార్టప్‌లు.. లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యం

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

2వ పేజీలో

## భీమిలి సముద్ర తీర ప్రాంత పరిరక్షణకు కార్యాచరణ

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

7వ పేజీలో





# మట్టి మాఫియాలో రాబందులు..!

- అక్రమ వ్యాపారాలకు అడ్డాగా పద్మనాభం మండలం ?
- మైనింగ్ మాఫియా తో రారాజులు
- పెద్దల సహకారంతో సాగుతున్న వ్యవహారం
- శివారు ప్రాంతాల నుంచి ఇసుక, మట్టి అక్రమ తరలింపు
- నేతలతో అధికారుల లాలూచీ
- అడ్డగోలు సంపాదన కోసం సిగపాట్లు
- కళ్ళుమూసుకున్న రెవెన్యూ యంత్రాంగం
- ఈ వ్యవహారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని పలువురి వినతి



2వ పేజీలో




# రుషికొండ ప్యాలస్‌ని ఎలా వినియోగించుకోవాలి?

- రూ.50-60 కోట్లు ఖర్చు చేస్తే రిసార్టుగా మార్చే అవకాశం
- పర్యాటకులను ఆకర్షించగలమా? లేదా? అన్న మీమాంస లో కూటమి ప్రభుత్వం

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)

ఋషికొండ ప్యాలస్.. ఈ పేరు చెప్తేనే సుమారు 500 కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన అద్భుతమైన భవంతి గుర్తుకు వస్తుంది. రుషికొండను దొలిచి, ఏళ్ల తరబడి సాగిన నిర్మాణం తర్వాత అత్యద్భుత రాజప్రసాదం అందుబాటులోకి వచ్చింది. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇంతటి కాస్ట్లీ ప్యాలస్ నిర్మాణం జరిగిపోయింది. జగన్మోహన్ రెడ్డి తన ఆలోచనలకు పదులు పెట్టి, కలలను నిజం చేసుకుంటూ (తరువాయి 2వ పేజీలో)



## ఊరంత నిర్మాణానికి సూదంత బెజ్జంతో సరిపెట్టిన ప్లానింగ్ అధికారులు

అక్రమ నిర్మాణాన్ని మొత్తం కూల్చి వేయాలంటున్న స్థానికులు



6వ పేజీలో

సూర్య ఎఫెక్ట్

# జీతాలు పెంచండి మహాప్రభో..!





7వ పేజీలో

- వెటర్నరీ కార్మికుల వేడుకోలు
- 8 నెలల క్రితం కౌన్సిల్ తీర్మానం చేసిన కలగని మోక్షం
- జీవీఎంసీ పరిధిలో 52 మంది కుక్కలు, పశువులు, పాములు పట్టే కార్మికులు
- రెండు దశాబ్దాలకు పైగా విధులు
- ఇప్పటికీ రూ.18.500 వేతనాలు
- దీన్ని రూ.24,500 పెంచాలని కౌన్సిల్ తీర్మానం
- ప్రభుత్వం నుంచి రాని ఆమోద ముద్ర

# 20,000 స్టార్టప్‌లు లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యం

## జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

**విశాఖపట్నం, జూలై 29, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనిక చొరవ మరియు ఆలోచన నుంచి వచ్చినదే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. మంగళవారం వుడా చిల్డ్రన్ ఏరినాలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న ప్రతిభావంతులైన జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బందిని ఒకే వేదిక పైకి తీసుకువచ్చి రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయటం ఒక ప్రత్యేక సందర్భాన్ని సూచిస్తుందని అన్నారు. రాబోయే సంవత్సరాల్లో 20వేల స్టార్టప్ లను కలిగి ఉండాలని వాటి ద్వారా లక్ష ఉద్యోగాలను సృష్టించాలనేది ప్రభుత్వ లక్ష్యం అని ఆ దిశగా మనందరం కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది శిక్షణా కార్యక్రమం మాత్రమే కాదని మీలో ప్రతి ఒక్కరిలో ఉన్న అద్భుతమైన సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఒక చక్కనైన అవకాశం అని అన్నారు. శిక్షణ పొందిన మీ ద్వారా రాష్ట్రమంతటా స్టార్టప్ లపై ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో సూర్య తేజ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న 130 మంది ఎంపిక చేయబడిన జివిస్డబ్ల్యూఎస్ సిబ్బందిలో మాస్టర్ డిగ్రీలు మరియు పీహెచ్‌డీలు చేసిన వారు ఉన్నారని, మీ సామర్థ్యానికి ఈ శిక్షణ తోడై అట్టడుగునున్న ఆవిష్కరణలను వెలుగులోకి తెచ్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఇది రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యొక్క పరిశ్రమ మరియు ఆర్థిక భాగస్వాములు విశిష్ట వక్తలు మరియు ఎంపిక చేయబడిన జీవిస్డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి.. ఇంకొకరి పరిస్థితి విషమం



**లక్కవరపుకోట, జూలై 29, మేజర్ న్యూస్:** మండలం లోని రంగరాయపురం గ్రామ పరిధి లోని విశాఖ అరకు ప్రధాన రహదారి పై సాయంత్రం 5.30 గంటల ప్రాంతం లో కొత్తవలస నుంచి పాసింజర్లతో వస్తున్న ఆటో పై కి ఎల్ కోట నుంచి అటుగా కొత్తవలస రూట్ లో వెళు తున్న ద్విచక్ర వాహనదారుడు ఆకస్మాత్తు గా ఆటో వైపు వచ్చి డీ కొనడంజరిగింది ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడం తో ఆటో బోల్తా పడిన సంఘటన లో ఆటో లో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలు కాగా వారిని అంబులెన్సు లో ఎల్ కోట పోలీసులు ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు అయితే ఈ ప్రమాదం లో గాయపడిన వృద్ధుడు హాస్పిటల్ లో మృతి చెందగా ఆటో ని గుద్దిన ద్విచక్ర వాహన దారుడీ పరిస్థితి విషమం గా ఉందని ఎస్ ఐ నవీన్ పడాల్ మిగిలిన వారికి చికిత్స జరుగుతుంది అని కేసు నమోదు చేసి నట్టు అయన తెలిపారు

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



**రామభద్రపురం, జూలై 29, మేజర్ న్యూస్:** రామభద్రపురం గ్రామమలో మండల వ్యవసాయ అధికారి అమరశివ పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రత్తి పంటలో రసం పీల్చు పురుగు నివారణ మరియు మెగ్నిశియం సూక్ష్మ పోషకాలు లోప నివారణకు తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు తెలియపరిచారు. అదే విధంగా మొక్కజొన్న పంటలో 2వ దపా ఎరువుగా నానో యూరియా 500యంఎల్ పిచికారి చేయమని రైతులకుతెలిపారు. పంట ఋణం లేని రైతులు మొఖజొన్న పంటకు పంటల భీమా ఈనెల 31వ లోపల మీ సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అదికారి పి. వెంకటరమణ, ఎన్. జ్యోత్స్న రైతులుపాల్గొన్నారు.

# మట్టి మాఫీయా లో రాబందులు.!





**(మేజర్ న్యూస్, పద్మనాభం)**

దోపిడీ వర్గాలకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఒకటే. పరిస్థితులను బట్టి, సందర్భాన్ని బట్టి, సమయాన్ని బట్టి ఈ దోపిడి వర్గానికి చెందిన నాయకులు ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నారు. అడ్డగోలు సంపాదన కోసం పార్టీలు మారుతున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి చేరడం వీరికి ఆనవాయితీగా మారింది. ప్రభుత్వ ముద్రతో సహజ వనరులను దోచుకోవడం దాని ద్వారా భారీగా లాభపడటం వారికి తెలిసిన విద్య. తాజాగా విశాఖ జిల్లాలో కూడా దోపిడి వర్గాలకు చెందిన కొందరు రాజకీయ నాయకులు అడ్డగోలు సంపాదనకు తెర లేపారు. ప్రతిపక్ష పార్టీ నుంచి అధికారపక్ష పార్టీలో చేరి తమ పనులను ఎంచక్కా చేయించుకుంటున్నారు. రెండు చేతులా సంపాదిస్తున్నారు. విశాఖ జిల్లాలో పద్మనాభం ప్రాంతంలో కూటమి నాయకులమని చెప్పుకుని కొందరు హడావిడి చేయడం కనిపిస్తుంది. ఇటీవల ఈ నియోజకవర్గంలోని కొందరు వైసీపీ నాయకులు జనసేన పార్టీలో చేరారు!! వారు గతంలో ఇసుక, మట్టి అమ్మకాల ద్వారా బాగా లాభపడ్డారు. ఇప్పుడు కూడా అవే వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. వీరికి పోటీగా ఇంకెవరైనా వస్తే వారిపై అధికార జులుం ప్రదర్శిస్తున్నారు. గత వైసిపి పాలనలో మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందాన సాగిన వీరి వ్యవహారం కూటమి ప్రభుత్వం రాకతో వారి వ్యాపారానికి గండి పడింది. ప్రభుత్వం నుంచి కేసులు, వేధింపులు ఉంటాయని భావించి, తమ వ్యాపారానికి ఎక్కడ ఆటంకం ఏర్పడి తీవ్ర నష్టం ఏర్పడుతుందని భావించి, తమ వ్యాపార అభివృద్ధి కోసం, అధిక లాభార్జన కోసం భీమిలీ నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు ఆ పార్టీ నుంచి కూటమి పార్టీలోకి చేరడం జరిగింది. ఇక కూటమి ప్రభుత్వంలో చేరడమే తరువాయి కూటమి పెద్దల అండదండలతో మళ్ళీ తమ వ్యాపారాన్ని ప్రారంభించారు. అడ్డగోలు సంపాదన మొదలెట్టారు.

### మట్టి, ఇసుక అక్రమ తవ్వకాలు ?..

కూటమి నాయకులు ఇసుకను ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి అధికారిక ముద్రతో అమ్ముకుంటున్నారు. భీమిలీ నియోజకవర్గంలో పద్మనాభం మండలం లో కూటమి నేతల కనుసన్నల్లో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. పద్మనాభం మండలం పాండ్రంకి పంచాయతీ సామయ్యవలస లో అక్రమ మైనింగ్ అనుమతులు లేకుండా మట్టి త్రవ్వకాలు చేస్తూ విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో ఆడ్డుగోలు అనుమతులతో అమ్ముకుంటున్నారు. అదే విధంగా కొండలను, ప్రభుత్వ భూములను తవ్వి మట్టిని తర లించుకుపోతున్నారు. రాజకీయ నాయకులు పోటీ పడుతున్నారు.

### అక్రమ వ్యాపారానికి వాహనాలకు రాజముద్ర ?..

ఇతర ప్రాంతాల నుంచి తమ వాహనాల ద్వారా ఇసుక, మట్టిని అక్రమంగా తీసుకువచ్చి వాటిని భారీ మొత్తంలో అమ్మకాలు చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరూ కూడా ఈ వాహనాలను అడ్డుకునేందుకు వీలు లేదు. ఆ విధంగా గ్రీన్ ఛానల్ పేరట రాజముద్ర వేసి ఈ వాహనాలను తరలిస్తున్నారు. ఈ లారీలు గమ్యస్థానాలకు వెళ్లేటపుడు మధ్యలో ఎవరూ అడ్డగించకుండా ఉండేందుకు అధికారులతోనే ప్రత్యేకంగా 'గ్రీన్ ఛానల్' ఏర్పాటు చేయించుకోవడం విశేషం. ఆ లారీలు ఎక్కడ ఎదురైనా స్థానిక అధికారులు ఎవరూ అడ్డగించకూడదని అనధికార ఆదేశాలు కూడా జారీఅయ్యాయి.!!

### అధికారుల లాలూచీ..

బహిరంగంగా జరుగుతున్న ఈ అక్రమ వ్యాపారానికి అధికారులు కూడా వంత పాడటం రాజకీయ నాయకులకు కలిసి వచ్చింది. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు ఇటువంటి వ్యవహారాలు చేస్తే అప్పటి ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీ నాయకులు విరుచుకుపడ్డారు. వైసీపీ నేతల దురాగతాలను ఎండగట్టారు. తాము అధికారంలోకి వచ్చాక ఇటువంటి అక్రమ వ్యాపారాలను కొనసాగనివ్వమని, ఆ వ్యాపారాలు చేసే నేతలకు అర దండాలు వేయిస్తామని ప్రగల్బాలు పలికారు. ఆ సమయంలో అక్రమ వ్యాపారాలు చేసే వైసీపీ నాయకులు నేడు జనసేన పార్టీలో చేరి కూటమి ప్రభుత్వ పెద్దలుగా చలామణి అవుతూ మళ్లీ తమ అక్రమ వ్యాపారాలను కొనసాగిస్తున్నాట్లు తెలుస్తోంది. అడ్డుగా ఉన్న అధికారులను లొంగదీసుకుంటున్నారు. వారికి కావలసిన కమిషన్లను ముట్ట చెబుతున్నారు. అధికారులు లాలూచీ పడటంతో వీరి పని సులభతరమైంది. పెందుర్తి నియోజకవర్గం కేంద్రంగా సాగుతున్న ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వ పెద్దలు పెద్దగా పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ వ్యవహారంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### పద్మనాభం రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే మట్టి మాఫీయా..!

అనధికార అనుమతులు తీసుకొని ఎక్కడో సర్వే నెంబర్ పై అనుమతి తీసికొని దాని బూచి చూపిస్తూ ఇష్టం వచ్చినట్లు పద్మనాభం మండలం లో ఎక్కడ బడితే ప్రభుత్వ భూముల్లో మట్టి ని తవేస్తూ దర్జాగా లక్షల్లో అమ్మకాలు చేస్తున్నారనే బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామయ్య వలస లో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై ఇప్పుడు వరకు రెవెన్యూ అధికారులు తొంగి చూడలేదు. భారీగా ముడుపులు అందడం తో కళ్ళు మూసుకొని కూర్చుంటున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టి సరిస్తే అసలు బాగోతం వెలుగు చేస్తుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ఎలా వినియోగించుకోవాలి?

నిర్మించిన భవంతి ఇది. మూడు రాజధానుల నినాదంతో జగన్మోహన్ రెడ్డి విశాఖ ను పరిపాలన రాజధానిగా చేయాలని తలపెట్టారు. ప్యాలస్ నుంచి పరిపాలన సాగించాలన్న తన ఆలోచనలను నిజం చేసుకోవడం కోసం ఆయన ఎంతో ముందు చూపుతో విశాఖలో ఈ ప్యాలెస్ నిర్మించారన్నది నిజం. అప్పటి పర్యాటక శాఖ మంత్రి రోజా, పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా వేద పండితుల సమక్షంలో ఈ ప్యాలెస్ గృహప్రవేశ కార్యక్రమం కూడా జరిగిపోయింది. అయితే తాను ఒకటి తలిస్తే... దైవం ఒకటి తలచినట్లు అయింది జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల వ్యవహారం. ఈ భవంతి నిర్మాణం దాదాపు చివరి దశకు వచ్చే సమయానికి జగన్ మోహన్ రెడ్డి అధికారం కోల్పోయారు. జగన్మోహన్ రెడ్డి కనీసం ఒక్కసారి కూడా ఆ ప్యాలస్లో అడుగుపెట్టలేకపోయారు. ఈ భవన నిర్మాణం కొనసాగుతున్న సమయంలోనే అప్పటి ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు దీనిపై అనేక వ్యాఖ్యలు, ఆరోపణలు చేశారు. ఒక వ్యక్తి కోసం ఇంతటి పెద్ద భవంతులు నిర్మించడాన్ని చంద్రబాబు సహా కూటమి నేతలు తప్పు పట్టారు.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన చాలాకాలం తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు ఈ ప్యాలస్ ని సందర్శించి ఆశ్చర్య చెకితులయ్యారు. సుమారు 6 నెలలు కిందట కూటమి పెద్దలు ఈ ప్యాలెస్ ను సందర్శించి దీన్ని ఏ విధంగా ఉపయోగించాలో తెలియక మౌనంగా వినుతిరిగారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం ఈ ప్యాలెస్ ను 50 నుంచి 60 కోట్లు ఖర్చు చేసి రిసార్టుగా మార్చాలన్న ప్రతిపాదన కూడా ప్రభుత్వం ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్యాలెస్ ను పూర్తిస్థాయి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిర్మించడం వలన పర్యాటకుల తాకిడి ఎక్కువైతే ప్యాలస్ విలువ తగ్గిపోతుందన్న అభిప్రాయాన్ని కొంతమంది వ్యక్తం చేస్తున్నారు. అలాగే టైర్ టు సిటీ అయిన విశాఖపట్నంలో లగ్జరీ రిసార్ట్లో బస చేసేందుకు అనుకున్న స్థాయిలో పర్యాటకులు వస్తారా? లేదా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దీంతో ఈ రుషికొండ ప్యాలెస్ ను ఏ విధంగా వినియోగించాలో తెలియక ప్రభుత్వం మౌనం వహిస్తోంది.




## బయ్యవరం జాతీయ రహదారిపై లారీని ఢీ కొన్న బస్సు...



**కశింకోట, జూలై 29, మేజర్‌న్యూస్:** కశింకోట మండలంలోని బయ్యవరం జాతీయ రహదారి పై ముందు వెళ్తున్న లారీని వెనుక వస్తున్న బస్సు ఢీ కొట్టినా ప్రమాదంలో బస్సులో ఉన్న ఇద్దరు డ్రైవర్లతో కలిపి మరో ఇద్దరు ప్యాసింజర్స్ మొత్తం నలుగురు గాయాల పాలయ్యారు. మరో నలుగురికి చిన్న చిన్న గాయాలయ్యాయి.పోలీసులు అందించిన వివరాలు ప్రకారం బాపట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సోమవారం రాత్రి తొమ్మిది గంటలకు బాపట్ల నుండి విజయనగరం బయలుదేరింది. మంగళవారం ఉదయం 6 గంటలకు బయ్యవరం వద్దకు చేరేసరికి ముందు వెళ్తున్న లారీ షడన్ బ్రేక్ వేయడంతో వెనక వస్తున్న ఆర్టిసి బస్సు లారీని బలంగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఆ సమయంలో బస్సులో 16 మంది ఉన్నారు. అందులో నలుగురు గాయాల పాలయ్యారు. మరో నలుగురికి చిన్న చిన్న గాయాలు అయ్యాయి. ప్రమాదంలో గాయాలు పాలైన వారిని స్థానికుల సహకారంతో అనకాపల్లి వంద పడకల హాస్పిటల్ కి అంబులెన్స్ లో తరలించారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ షేక్ ఖాసిం కు తీవ్ర గాయాల వడంతో ఎన్టీఆర్ హాస్పిటల్ లో ప్రధమ చికిత్స అనంతరం కే జి హెచ్ కు రిఫర్ చేశారు . అతనితో కలసి గాయపడ్డ మరో డ్రైవర్ డి సుధాకర్ రెడ్డి కూడా వెళ్లారు. గాయాల పాలైన ప్యాసింజర్స్. అమ్మిరెడ్డి చౌడేశ్వర్రావ్, ఎన్టీఆర్ ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్నాడు. మిగిలిన వారు ఎం. శ్రీనివాసరావు, టి. రాము, కే అంజనా ప్రసాద్, కే ఉమామహేశ్వరరావు, పి విష్ణు లు చికిత్స చేయించుకొని అక్కడ నుండి వెళ్లిపోయారు. కేసును కశింకోట ఎస్సై లక్ష్మణరావు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# లంకెలపాలెంలో అక్రమ కట్టడానికి నోటీసులు ఇచ్చామంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు వివరణ

### మరో ప్రక్క అక్రమ కట్టడం పనులు 24 గంటలు చేసేస్తున్నారు

(నేటి దినపత్రిక సూర్యా ప్రభావం)

సూర్య ఎఫెక్ట్





**పరవాడ, జూలై 29, మేజర్‌న్యూస్:** గెడ్డ వాగులో అక్రమ కట్టడం కొనసాగుతుందని నేటి దినపత్రిక సూర్య పత్రికలో వచ్చిన వార్త కు మహావిశాఖ నగరపాలక సంస్థ ఆరవ జోన్ అసిస్టెంట్ ప్రణాళికా విభాగం నుండి జూలై 25వ తేదీనే అక్రమ కట్టడం నిర్మిస్తున్న యజమానికి నోటీస్ అందించామని మంగళవారం తెలిపారు. అయితే లంకెలపాలెం సర్వే నెంబరు 139 గెడ్డ వాగు పోరంబోకులో అక్రమ కట్టడం నిర్మిస్తుండగా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం సర్వేనెంబర్ 140 నుండి మరో కొన్ని నెంబర్లు కలిపి అక్రమ కట్టడం నిలిపివేయాలని లేనిచో చర్యలు తీసుకుంటామని అంటూ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. లంకెలపాలెం గెడ్డ వాగులో అక్రమ నిర్మాణాలపై పత్రికల్లో వార్తా కథనాలు రావడంతో అక్కడ 24 గంటల పాటు శర వేగంగా అక్రమ నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయడానికి అక్రమ నిర్మాణదారుడు తెరచాటున తన పనులు తాను చేస్తున్నాడు. అధికారులు మాత్రం తాము నోటిసు ఇచ్చాము పనులు నిలుపు చేయమన్నాము అంటూ అక్రమ నిర్మాణదారుణకే సహకరించేందుకు మొక్కు చూపుతున్నట్లు స్థానికంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లంకెలపాలెం గెడ్డ వాగులో నిర్మాణానికి సహకరిస్తున్న జీవీఎంసీ ,రెవెన్యూ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. తెరచాటు అక్రమ నిర్మాణాలపై వెంటనే జీవీఎంసీ ఉన్నత అధికారులు ఖఠినచర్యలు చేపట్టాలని పలు ప్రజా సంఘాల సభ్యులు ఫిర్యాదులు చేయడానికి సిద్ధపడుతున్నారు. ఇప్పటికైనా లంకెలపాలెంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని పూర్తిగా తొలగించి గెడ్డవాగులను రక్షించాలని ప్రజల కోరుతున్నారు.

## పెన్షన్ లబ్ధిదారులను కించపరచడం తగదు

### డీఆర్డీఏ పిడి శశిదేవి



రావికమతం, జూలై 29, మేజర్‌న్యూస్: పెన్షన్ లబ్ధిదారులను కించపరచడం, అవమానించడం తగదని డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శశిదేవి తెలియజేశారు. మండలంలో టి. అర్జాపురం సచివాలయ సిబ్బంది, పెన్షన్ పంపిణీ చేస్తున్న సిబ్బంది పంచాయతీ కార్యదర్శి తో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టి. అర్జాపురం గ్రామంలో పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులను అవమానించారని ఐ వి ఆర్ ఎస్ కు లబ్ధిదారులు ఫిర్యాదు చేశారని వెల్లడించారు. ఇటువంటి ఫిర్యాదులు పునరావృత్తం కాకుండా సిబ్బంది జాగ్రత్త పడాలని సూచించారు. పెన్షన్ లబ్ధిదారులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఎంపీ సీతారామస్వామి పాల్గొన్నారు.

## విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ సేవలు మరింత పురోభివృద్ధి సాధిస్తాయి



**చింతపల్లి, జూలై 29, మేజర్‌న్యూస్:** విశాఖ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన చైర్మన్ గా జెవి సత్యనారాయణ మూ ర్తి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షణీయమని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి, పేట్ల పోతురాజు, అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ రహిమాన్, మాజీ సర్పంచ్ గంజారి రమణ అన్నారు. మంగళ వారం వారు మాట్లాడుతూ ప్రజా సమస్య లపై అలుపెరుగని ధీరుడు, పోరాట యోధుడు, సిపిఐ పార్టీ రాష్ట్ర సహా య కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి విశాఖ పట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు చైర్మన్ కావడం సంతోషకరమన్నారు. ప్రతి నిత్యం శ్రమించే వ్యక్తిత్వం కలిగిన జీవీ సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో బ్యాంక్ సేవలు మరింత పురోభివృద్ధి సాధిస్తాయని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎలమంచిలిలో వైసీపీ జెండా ఎగరేద్దాం - కన్నబాబు, ధర్మ శ్రీ, బొడ్డేడ



**మునగపాక, జూలై 29, మేజర్‌న్యూస్:** మండలం కేంద్రమైన మునగపాక రాహుల్ గాంధీ కళ్యాణ మండపంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ పై విస్తృతస్థాయి సమావేశం లో మాజీ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్,అనకాపల్లి పార్లమెంటు ఇంచార్జ్,యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్తగా నూతనంగా నియమితులైన కరణం ధర్మశ్రీ ని పరిచయం కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది, బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ,మాజీ శాసనసభ్యులు, యు.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు), రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ పాల్గొన్నారుమాజీశాసనసభ్యులు యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) మాట్లాడుతూచంద్రబాబుకు జగన్ ఫోబియా పట్టుకుంది అందుకే జగన్‌ను, వైఎస్ఆర్‌సీపీని భూస్థాపితం చేస్తానంటున్నాడు. పడుకున్నా..నిద్రలేచినా చంద్రబాబుకు జగనే గుర్తుకొస్తున్నాడు. జగన్నామస్మరణ చేయనిదే చంద్రబాబుకు పొద్దుగడవదు.కేసులుకు ఎవరూ భయపడొద్దు,ప్రజలే న్యాయ నిర్ణతలు వారే మీకు తాట తీస్తారు...వారే మీ తోకలు కత్తిరిస్తారు ఎవరి నాలుక మందమో అన్నది వారే చెబుతారు.ఎన్నికల ముందు మీరిద్దరూ సంతకాలు చేసి బాండ్లు పంపిణీ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను నెరవేరుస్తామని ప్రగల్బాలు పలికారు,కార్యకర్తలు ఎవరూ భయపడొద్దు విభేదాలు ఉంటే పక్కన పెట్టండి,పోలీసుల బెదిరింపులకూ ఎవరూ భయపడొద్దు.చట్టం అందరికీ వర్తిస్తుంది,ప్రజాస్వామ్యపద్ధతిలో ఎంతవరకైనా వెళ్తాం,రాష్ట్రంలో టీడీపీ ఎమ్మెల్యేలు మద్యం వ్యాపారాల్లోమునిగిపోతున్నారు.బెల్టు షాపులు విచ్చలవిడిగా పెట్టారు.చివరకు చిన్న పిల్లలను కూడా మద్యానికి బానిస చేస్తున్నారుకూటమి నాయకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు ప్రజలకు వివరించాలి. జగన్ పాలనకు, చంద్రబాబుకు మధ్య తేడాను తెలియజేయాలి, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేయాలిపార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా ముందుకెళ్దాం అన్నారుమాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అనకాపల్లి పార్లమెంటు ఇంచార్జ్ %ద% యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ గారుని మాట్లాడుతూ, కన్నబాబు, నేను మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డితో కలిసి పని చేసే రాష్ట్రంలో ఏకైక నాయకులు మని అన్నారు, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మీరంతా గజకర్ణ గోకర్ణ విద్యలు ప్రదర్శించి మోసంతో గెలిచారు.

## విద్యార్థులకు గుడ్ టచ్- బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం



**కశింకోట, జూలై 29, మేజర్‌న్యూస్:** మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శక్తి టీం ఆధ్వర్యంలో పాఠశాలలో గల విద్యార్థినిలకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం కసింకోట ఎస్సై ఎం మనోజ్ కుమార్ నేతృత్వంలో ఏఎస్ఐ రవణమ్మ, కానిస్టేబుల్ మహేష్, రెడ్డిలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు శారీరక శోషణను గుర్తించే విధానం, సురక్షితంగా ఉండే మార్గాలు, ఎవరైనా అసౌకర్యంగా తగిలితే ఎలా స్పందించాలో, తల్లిదండ్రులు లేదా పోలీసులతో ఎలా మాట్లాడాలో వివరించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ సందేహాలను అడిగి స్పష్టత పొందారు. ఈ కార్యక్రమం శారీరక, మానసిక ఆరోగ్యం పరిరక్షణలో భాగంగా పిల్లలలో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



**నెల్లిమర్ల, జులై 29, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మంగళవారం తనిఖీ చేశారు. గోదాం షట్టర్లకు, లోపలి గదులకు వేసిన సీళ్లను, తాళాలను పరిశీలించారు. బందోబస్తుపై సమీక్షించారు. సిసి కెమేరాల ద్వారా చుట్టుప్రక్కల, గొదాముల్లోని పరిస్తితులను పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని అధికారులను, పోలీసు సిబ్బందిని ఆదేశించేశారు. డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓ డి.కీర్తి, నెల్లిమర్ల తాహసీల్దార్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటిండెంట్ భాస్కరావు, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే లోకం




**నెల్లిమర్ల, జూలై 29, మేజర్ న్యూస్:** నగరపంచాయతీ అభివృద్ధిలో అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే లోకం నాగమాధవి వెల్లడించారు. చైర్ పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన నెల్లిమర్ల నగరపంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు ఆయా వార్డుల్లో సమస్యలను లేవెనెత్తారు. తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బూర సుజాత మాట్లాడుతూ వార్డులో బోరు మరమ్మత్తు చేపట్టడంతో పాటు సీసీ రహదారులు వేయాలని కోరారు. దాతలు సహకారంతో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తే రూ.51వేలు వ్యయం రాశారని ఏ వార్డుకి ఎన్ని ట్యాంకర్లు పంపించారో వివరాలు ఇవ్వాలని కౌన్సిలర్ లెంక హైమావతి, మైపాడ ప్రసాద్ ప్రశ్నించారు. నగరపంచాయతీ వీధి లైట్లు నిర్వహణ అధ్వానంగా ఉందని కౌన్సిలర్ జనా సంధ్యారాణి చెప్పారు. 16వ వార్డు కౌన్సిలర్ పాండ్రింకి సత్యవతి మాట్లాడుతూ వార్డులో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని అనేక సమావేశాలలో సమస్యను విన్నవించినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోలేదని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే మాధవి ఎఇ పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయ పంప్ సెట్ కనెక్షన్లు విషయంలోను వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. ఈయనపై ఆశాఖ సిఎండికి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. కమిషనర్ జయరాం మాట్లాడుతూ నగరపంచాయతీలో ఇటీవల గుర్తించిన 260 అక్రమ కుళాయి కనెక్షన్లు సంబంధించి ఒక్కొక్క కుళాయి కనెక్షన్ కి రూ.11 వేలు చొప్పున రెండు వాయిదాలో కట్టాలని సూచించారు. దీనికి కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. అలాగే జరజాపుపేటలో ఉన్న ఐదు షాపులను రెన్యూవల్ చేయడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. నగరపంచాయతీకి ఉన్నది తక్కువ ఆదాయం కనుక ప్రాధాన్యత ప్రకారం పనులు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో వైస్ చైర్మెన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## స్వమిత్ర సర్వే శిక్షణ కోసం 18 రెవెన్యూ గ్రామాలు ఎంపిక



**బొబ్బిలి, జూలై 29, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు స్వమిత్వ సర్వే ట్రైనింగ్ కోసం 18 రెవెన్యూ గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. వీరికి నోడల్ ఆఫీసర్ అయిన హేమంత్ కుమార్ (విలేజ్ సర్వేయర్, కారాడ) వారు శిక్షణ ఇచ్చి ఉన్నారు. వారి వెంట విలేజ్ సర్వేయర్లు కోమటిపల్లి, కమ్మ వలస,మెట్టవలస సిబ్బంది శిక్షణ ఇచ్చి ఉన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అల్లు భాస్కర్ రావు,ఏవో డి వి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. శిక్షణకు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సర్వే ఇంటి హక్కు పత్రము,ఖాళీ స్థలములు వివరాలు పూర్తిగా వెల్లడించడం జరుగుతుందని చెప్పారు.




## వసతి గృహాలకు స్థల సేకరణపై తహసీల్దార్‌ను కలిసిన సంక్షేమ శాఖ అధికారులు



**పూసపాటిరేగ, జూలై 29, మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పూసపాటిరేగ, చింతపల్లి బిసి వసతిగృహాలకు సొంత భవనాలు లేనందున ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలంటూ వసతి గృహాల వార్డెన్లు తాసిల్దార్ రమణను కార్యాలయంలో మంగళవారం కలిశారు. పూసపాటిరేగ, చింతపల్లిలో ఉన్న సంక్షేమ హాస్టల్లు సంత భవనాలు లేక అద్దె భవనాల్లో ఉన్నాయని పున్న వసతి గృహాల్లో కూడా ఇటువంటి సదుపాయాలు లేవని ఈ సందర్భంగా వసతిగృహ వార్డెన్లు అప్పలకొండ, శరన్మయి తాసిల్దార్ రమణ కు వివరించారు. వసతు గృహాల భవన నిర్మాణాలకు సంబంధించి నిర్మాణాలకు గాను నిధులు ఉన్నాయని, స్థల సేకరణ చేపట్టి తమకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వార్డెన్లు కోరారు. గతంలో జూనియర్ కళాశాల ఆనుకొని 10 సెంట్లు స్థలాన్ని ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా మండల సర్వే గణపతి గుర్తు చేశారు. అప్పుడు ఎందుకు నిర్మించలేదని ఈ సందర్భంగా గత విషయాలను తాసిల్దార్ వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. అప్పట్లో ఆ స్థలం చాలా నందన జాప్యం చేయడం జరిగిందని ఇప్పటికైనా ఆ స్థలాన్ని అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తాసిల్దార్ను వార్డెన్లు కోరారు. స్థలాలను పరిశీలించి ప్రభుత్వ స్థలాలు ఉంటే వాటిని గుర్తించి ఆ స్థలాలను అప్పగించేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తాసిల్దార్ వార్డెన్లకు చెప్పడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.

## బదిలీ అయిన సచివాలయ సిబ్బందికి సత్కారం



**తెర్లా, జూలై 29, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పనుకు వలస గ్రామంలో బదిలీ అయిన సచివాలయం ఉద్యోగులకు మంగళవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. గోపాల వలస పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి జి. వెంకట్రావు పనుకువలస సర్పంచ్ చంద క సత్య నారాయణ వారి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన సత్కారాలకి గ్రామస్తులు తోటి ఉద్యోగులు హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గోపాల వలస పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి జి వెంకట్రావు మాట్లాడుతూ గత ఐదేళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక రకాల సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన మీరు అక్కడ కూడా ఇలాగే పని చేసి ప్రజల మన్ననలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే పనుకు వలస సర్పంచ్ ప్రతినిధి చందక సత్య నారాయణ సన్మాన గ్రహీతుల గురించి మరెన్నో విషయాల ను వివరించారు. కార్య క్రమంలో వారితో పాటు వారి స్థానంలో బదిలీపై వచ్చిన సచివాలయం ఉద్యోగులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చర్చించాలి

### ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



**విజయనగరం, జూలై 29, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చర్చించాలని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయాలని, లేకుంటే ఆర్థిక మంత్రి ఉద్యోగ సంఘాలతో మాట్లాడేటట్లు చూడాలని ఆయన కోరారు. ఉమ్మడి విజయనగరం జిల్లా ఏపీ జేఏసీ అమరావతి సంఘం స వేశానికి అయన మంగళవారం హాజరయ్యారు. జిల్లా రెవెన్యూ హెూం లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు రివర్స్ పి ఆర్ సి, డి డి ఏ బకాయిలు వంటి వాటి వల్ల ఉద్యోగులు కూటమి ప్రభుత్వానికి పనిచేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం నాయకులు ఎన్నికల్లో మంచి పి ఆర్ సి, ఐఆర్ ఇస్తామని, డిఏ లు సకాలంలో చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఏడదిన్నర కావస్తున్న ఎంతవరకు ఉద్యోగ సంఘాలు నాయకులతో చర్చలు కూడా మొదలు పెట్టలేదు అన్నారు. ఉద్యోగులు వాట్సఅప్ గ్రూపుల్లో గుర్తు చేస్తూ సంఘాల నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తమపై నిందలు వేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏడాదిగా కనీసం పిఆర్సి కమిషన్ కూడా వేయకపోవడం శోచనీయ మన్నారు. ఉద్యోగులను పట్టించుకోకపోయినా పర్వాలేదని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం లో ఐ ఆర్ ఇవ్వడం వల్ల రాష్ట్ర ఉద్యోగులకు వారికి ఏడాదికి లక్ష నుంచి లక్షన్నర రూపాయల వరకు వేతనం తేడా వస్తుందని తెలిపారు. నాలుగు డీఏలు పెండింగ్ కావడం వల్ల 20 శాతం వేతనం ఉద్యోగులు నష్టపోతున్నారని వాపోయారు. ధరలు అంతులేకుండా పెరుగుతున్నాయని, ఉద్యోగుల వేతనం మాత్రం పెరగడం లేదని , ధరలు పెరగకపోతే తమ వేతనాలు కూడా పెంచాలని ఎందుకు అడుగుతామని ప్రశ్నించారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి కనీసం కేంద్ర ప్రభుత్వం సూచించిన వాటిని కూడా అమలు చేయలేదని విమర్శించారు. కాంట్రాక్ట ఉద్యో గలను రెగ్యులర్ చేయలేదని గుర్తు చేశారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చాలీచాలని వేతనా లతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఉద్యోగులు ఆందోళన వైపు వెళ్లకుండా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులకు ఉద్యమా లు కొత్త కాదని, చలో విజయవాడ వంటి కార్యక్రమం చరిత్ర సృష్టించి దేశాన్ని ఆకర్షించింద ని వెల్లడించారు. ఆగస్టు 23, 24 తేదీ ల్లో విజయవాడలో సమావేశాలు జరుగుతాయని, ఇలోగా ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. ఈ సమావే శంలో సంఘ నాయ కులు తాడి గోవింద, శ్రీరామ్ మూర్తి, ఐ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఆరుగురు అధికారుల బదిలీ సందర్భంగా ఘన సన్మానం



**బాడంగి, జూలై 29, మేజర్ న్యూస్:** బాడంగి మండలంలోని గొల్లాది గ్రామంలోని సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు అధికారులకు బదిలీ వచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం గ్రామ సర్పంచ్ బి. కిరణ్ కుమారి, గ్రామ పెద్ద శంకర్రావు వారి సేవలను గుర్తించి ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజల సన్నిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు అధికారుల సేవలను ప్రశంసించారు. గొల్లాది నుండి గ్రామ వ్యవసాయ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న పి. సతీష్ చిన బంటుపల్లి, మెరకముడిదం మండలానికి బదిలీ అయ్యారు అదేవిధంగా వీఆర్ఓగా పనిచేసిన పి. సంతోష్ బాడంగి మండలంలోని వాడాడ గ్రామం కు ఎమ్ .యోగేశ్వరరావు – డిజిటల్ అసిస్టెంట్, ముగడ గ్రామం కు, మహిళా పోలీసుగా పనిచేస్తున్న జి హర్షిణి డోంకినవలస గ్రామాలకు మామిడి సూర్యనారాయణ వెటరినరీ అసిస్టెంట్ పనుకువలస, తెర్లాం మండలానికి, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన కె. సునీల్ కుమార్ సిహెచ్ బొడ్డవలస, బొబ్బిలి మండలానికి బదిలీ అయ్యారు.వీరు గొల్లాది గ్రామానికి అందించిన సేవలు ఎనలేనివని గ్రామస్థులు అభినందించారు. గ్రామ ప్రజల తరఫున వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్ విధుల్లో వారు మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆశించారు.




## ఏపీఎస్ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు శిక్షణ పూర్తి చేసుకున్న 21వ బ్యాచ్



**శ్రీకాకుళం,జూలై 29, మేజర్‌న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ శ్రీకాకుళం నందు శిక్షణ పూర్తి చేసుకున్న 21వ బ్యాచ్ డ్రైవర్లకు జిల్లా ప్రజా రవాణా అధికారి (ఇంచార్జి) అమరసింహుడు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా భవిష్యత్తులో మంచి డ్రైవర్లుగా గుర్తింపు పొందాలని, ఆర్టీసీలో డ్రైవింగ్ శిక్షణ తీసుకున్నందుకు వారందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ వారంలో 22 వ బ్యాచ్ మొదలవుతుందని లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగిన వారందరూ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని 40 రోజులు శిక్షణ తోపాటు మెకానికల్ వర్క్, యోగ, వ్యక్తిత్వ వికాసం, ట్రాఫిక్, రోడ్డు ట్రాఫిక్ రూల్స్ మొదలగు అన్నింటి మీద కూడా శిక్షణ ఇవ్వబడుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని, తదుపరి బ్యాచ్, ఫీజు ఇతర వివరాలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరినారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ శ్రీమతి కృష్ణవేణి, అకౌంట్స్ ఆఫీసర్ రాజు, శ్రీకాకుళం 2 డిపో మేనేజర్ శర్మ, శిక్షకుడు వావ్ రావు. పాల్గొన్నారు.

## హామీలు అమలులో ప్రభుత్వం విఫలం



**మెలియాపుట్టి, జూలై 29, మేజర్‌న్యూస్:** ఎన్నికల హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని పలువురు వైసీపీ నాయకులు విమర్శించారు. మంగళవారం మెలియాపుట్టి మండలంలోని పెద్ద పద్మాపురం గ్రామంలో బాబు షూరిటీ... మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ ,50 ఏళ్లకే పింఛన్లు ,మహిళలకు నెలకు 1500 రూపాయల హామీలు నెరవేర్చకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వైసిపి హయాంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి వివరించారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ పోలాకి జయముని రావు, లింగాల సంజీవరావు మాస్టారు, భాస్కర్ దాస్, ఋషి, తేజ రావు తదితరులు ఉన్నారు.

## రైతులకు ఎరువులు పంపిణీ



**నందిగాం, జూలై 29, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం పెద్ద తామరపల్లి పంచాయతీలో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఆదేశాల ప్రాప్తికి రైతులకు టిడిపి నాయకులు పోలాకి ఢిల్లీ శ్వరరావు ఆధ్వర్యంలో ఎరువులు పంపిణీ చేయడం జరిగింది అని స్థానిక రైతులు, పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది మార్చి నాటికి రైల్వే ఫ్లై ఓవర్ వంతెన పూర్తి.

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ



**పలాస, జూలై 29, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ జంట పట్టణాల ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే ఫ్లై ఓవర్ వంతెన వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.రైల్వే ఫ్లై ఓవర్ వంతెన పునః పనులకు పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సహకారంతో శాశ్వతంగా నిలిచేలా అభివృద్ధి పనులు చేస్తామన్నారు.గత ప్రభుత్వం లో రైల్వే బ్రిడ్జి నిర్మాణ గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడం వలన పనులు నిలిచిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషితో రైల్వే బ్రిడ్జి పనులను ప్రారంభించగలిగామన్నారు.రైల్వే శాఖ మంత్రి ని స్థానిక ఎమ్మెల్యే,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కృషి ఫలితంగా బ్రిడ్జి నిర్మాణానికి మంచి రోజులు వచ్చాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న సుమారు 6 కోట్ల బిల్లులను గుత్తేదారులకు చెల్లించినట్లు వెల్లడించారు.రైల్వే వంతెన పనులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిరంతర పర్యవేక్షణతో పనులు చేపట్టి వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను జిల్లాకు తీసుకువచ్చి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ను ప్రారంభించేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు.రైల్వే వంతెన నిర్మాణం వల్ల స్థలాలు కోల్పోయిన పేదలకు ఇల్లు స్థలాలు మంజూరు చేస్తామని,రైల్వే శాఖ నుండి నష్టపరిహారాన్ని కూడా అంద జేస్తామన్నారు.బ్రిడ్జి నిర్మాణం వల్ల ఏ ఒక్కరూ నష్టపోకూడదు అన్నదే ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతోనే ఎయిర్ పోర్టు నిర్మాణం. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.శ్రీకాకుళం,కుప్పం జిల్లాలో ఎయిర్ పోర్టు నిర్మాణాలకు ప్రభుత్వం ప్రతిపాదించిందని,ఇందుకోసం టిడ్కో నుండి నిధులు మంజూరు చేసి సర్వే నిర్వహించి భూసేకరణ చేపట్టినట్లు తెలిపారు.భూ సర్వే వలన రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అభివృద్ధికి సహకరించాలని కోరారు.అమరావతి ల్యాండ్ పోలింగ్ విధానం పాటించి ఇక్కడ రైతులకు న్యాయం జరిగేటట్లు,అదేవిధంగా విమానాశ్రయం నిర్మించి అభివృద్ధి చెందే విధంగా ఆలోచిస్తున్నట్లు తెలిపారు.త్వరలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి,శాసన సభ్యులు,జిల్లా కలెక్టర్,రెవెన్యూ యంత్రాంగంతో ఎయిర్ పోర్టు నిర్మాణం వలన భూములు కోల్పోయే రైతులతో సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చేయనున్నట్లు తెలిపారు.ఎయిర్ పోర్టు నిర్మించనున్న ప్రాంత రైతులకు ప్రభుత్వం నుంచి మెరుగైన ప్యాకేజీ అందేలా కృషి చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ రెవిన్యూ పరంగా భూ సమస్యలు పరిష్కరించి ఉపాధి కోల్పోయిన వారికి రైల్వే శాఖ నుండి నష్టపరిహారం అందించనున్నామన్నారు.ప్రతి మంగళవారం రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉంటే పర్యవేక్షించి పరిష్కరిస్తానన్నారు.కేంద్రపరంగా సహాయం అవసరమైతే కేంద్ర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు.రైల్వే వంతెన నిర్మాణానికి అవసరమైన మెటీరియల్,శాంతి భద్రతల సమస్యలు లేకుండా పనులు వేగవంతానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు.ఎమ్మెల్యే గౌతు శిరీషా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తొలి సంవత్సరంలోనే 80 శాతం వరకు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అభివృద్ధి పనులు చేయడంతో పాటు గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్లు తెలిపారు.ఆఫ్ షోర్ ప్రాజెక్టు,రైల్వే ఓవర్ బ్రిడ్జ్ లకు పూర్తి స్థాయిలో నిధులు రప్పించిన కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోయిన 9 మంది భూ యజమానులకు 22 లక్షల 19 వేల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు.అంతకుముందు వజ్రపుకొత్తూరు మండలం పూడి లంకలో అంచనా వ్యయం రూ.4కోట్లతో నిర్మించనున్న వంతెన పునః నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు గౌతు శిరీష,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లతో కలసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,శాసనసభ్యులు గౌతు శిరీష,విశాఖపట్నం గతి శక్తి ఈస్ట్ కోస్ట్ రైల్వే ఉప ప్రధాన ఇంజనీర్ పంకజ్ చౌహాన్, వాల్తేర్ ఏ ఎక్స్ ఈ ఎన్/కన్స్ట్రక్షన్ ఆర్ ఎస్ పి డి.ప్రకాష్ రావు, ఆర్డిఓ జి. వెంకటేష్,తాసిల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను సరిచేస్తాం

### శాసనసభ్యులు గొండు. శంకర్



**శ్రీకాకుళం టౌన్, జూలై 29, మేజర్‌న్యూస్:** డ్రైనేజీ వ్యవస్థను సరిచేస్తామని, శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. స్థానిక దండివీధి, పీబీ, రోడ్ పరిసర ప్రాంతాలలో శాసనసభ్యులు గొండు. శంకర్ ఆకస్మిక పర్యటనలో భాగముగా డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి మాట్లాడుతూ శ్రీకాకుళం డ్రైనేజీ వ్యవస్థ రూపురేఖలు మారుస్తామని, దీనికోసం ప్రత్యక ప్రణాళిక రూపొందించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధాన రహదారైన కలెక్టర్ బాంగ్లా దరి ఇలా ఉండటం ఆశ్చర్యకరమని , డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరిస్తామన్నారు. పట్టణాలలోగాని, గ్రామాలలోగాని కాలువల పరిస్థితిని కూడా తెలియజేయాలని, సంబంధితాధికారులతో చర్చించి, వారి సమన్వయం, సహకారాలతో పూర్తిగా ఉపయోగంలోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరాధ్యక్ష బృందం, టీడీపీ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై తహసీల్దార్‌కు పిర్యాదు

**కోటబొమ్మాళి, జూలై 29, మేజర్‌న్యూస్:** మేజరు పంచాయతీ



పరిధిలోగల ప్రకాశ్ నగర్ కాలనీలో వాటర్ ట్యాంక్ ప్రక్కన ఉన్న ప్రభుత్వ స్థలంను అదే కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా, దౌర్జన్యంగా ఎటువంటి పత్రాలు లేకుండా ఇల్లు నిర్మాణం చేపడుతున్నారని, దీనిపై అధికారులు పరిశీలించి అక్రమణ దారులు నుంచి ప్రభుత్వ స్థలం కాపాడాలని అదే కాలనికి చెందిన డి. రాము, బి. క్రిష్ణారావు, బి. శ్రీనులు మంగళవారం స్థానిక తహసీల్దార్‌కు పిర్యాదు చేశారు. ముఖ్యంగా ఈ స్థలం రోడ్డు మలుపు వద్ద ఉండటం వల్ల ఇక్కడ ఇల్లు నిర్మిస్తే ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని వారు పిర్యాదుతో పేర్కొన్నారు.

# ఊరంత నిర్మాణానికి సూదంత బెజ్జంతో సరిపెట్టిన ప్లానింగ్ అధికారులు

## అక్రమ నిర్మాణాన్ని మొత్తము కూల్చి వేయాలంటున్న స్థానిక్కులు

సూర్య ఎఫెక్ట్

(సూర్య ఎఫెక్ట్)

**పెందుర్తి, జూలై 29, మేజర్‌న్యూస్:** సూర్య కథనంతో వెలుగులోకి వచ్చిన అనాధికారిక నిర్మాణం ప్లాన్ లేదు యాక్షన్ ఏది..శీర్షిక అక్రమ నిర్మాణాలపై చర్యలకు టౌన్ ప్లానింగ్ అధికారులు అడుగులు వేసే దిశగా నడిపించింది మంగళవారం జీవీఎంసీ జోన్8 పెందుర్తి,బిఆర్టిసి రోడ్డు ఆనుకొని సచివాలయం నెంబర్ 507లో మంగ క్లస్టర్లో జరిగిన అక్రమ నిర్మాణం పై స్థానిక అధికారులు తాత్కాలిక చర్యలు తీసుకున్నారు.

### స్థానికుల అభిప్రాయం

ఈరోజు కొడతారు రేపు కట్టుకోండి అన్నట్టున్నాయి అధికారులు చర్యలు నిర్మాణాలు మొత్తం అనాధికారికమైతే చిన్నచిన్న బెద్యాలతో ఏదో చర్యలు తీసుకున్నామని ప్రజలకు చూపించడానికి మైమరపు చర్యలు తీసుకుంటున్నారు ఊరంతా నిర్మాణాలకి సూది బెజ్జంఅంత కన్నాలు



పెడతారు తిరిగి రెండో రోజే నిర్మాణం చేసుకునేలా అక్రమ నిర్మాణం దారులని ప్రోత్సహిస్తున్నారు ప్లానింగ్ అధికారులు అని స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు. శాశ్వతంగా అక్రమ నిర్మాణాలను తొలగించటం లేదు అక్రమ నిర్మాణం పై పూర్తిగా నేలమట్టం చేసే దిశగా అడుగులు వేయాలని దీనిపై కమిషనర్ దృష్టి సాధించాలని ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని సహకరిస్తున్న అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకున్న నిర్మాణాలు పునర్నిర్మాణం చేయకుండా కమిషనర్ చర్యలు తీసుకోవాలని ప్రజల సూచించారు ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాన్ని మొత్తం తొలగించే దిశగా అడుగులు వేయాలని పెందుర్తి 507 సచివాలయంలో నిర్మాణాలకు కూడా తూతూ మంత్రపు చర్యలు తీసుకున్నారే గాని శాశ్వతమైన చర్యలు తీసుకోలేదని స్థానికులు అభిప్రాయపడ్డారు ఈ అక్రమ నిర్మాణం శాశ్వత చర్యలు తీసుకోవాలని కమిషనర్నీ కోరుతున్నారు.

# కోడిగుడ్లు పూర్ణిమ ,శ్రీధర్ ఖబర్దార్

- ఎమ్మెల్యే వంశీ పై అవాక్కులు చవాకులు పేలితే సహించేది లేదు
- నిన్ను నీ వార్డ్ ప్రజలే తన్నే రోజు దగ్గరలో ఉంది..
- వంశీపై పిచ్చి కూతలు కూస్తే జన సైనికులు ఊరుకోరు..
- పూర్ణిమ శ్రీధర్‌పై జనసేన మహిళా నాయకురాలు శ్రావణి ఫైర్



**విశాఖపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని జన సేన పార్టీ మహిళా నాయకురాలు సిహెచ్ శ్రావణి హెచ్చరించారు. మంగళవారం మీడియాతో ఆమె మాట్లాడారు. వైసిపి నాయకుడు శ్రీధర్, ఆమె సతీమణి 41 వార్డ్ కార్పొరేటర్ కోడిగుడ్లు పూర్ణిమ ఇటీవల వంశీని తన్నమంటూ ఒక సభలో మాట్లాడడంపై శ్రావణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేరు ఎత్తే అర్హత కూడా వైసిపి బ్యాచ్ కు లేదంటూ దుయ్యపట్టారు. కార్పొరేటర్ గా గెలుపొంది ప్రజల చిత్కారానికి కోడిగుడ్లు పూర్ణిమ గురయిందని,., అందుకే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి తరఫున పూర్ణిమ శ్రీధర్ దంపతులు ప్రచారానికి వెళ్లిన చోట, జనసేన పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ కు మెజార్టీ వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇంత జరిగిన శ్రీధర్ పూర్ణిమ లకు బుద్ధి రాలేదంటూ ఎద్దేవా చేశారు. ఇటువంటి వాగుడు కారణంగానే వైసిపి కి ప్రజలు రెండు నామాలతో సరిపెట్టారని, అయినా కోడిగుడ్ల పూర్ణిమ లాంటి వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే నోటి దురుసు కొనసాగిస్తే కోడిగుడ్ల పూర్ణిమాకు ప్రజలచే కోడిగుడ్లతో, సత్కారం తప్పదంటూ జోష్యం చెప్పారు. దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి , సంక్షేమం ధ్యేయంగా..ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా.. నిరంతరం ప్రజలతో మమేకమవుతున్న వంశీ కృష్ణ శ్రీనివాస్‌ను, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఇది చూసి ఓర్వలేని శ్రీధర్, పూర్ణిమా లాంటివారు ఇటువంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారంటూ విమర్శించారు. ఇప్పటికైనా శ్రీధర్, పూర్ణిమ లు బుద్ధి తెచ్చుకుని వంశీ కృష్ణ శ్రీనివాస్‌కు క్షమాపణ చెప్పాలని శ్రావణి డిమాండ్ చేశారు.

# వి ఎం ఆర్ డి ఎ స్పోర్ట్ మీట్‌ను విజయవంతం చేయండి

## వీఎంఆర్డీ ఏ ఛైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్



**విశాఖపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్:** వీ ఏం ఆర్డీ ఏ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు నెలలో వి ఎం ఆర్ డి ఎ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న క్రీడా ఉత్సవం (స్పోర్ట్స్ మీట్) ను విజయవంతం చేయాలని చైర్మన్ శ్ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం సమావేశమందిరంలో క్రీడా ఉత్సవం గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరూ మట్లాడుతూ ఈ క్రీడా ఉత్సవం లో వి ఎం ఆర్ డి ఎ ఉద్యోగులు అందరూ పాల్గొనాలని కోరారు. క్రీడా ఉత్సవం లో భాగంగా క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్,బాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహిస్తున్నామని , వీటిలో వి ఎం ఆర్ డి ఎ లో అన్ని విభాగాల నుంచి సుమారు 200 మంది వరకు పురుష, మహిళా ఉద్యోగులు పాల్గొంటున్నారని వెల్లడించారు. ఉద్యోగులకు ఆట విడుపుగా ఈ తరహా లో క్రీడా ఉత్సవం నిర్వహించటం వల్ల వారంతా మరింత ఉత్సాహంగా పని చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్ , కార్యదర్శి మురళీ కృష్ణ ,సీ ఈ శ్రీ వినయ్ కుమార్, సీ ఏ ఓ శ్రీ హరి ప్రసాద్ , పర్యవేక్షక ఇంజనీర్లు బలరామ రాజు గారు , భవానీ శంకర్, డీ ఎఫ్ ఓ సుజాతా శివానీ పాల్గొన్నారు.

# 10వ వార్డులో ఎంపీ భారత్ జన్మదిన వేడుకలు



**ఆరిలోవ, జూలై 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్ జన్మదిన వేడుకలు 10 వ వార్డు కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ, జనసేన,పార్టీ బిజెపి పార్టీ నాయకులు మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షులు గాడు అప్పల నాయుడు, జనసేన ప్రెసిడెంట్, బండి రాజా రమేష్, బిజెపి ప్రెసిడెంట్ దొంతల రమణ, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, యూనిట్ ఇంచార్జి లు, సిహెచ్ శ్రీనివాస్, బుగత తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ ప్రారంభం



**దువ్వాడ, గాజువాక, జూలై 29, మేజర్‌న్యూస్:** దువ్వాడ రైల్వే ప్రయాణికులు ఎన్నాళ్ళ గానో ఎదురుచూస్తున్న శుభ తరుణం మంగళవారం వచ్చింది. దువ్వాడ రైల్వే స్టేషన్ నాలుగో ప్లాట్ ఫారం వద్ద ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ ను నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత, వాల్తేరు రైల్వే డిఆర్ఎం లలిత బోహరా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే ప్రయాణికులకు సుఖమైన, సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించేందుకు ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర రవాణా సంస్థ నిర్దేశించిన ప్రకారం విశాఖ నగరంలోని వివిధ ప్రాంతాలకు దువ్వాడ రైల్వే స్టేషన్ నుంచి వెళ్లేందుకు నిర్దిష్టమైన ధరలను ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ వద్ద ప్రదర్శించడం జరిగిందన్నారు. రిజిస్టర్ చేసుకున్న ఆటోలకు జిపిఎస్ ఏర్పాటు చేయడంతో పాటు డ్రైవర్లకు గుర్తింపు కార్డులు అందజేసినట్లు తెలిపారు. కొన్ని సంస్థల సహకారంతో జిపిఎస్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ అధికారులకు తెలియజేయాలని సిపి కోరారు. రైల్వే డి ఆర్ ఏం మాట్లాడుతూ దువ్వాడ రైల్వే స్టేషన్ విస్తరణతోఈ ప్రాంతం రూపురేఖలు మారిపోనున్నాయన్నారు. ఈ సందర్భంగా ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ ఏర్పాటుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని సత్కరించారు. రైల్వే స్టేషన్ పరిసరాలలో ట్రాఫిక్ నియంత్రణకు తమ చర్యలు తీసుకోవాలని రైల్వే వినియోగదారుల సంఘం ప్రతినిధులు సిపి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి మేరీ ప్రశాంతి, సౌత్ ఏసిపి వై శ్రీనివాసరావు, దువ్వాడ సిఐ మల్లేశ్వరరావు, ట్రాఫిక్ సిఐ వెంకట్రావు, రైల్వే సీనియర్ డీసీఎం కె సందీప్, సీనియర్ డిఈఈ ఎం ఎస్ ఎన్ మూర్తి, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ సాయి అనూప్, ఇనస్పెక్టర్ రవికిరణ్, కమర్షియల్ ఇంచార్జ్ ఎమ్మెస్ రావు, రైల్వే వినియోగదారుల సంఘం ప్రతినిధులు వి జాషువా, కే ఈశ్వర్, మురళీధర్ రెడ్డి, బి కామేశ్వరరావు, ఎం ఎస్ ఎన్ మూర్తి, పి కే ఎం లక్ష్మి, వీర్రాజు, ఆర్పిఎఫ్ రమణ పాల్గొన్నారు.

# జీతాలు పెంచండి మహాప్రభో.!



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

జీతాల పెంపు కోసం వెటర్నరీ కార్మికులు రోడ్డెక్కారు. 8 నెలల క్రితం కౌన్సిల్‌లో తీర్మానం చేసినా ఇప్పటి వరకు జీతాలు పెరగకపోవడంతో నిరసన బాట పట్టారు. ప్రభుత్వం నుంచి ఆమోద ముద్ర రాకపోవడంతో 52 మంది కార్మికుల ఆశలు నీరుగారిపోతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో విసుగెత్తిపోయిన కార్మికులు ఆందోళనకు దిగారు. దీంతో ఆలస్యంగా కళ్లు తెరిచిన మేయర్, అధికారులు ఇపుడు ఈ విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని కార్మికులను శాంతింప చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.

## జీవీఎంసీ పరిధిలో 52 మంది కార్మికులు..

నగరంలో పశువులు, కుక్కలు, పందులు, పాములు, కుక్కలు పట్టుకోవడం కోసం రెండు దశాబ్ధాల క్రితం 59 మంది కార్మికులను నియమించారు. వీరిలో ఏడుగురు చనిపోయారు. దీంతో ప్రస్తుతం 52 మంది కార్మికులు ఉన్నారు. 2018లో అప్కోస్ వచ్చిన తర్వాత వీరిని అందులో మార్చారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లో పారిశుధ్యం, మలేరియా కార్మికులతో పాటుగా వెటర్నరీ కార్మికులు కూడా ప్రజారోగ్య విభాగంలో ఉన్నారు. కానీ జీవీఎంసీలో మాత్రం వెటర్నరీ ప్రత్యేక సెక్షన్‌గా ఉండడంతో ఇతర మున్సిపాలిటీ కార్మికుల ప్రయోజనాల కోసం చేసే జీవోలు వీరికి వర్తించే అవకాశం లేకుండా పోతోంది. దీంతో వీరు జీతాల పెంపు నుంచి అనేక ప్రయోజనాలకు దూరమవుతున్నారు. ప్రస్తుతం జీవీఎంసీ పరిధిలో ఉన్న 52 మంది కార్మికుల్లో ఐదుగురు పారా స్టాఫ్, ఏడుగురు డ్రైవర్లు ఉన్నారు. వీరికి ఒక్కొక్కరికి రూ.18,500 వేతనం ఇస్తుండగా.. పీఎఫ్, ఇతర కోతలు పోను రూ.16,411 మాత్రమే చేతికి అందుతోంది. అలాగే మిగిలిన 40 వర్కర్లకు నెలకు రూ.15 వేలు వేతనం కాగా.. కటింగ్‌లు తీసేయగా రూ.13,081 వస్తోంది. రోడ్లపై ఉంటే పశువులు, కుక్కలు పట్టి వాటికి ఆపరేషన్ చేయించే క్రమంలో వీరు అనారోగ్య బారిన పడుతున్నారు. దీంతో ఆ వేతనాలతో వైద్య సంరక్షణతో పాటు కుటుంబ పోషణ కష్టమవుతోందని అధికారులకు అనేక సార్లు విన్నవించుకున్నారు.

## కౌన్సిల్ ఆమోదించినా పెరగని జీతాలు

కార్మికుల జీతాల పెంపు అంశాన్ని అప్పటి కమిషనర్ సంపత్‌కుమార్, మేయర్ గొలగాని హరివెంకటకుమారి గతేడాది డిసెంబర్‌లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో పెట్టారు. డ్రైవర్, పారా స్టాఫ్‌కు రూ.24,500, వర్కర్‌కు రూ.21 వేలు ఇవ్వాలని తీర్మానించారు. దీనికి కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. జనవరిలో ప్రభుత్వానికి పంపించింది. కానీ ఇప్పటి వరకు ఆ ఆమోదం పొందిన ఫైల్‌పై అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ప్రభుత్వం నుంచి కూడా కార్మికుల వేతన పెంపుపై ఆమోదం లభించకపోవడంతో కార్మికులు ఆశలు అడియాశలుగానే మిగిలాయి.

## కార్మికుల ఆందోళన బాట

కౌన్సిల్ ఆమోదించినా జీతాలు పెరగకపోవడంపై కార్మికులు ఆందోళన బాట పట్టారు. ఈ విషయంపై అధికారులు, మేయర్‌కు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపానపోలేదు. దీంతో కార్మికులు వినూత్న నిరసన చేపట్టారు. పాములు పట్టుకుని జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. దీనిపై మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్ గార్గ్‌లకు వినతిపత్రం అందజేశారు. దీనిపై మేయర్ స్పందిస్తూ.. కౌన్సిల్ తీర్మానం చేసిన తర్వాత కూడా ఇప్పటి వరకు జీతాలు పెరగని విషయం తనకు తెలియదని చెప్పారు. వెంటనే దీనిపై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి జీతాలు పెంచేలా చూస్తానని హామీ ఇచ్చారు. అయితే కౌన్సిల్‌లో ఆమోదించి 8 నెలలైనా ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం పట్ల కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# భీమిలి జోన్ అభివృద్ధి పనులపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష





**విశాఖపట్నం, జూలై 29, మేజర్ న్యూస్:** పురాతన చరిత్ర కలిగిన భీమిలి జోన్లో అన్ని వార్డులను అంచెలంచెలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన భీమిలి జోన్ అభివృద్ధిపై భీమిలి జోనల్ కార్యాలయంలో భీమిలి పరిధిలోని వార్డు కార్పొరేటర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షకు ముందుగా కమిషనర్ భీమిలి జోనల్ కార్యాలయంలో అన్ని విభాగాలను పరిశీలించి కొన్ని రికార్డులు నేలపై ఉన్నందున వాటిని సక్రమ పద్ధతులో భద్రపరచాలని జోనర్ కమిషనర్ కు ఆదేశించారు. అనంతరం భీమిలి అభివృద్ధి కార్యచరణ పై జోనల్ కమిషనర్ ఇప్పి నాయుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషనర్ కు వివరించారు. భీమిలి జోన్ 57 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం, 4 వార్డులు, 2024 నాటికి 25,015 నివాసాలతో 97,747 మంది జనాభా కలిగి ఉందని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు కల్పించే మౌలిక సదుపాయాలలో భాగంగా చేపట్టే పనులైన కాలువలు, తాగునీరు, సెంటర్ మీడియన్, ప్లాంటేషన్, భూగర్భ డ్రైనేజీ, భూగర్భ విద్యుత్తు తదితర పనులు మిళితమై ఉండేటట్లు, ముందస్తు ప్రణాళికతో సంబంధిత అన్ని విభాగాలతో సంప్రదించి సంయుక్తంగా పనిచేస్తే రోడ్లు ఆయా పనులు పరిపూర్ణమవుతాయని , ఆ దిశగా ఇంజనీరింగ్ అధికారులు పనిచేయాలన్నారు. పురాతనమైన భీమిలి లైట్ హౌస్ ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు కృష్ణారావును ఆదేశించారు. గోస్తని నది నీరు సముద్రంలో కలుస్తున్నందున ఆ నది నీరు ఉప్పుగా మారుతుందని, ఆ నీటిని కలవకుండా ఇరిగేషన్ శాఖ అధికారులతో సంప్రదించి ఆ ప్రాంతంలో ఆనకట్టు నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా శానిటరీ కార్యదర్శులు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ పక్కాగా జరిగే విధంగా ప్రతిరోజు పరిశీలించాలని, వ్యర్ధాలు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు క్లాప్ వాహనాల ద్వారా తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్లాప్ వాహనాలు రోజుకు తప్పనిసరిగా మూడు ట్రిప్పులు వేసే విధంగా చూడాలని వాహనాలు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసేటప్పుడు వాహనాల ద్వారా ప్రజల అవగాహన కొరకు మైక్ అనౌన్స్మెంట్ జరపాలన్నారు. జీవీపీ ప్రదేశాలను గుర్తించి వారంలో మార్పు చేస్తూ వాటిని పూర్తిగా తొలగించేందుకు కార్యాచరణ చేపట్టాలని శానిటేషన్ కార్యదర్శిలను ఆదేశించారు. భీమిలి జోన్ పరిధిలో 208 ఖాళీ ప్రదేశాలు ఉన్నాయని, వాటిలో 27 ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్ లేనందున ఆక్రమణకు గురికాకుండా వాటిని వెంటనే పూర్తి రక్షణ కొరకు కంచె నిర్మించాలని పట్టణ ప్రణాళిక అధికారులను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణ, లేఅవుట్లు అనుమతులు యొక్క అర్జీలు రెండు రోజుల్లో పై అధికారులకు పంపించాలని ప్లానింగ్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. భీమిలి పరిధిలో వీధి విక్రయదారుల సర్వే పై యు సి డి అధికారులను ఆరా తీశారు. టిడ్కో లబ్ధిదారులు వారికి కేటాయించిన గృహాలను వెంటనే స్వాధీనం చేసుకునేలా నోటీసులు ఇచ్చి వారు నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏపీడీ వి.కె.దొర ను ఆదేశించారు. తదుపరి భీమిలి పరిధిలోని కార్పొరేటర్లు వార్డులలోని పలు సమస్యలను వినతి పత్రం ద్వారా కమిషనర్ కు అందించగా, కమిషనర్ స్పందిస్తూ వాటిని పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జోన్ల కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం కమిషనర్ వార్డులలోని ప్రజలకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం పనులు మొదలైనవి పూర్తిస్థాయిలో అందుతున్నాయా అని కార్పొరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపి హరిదాస్, ఏసిపి రామకృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్, వెంకటేష్, వాసు, సుధాకర్, హార్టికల్చర్ ఆఫీసర్ అర్చన , ఆర్వోలు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి సముద్ర తీర ప్రాంత పరిరక్షణకు కార్యాచరణ

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జూలై 29, మేజర్ న్యూస్:** భీమిలి సముద్ర తీర ప్రాంత పరిరక్షణకు కార్యాచరణ చేపట్టాలని,భీమిలి సముద్ర తీర ప్రాంతం కోతకు గురవుతున్నందున, ఆ ప్రాంత ప్రజలకు, ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు దిశగా పటిష్టమైన ఏర్పాట్లకు ప్రతిపాదనలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన భీమిలి జోనల్ కమిషనర్ ఇప్పి నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్ వై.కృష్ణ రావు ల తో కలసి కోతకు గురవుతున్న భీమిలి బీచ్ తీర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కమిషనర్ భీమిలి నోవా హెూటల్ బీచ్ సమీపంలో నున్న పోలమాంబ అమ్మవారి దేవాలయం నుండి భీమిలి జోనల్ ఆఫీస్ సముద్ర తీర ప్రాంతం వరకు పరిశీలించారు. బీచ్ కోతకు గురవుతున్నందున ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు, ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని.., వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు, సునామీలు సంభవించినప్పుడు మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. బీచ్ కోతకు గురికాకుండా పటిష్టమైన రక్షణ గోడను నిర్మించేందుకు పూర్తి ప్రణాళికలతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని,. ప్రతిపాదిత రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి భీమిలి సముద్ర తీర ప్రాంతం సి ఆర్ జెడ్ జోన్ లో ఉన్నందున ప్రభుత్వం అనుమతిని కోరుతూ లేఖను పంపాలని , అలాగే భీమిలి బీచ్ రోడ్డు “ఆర్ అండ్ బి” కి సంబంధించినందున ప్రస్తుతం ఉన్న రోడ్డు, ప్రతిపాదిత రోడ్డు విస్తరణకు సంబంధించిన వివరాల కొరకు రోడ్డు మరియు భవనాల శాఖ వారిని సంప్రదించాలని, బీచ్ తీర ప్రాంతం కోతకు గురికాకుండా, ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా చెదిరిపోకుండా శాశ్వతంగా ఉండే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసి భీమిలి బీచ్ లో పోలమాంబ దేవాలయం నుండి భీమిలి జోనల్ కార్యాలయం సముద్ర గెస్ట్ హౌస్ వరకు 1.09 కిలోమీటర్ల మేరకు పటిష్టమైన రక్షణ గోడను నిర్మించేందుకు “అర్బన్ ఫ్లడ్ రిస్క్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం (%ఖఫీ=వీదీ%)” నిధులతో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టుగా చేపట్టి భీమిలి సముద్ర తీర ప్రాంత పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ వై. కృష్ణారావుకు , భీమిలి జోనల్ కమిషనర్ కు కమిషనర్ ఆదేశించారు. అనంతరం భీమిలి బీచ్ వద్ద నున్న పార్కు పరిశుభ్రతను, నిర్వహణను పరిశీలించి , మరింత పరిశుభ్రతతో బీచ్ పరిసరాలను, పార్కులను అందంగా తీర్చిదిద్దాలని జోనల్ కమిషనర్ ఇప్పినాయుడుకు కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో తెలుగుదేశం పార్టీ నాయకులు గంట నూకరాజు, మత్స్యకార సంఘ సభ్యులు భీమిలి బీచ్ తీర ప్రాంతం కోతకు గురవుతుందని రక్షణ కూడా నిర్మించే చర్యలు చేపట్టాలని, సందర్శకులు విహారయాత్రికలు భీమిలి బీచ్ కు అధికంగా వస్తున్నందున ప్రమాదాలు జరగకుండా కాపాడేందుకు బీచ్ లో లైఫ్ గార్డులను ఏర్పాటు చేయాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేష్ వాసు శ్రీధర్ ,సుధాకర్ , అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలకు 21 నామినేషన్లు దాఖలు: కేతన్‌గార్గ్



**విశాఖపట్నం, జూలై 29, మేజర్ న్యూస్:** ఆగస్టు 6న నిర్వహించే జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు జూలై 29 మధ్యాహ్నం 3 గంటల వరకు 21 నామినేషన్లు దాఖలు అయ్యాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జూలై 30 ఉదయం 11 గంటల నుండి నామినేషన్ స్క్రూట్ని ని జరిపిన పిదప అదే రోజు అర్హత కలిగి యున్న నామినేషన్ జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. ఆగస్టు 2 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. ఆగస్టు 6న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ, ఓట్ల లెక్కింపు జరుగుతుందని అదే రోజు ఫలితాలు ప్రకటిస్తామని కమిషనర్ తెలిపారు.

### ప్రపంచాన్ని జయించడానికి

# వైకల్యం అడ్డు కాదు

### పర్పుల్ ఫెయిర్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల




**పార్వతీపురం, జూలై 29, మేజర్ న్యూస్:** వికలాంగత్వం ఉందని బాధపడకుండా మీకున్న టాలెంట్ను నిరూపించుకొని ఈ ప్రపంచాన్ని జయించవచ్చని నమ్మకంతో ముందుకు వెళితే దానికి మన కూటమి ప్రభుత్వం ఎప్పుడు మీ అందరికీ అండగా ఉంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి పునరావాస మరియు సాధికారత ప్రాంతీయ కేంద్రం, నెల్లూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్ నందు దివ్యాంగుల కోసం పర్పుల్ ఫెయిర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచంలో ఎంతోమంది దివ్యాంగులు ఉన్నారని, వారిలో చాలామంది అనేక రంగాల్లో రాణిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని మన ప్రాంతంలో ఉన్న దివ్యాంగులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దివ్యాంగులకు పకృతి సైతం సహకరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఓ అద్భుతమైన అవకాశం కల్పించిందని, దీన్ని మీరంతా సద్వినియోగం చేసుకోవడం కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. దివ్యాంగులను అన్ని విధాల ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడూ ముందుంటాయని అన్నారు. ఈ ప్రాంతంలోని దివ్యాగలను ఆదుకోవడానికి మన్యం జిల్లాలో గల పార్వతిపురం, కురుపాం, సాలూరు, పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, మంత్రులు మీకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. మన మన్యం జిల్లాలోని దివ్యాంగులకు ఎటువంటి అవసరం వచ్చినా తక్షణమే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మీరంతా ఆత్మ స్థైర్యంతో ముందుకెళ్లి ఉన్నత శిఖరాలను అధిరోహించి పలువురికి ఆదర్శం కావాలని సూచించారు. అనంతరం పలువురు దివ్యంగా విద్యార్థులు చేసిన సాంస్కృతి నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన దివ్యాంగుల కోసం ఏర్పాటుచేసిన వివిధ రకాల పరికరాల స్టాల్స్ నిర్వహణ చేసిన వారికి, సంబంధిత వైద్య సిబ్బంది సేవలను అభినందిస్తూ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన మెమొంటోలను అందజేశారు. దివ్యాంగుల పట్ల సంబంధిత వైద్య సిబ్బంది చేసిన వైద్య సేవలను అభినందిస్తూ దివ్యాంగులకు ఎప్పుడు అండగా ఉండాలని వారికి మరిన్ని వైద్య సేవలు అందించాలని ఆయన కోరడం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, డిఆర్డిఏ, దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి పునరావాస మరియు సాధికారత ప్రాంతీయ కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రావివలసలో ఘనంగా మంగళ గౌరీ పూజలు



**గరుగుబిల్లి జూలై 29 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావివలస గ్రామ ములోని శ్రీఉమారామ లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం మంగళగౌరీ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా మంగళగౌరీ పూజ కార్య క్రమాల్లో గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు వ్రతాలు నిర్వహించారు. ఈమేరకు శ్రీఉమా రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి మార్కండేయశర్మ (కిరణ్ గురు స్వామి)ఆధ్వర్యంలో మంగళగౌరీ పూజలు, వ్రతాలు జరిగాయి.అనం తరం ఆలయ అర్చకులు మార్కండే యశర్మ మాట్లాడుతూ శ్రావణ మాసంలో సుఖ,శాంతి, సౌఖ్య, సౌభాగ్యాలు ఇచ్చే మంగళగౌరీ పూజలుతో పాటు వ్రతాలను శ్రీఉమా రామలింగేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించడం జరిగిందని పేర్కొన్నా రు.ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## డాక్టర్ తిరుమలప్రసాద్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు



**గరుగుబిల్లి, జూలై 29 ,మేజర్ న్యూస్:** మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ కు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ ఆధ్వర్యం లో మంగళవారం ఘనంగా సన్మా నించారు.ఈసందర్భంగా డాక్టర్ తిరుమలప్రసాద్ కు మండల భారతీ య జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ తోపాటు,భారతీయ జనతా పార్టీ నాయకులు తుమ్మగుంట శంక ర్రావు,ఉద్దవోలు సత్యనారాయణ, కలిశెట్టి నరసింగరావు తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించా రు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని పరిసర గ్రామాల ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ డాక్టర్ తిరుమలప్రసాద్ ను కోరారు.ఈకార్యక్రమంలో నెల్లి శ్రీను వాసరావు,బురిడి ఫకీరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల సాయి విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 29, మేజర్ న్యూస్:** విద్యార్దులు చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం జియమ్మవలస మండలం, పెదమేరంగి జంక్షన్ లో గల తిరుమల సాయి హై స్కూల్లో 2024 - 2025 విద్యా సంవత్సరంలో నవోదయ సీట్లు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పాఠశాలలో పని చేస్తున్న మహిళ ఉపాధ్యాయ సిబ్బందికి యూనిఫామ్ చీరలు అందజేశారు. ఈ సందర్బంగా నూతనంగా నిర్మించిన పాఠశాల ముఖాద్వారాన్ని కూడా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ... క్రమశిక్షణతో విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. తిరుమల సాయి హై స్కూల్ లో చదువుకున్న 12 మంది విద్యార్థులకు నవోదయ సీట్లు రావడం అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు ఈ పాఠశాల నుంచి నవోదయ పాఠశాలకు 137 మంది ఎంపిక కావడం హర్షనియమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండంట్ రౌతు సరళ కుమారి, పాఠశాల ఎకడమిక్ డైరెక్టర్ రౌతు వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీవడ శంకర రావు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు రామారావు నాయుడు, గుమ్మలక్ష్మీపురం మండల కన్వీనర్ నరేష్ పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**పాలకొండ, జూలై 29, మేజర్ న్యూస్:** పట్టణం లో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని సుమారు గా 30 మంది విద్యార్థులు తో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి టి.అఖిల్ మాట్లాడుతూ ఈనెల 28 నుంచి 29 వరకు మండలాల్లో ధర్నాలు, ఆగస్టు 1 నుంచి 4 తేదీ వరకు కలెక్టరేట్ వద్ద దీక్షలు ఆగస్టు 5 న చలో కలెక్టరేట్ పిలుపునివ్వడం జరిగింది, అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఏదైతే పెండింగ్ లో ఉన్న 6400 కోట్లు ఫ్లీజ్ రిఎంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి అలాగే డిగ్రీలో మేజర్ మైనర్ ఆన్సర్ విధానాన్ని రద్దు చేయాలని, ఇంటర్ విద్యార్థులకు రిజల్ట్ వచ్చి నాలుగు నెలలు అవుతున్న ఇప్పటివరకు కూడా డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం అన్యాయమని వెంటనే డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్స్, యానం పోస్టులను భర్తీ చేయాలని ఖాళీగా ఉన్న సంక్షేమ హాస్టల్లో వార్డెన్లను మరియు వర్కర్లను వెంటనే నియమించాలి, ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలు 3000 కి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజేష్, అభి, సుమంత్,విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రమదానంతో పంట కాలువలో పూడిక తీత




**మక్కువ, జూలై 29, మేజర్ న్యూస్:** ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం మూల వలస సమీపంలో గల సురాపాడు మినీ రిజర్వాయర్ కాల్వల్లో పూడికలను ఆయకట్టు రైతులు శ్రమదానంతో స్వచ్ఛందంగా తొలగించుకున్నారు. సురాపాడు ప్రాజెక్టు నుండి పనసభద్ర వరకు ఆ గ్రామ ఆయకట్టు రైతులు ఏకమై ప్రాజెక్ట్ కాలవలో పేరుకుపోయిన తూటి , పిచ్చి మొక్కలతో పాటు పేరుకుపోయిన మట్టిని గిరిజన ఆయకట్టు రైతంగా మంగళవారం నాడు శ్రమదానముతో తొలగించారు. ఖరీఫ్ సాగునీరుకు సరఫరాకు కాల్వల ద్వారా ఏ విధమైన ఆటంకం కలగకుండా రైతాంగమే శ్రమదానంతో సాగు నీటి కాల్వలను బాగు చేసుకున్నారు.

## రైతే దేశానికి వెన్నెముక: ఎమ్మెల్యే బోనెల



**పార్వతీపురం,జూలై 29,మేజర్ న్యూస్ :** రైతే దేశానికి వెన్నెముక అని, ఆ రైతు లేనిదే పంటలు పండవని, రైతులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామంలో కరీఫ్ వరి ఉబాలును ఆయన పరిశీలించారు. రైతులతో, మహిళలతో కలిసి ఆయన వరి ఉబాలు నాటారు. రైతు అవతారం ఎత్తిన ఎమ్మెల్యేను చూసి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు కష్టాన్ని గుర్తించే ప్రభుత్వం ఏదైతే ఉందో అదే మన కూటమి ప్రభుత్వం అని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో వరి పంట బాగా పండి ప్రతి రైతు సస్యశ్యామలంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## అనాధ బాలికలకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర చేతుల మీదుగా సైకిళ్ల పంపిణీ



**సీతానగరం, జూలై 29, మేజర్ న్యూస్ :** మండలం మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనాధ బాలికలకు కేబిఎంబిఎఫ్సి సంస్థ సమకూర్చిన సైకిళ్లను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరిపివలస ఉన్నత పాఠశాలలో విద్యాబోధన బేసుగ్గా సాగుతోందని, ఉపాధ్యాయులు జీతాలు కోసం కాకుండా ఏదైనా సాధించాలనే తపనతో పని చేస్తున్నారని వెల్లడించారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని ఇప్పుడు కష్టపడితే భవిష్యత్తులో సుఖ పడతారని విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి విద్యాభ్యాసం గురించి, పాఠశాలలో వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే బడి ఈడు గల పిల్లలను బడిలో చేర్పించిన పలువురు తల్లిదండ్రులను ఎమ్మెల్యే సన్మానించారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించి విద్యారంగానికి వారు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రశంసించారు. నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల్లో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు. బడి ఈడు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. కాగా మరిపి వలస హైస్కూల్లో విద్యుత్ తీగలు క్రిందకి వేలాడుతూ ప్రమాదకరంగా ఉండటాన్ని పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ మేరకు వినతిపత్రం అందజేసి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర వెంటనే విద్యుత్ వైర్లు తొలగింపు చర్యలు చేపడతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం,ఎంఈఓలు ఉపాధ్యాయులు సిబ్బంది, టిడిపి నాయకులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కాసాపేట లో పొలం పిలుస్తుంది




**సీతానగరం జూలై 29 మేజర్ న్యూస్:** మండలంలో కాసాపేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో గల రైతులు అందరికీ 100 శాతం సబ్సిడీ తో గట్లు మీద వేసేందుకు కందులు అందించడం జరుగుతుంది అని, ప్రతి రైతు సస్య రక్షణ లో భాగంగా పంట పొలాల చుట్టూ కంది వేసుకోవాలి అని . ఈ కంది విత్తనాలు రైతు సేవ కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగింది అని . కావున రైతులు అందరూ ఈ కంది గట్లమీద వేసుకోవాలి అని . కంది గట్ల పై పెరగడం వలన వరి చేను పై వచ్చిన పురుగులు తెగుళ్లు కంది పై వచ్చి ఎర పంట గా ఉపయోగ పడుతుంది అని అదనంగా కంది పంట కూడా వస్తుంది అని అలానే రైతులు అందరూ ఎరువుల విషయంలో 28-28-0 ఎరువును వేసుకోవడం వలన 28 శాతం నత్రజని అలానే 28 శాతం భాస్వరం ఎరువులు సమపాళ్లలో అందుతాయి అని తెలియచేశారు. కావున డిఎపి ఎరువులు బదులుగా రైతులు 28-28-0 వినియోగించుకోవాలి అని తెలియచేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి శ్రీ లక్ష్మీ చేతుల మీద రైతులకు కందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వారు, గ్రామ పెద్దలు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లికి వందనం లబ్ధిదారులు పట్ల నిర్లక్ష్యం వహించిన మండల విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి



**సీతానగరం, జూలై 29, మేజర్ న్యూస్:** తల్లికి వందనం లబ్ధిదారులు పట్ల నిర్లక్ష్యం వహించిన మండల విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలని సిపిఎం పార్టీ మండల నాయకులు రెడ్డి ఈశ్వరరావు, గవర వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తల్లికి వందనం ఒకే ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ఆశలు రేకెత్తించి ప్రసార ఆర్భాటం లో అత్యుత్సాహాన్ని ప్రదర్శించిన కూటమి ప్రభుత్వం అధిక విద్యుత్తు వాడకం నిబంధనలు పేరుతో, మరియు రాజకీయ కారణాలను చూపి సుమారు వంద మంది లబ్ధిదారులకు మొండిచేయి చూపించిన వైనం మండలంలోని నిడగల్లు గ్రామం లో చోటుచేసుకుంది, ఒక్క ఈ గ్రామంలోనే వందమంది వరకు తల్లికి వందనం అందకపోవడం చాలా విడ్డూరం అని, వీరందరూ రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద దళిత,బీసీలు, వీరికి విద్యుత్తు వాడకంబిల్లులు ఎక్కువగా వస్తున్నాయని తప్పుడు నమోదు చేసినందున నష్ట పోయమని,అధికారులు అడిగితే నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఎవరిని కలవాలో ఏం చేయాలో అర్థం కాక జిల్లా అధికార యంత్రాంగానికి మొరపెట్టుకుంటే, అక్కడ నుండి గ్రామ సచివాలయానికి వెళ్లండని చెబుతున్నారని గ్రామ సచివాలయ అధికారులు జిల్లా యంత్రాంగానికి కలవమని చెబుతున్నారని, మండలంలో ఇంకా వెలుగులోకి రానిఇంకా గ్రామాలు చాలా ఉన్నాయని, కొంతమందికి ఆరువేలు,ఎనిమిది వేలు చొప్పున ఖాతాలో జమ అయినట్లు మా దృష్టిలోకి వచ్చిందని, ఇలా జరగడానికి రాజకీయ కోణమా, లేక అధికారుల నిర్లక్ష్యమా అన్నది పూర్తి స్థాయి విచారణ చేపట్టి అందుకు బాధ్యులైన మండల విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మొదటి సంవత్సరం అడ్మిషన్ల వెల్లువ



**పార్వతీపురం,జూలై 29,మేజర్ న్యూస్:** కళాశాల పనితీరు, కళాశాలలోని సౌకర్యాలు, అధ్యాపకుల బోధనా పటిమ, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, సైన్స్ మరియు ఒకేషనల్ విద్యార్థులకు ఉచిత ప్రాక్టికల్ రికార్డుల పంపిణీ, విద్యాశక్తి-2 పథకములో భాగంగా మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ల చే ప్రతిరోజు ఆన్లైన్ తరగతులు, ప్రతి తరగతి గదిలో ఐఎఫ్‌పీల ద్వారా డిజిటల్ బోధన వంటి సౌకర్యాలను గమనించిన తల్లిదండ్రులు పిల్లలను ఎక్కువ సంఖ్యలో ఈ సంవత్సరం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాయిన్ చేయడం జరిగింది. గత విద్యా సంవత్సరంలో ఆగస్టు నెల చివరి నాటికి 442 మంది విద్యార్థులు జాయిన్ అవ్వగా ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే 457 మంది విద్యార్థులు జాయిన్ అయినారు. రెండవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 31వ తేదీతో ముగుస్తుంది. గత వారం నుండి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక వారాంతపు పోటీ పరీక్షలను ప్రారంభించింది. జె ఈ ఈ, నీట్, ఏ పి ఈ ఎ పి సెట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసే విధంగా సెంట్రలైజ్డ్ ప్రశ్నాపత్రాన్ని ఇంటర్మీడియట్ బోర్డు లోనే తయారుచేసి ప్రతి శనివారం మధ్యాహ్నం కళాశాలలకు ఆన్లైన్ విధానంలో అందేలా పథక రచన చేశారు. ప్రతి శనివారము మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ మరియు జువాలజీ సబ్జెక్టులలో ఒక్కొక్క సబ్జెక్టుకు 20 ప్రశ్నలు (గణితం -40) చొప్పున ప్రశ్నాపత్రాలను తయారు చేసి కళాశాలలకు అందే విధంగా చేసి ఈ పోటీ పరీక్షల ను ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థాయిలోనే నిర్వహించడం మొదలయింది.

## భూమి కొల్పోయిన వారికి నష్ట పరిహారం చెల్లించాలి



**సీతానగరం, జూలై 29, మేజర్ న్యూస్:** మండలం అప్పయ్యపేటలో ఏనుగుల జోన్ తో నష్టపోయిన బాధితులని సిపిఎం పార్టీ బృందం మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, కమిటీ సభ్యులు రాయిపల్లి రాము, గవర వెంకటరమణ లు తో పాటు పార్వతీపురం మన్యం జిల్లా, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి వేణు కలిసిన సమస్యలను తెలుసుకున్నారు అనంతరం రెడ్డి వేణు మాట్లాడుతూ మండలంలో గతంలో ఏనుగులు గుంపు ప్రవేశించి పంటలు నాశనం చేశాయి., కొందరిపై దాడి చేసాయి కానీ పంటలు నష్టపోయిన రైతులకు నేటికీ నష్ట పరిహారము చెల్లించలేదు. అప్పయ్యపేట వద్ద ఏనుగుల జోన్ ఏర్పాటు చేసి ఏనుగులను సంరక్షిస్తామని అటవీశాఖ అధికారులు పనులు ప్రారంభిస్తే సిపిఎం పార్టీగా ప్రజలుతోకలసి అడ్డుకోవడం జరిగింది. అప్పుడు అటవీ శాఖ, రెవిన్యూ, జిల్లా అధికారులు నష్ట పోయిన గిరిజనులు, దళిత రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వారి భూములకు నష్ట పరిహారం, లేని వారికి పట్టాలు ఇప్పిస్తామని, వేసిన మొక్కలు ఫలసాయం సాగుకు హామీ ఇచ్చారు వాటిని అమలు చేయాలి,ఒక మూడు ఎకరాల పరిధిలో కుంకి ఏనుగులను తీసుకువచ్చి వాటి ద్వారా మచ్చిక చేయించి ఏనుగుల నుండి సంరక్షణ అన్నారు. ఈ పనులు నడుస్తున్నాయి. జోను వద్దని జరిగే పోరాటంలో నష్టం ఏమీ ఉండదు ఎవరు భూములు వారి సాగు చేసుకోవచ్చు అని బహిరంగంగా బాధితులు అందరి సమక్షంలో అటవీ అధికారులు జిల్లా అధికారులు అధికారులు హామీలు ఇచ్చారు వాటిని అమలు చేయాలని కోరుతున్నాం. కుంటి ఏనుగు రాలేదు వచ్చిన జోన్ ఏర్పడిన మండల ప్రజలకు ప్రాణ నష్టం, ఆస్తి పంట నష్టం వాటిలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. కావున తక్షణమే అటవీ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వము ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని కోరుతున్నాం. ప్రభుత్వం అధికారులు ఇచ్చిన హామీలు వచ్చేయాలి. లేనిచో ప్రజలును కలుపు కోని ఆందోళన తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## అనారోగ్య విద్యార్థుల చదువులకు అవరోధం కాకూడదు: డాక్టర్ ఉషారాణి



**సీతానగరం,జూలై 29, మేజర్ న్యూస్ :** అనారోగ్య లక్షణాలు విద్యార్థుల చదువు,లక్ష్యాలకు అవరోధం కాకూడదని డాక్టర్ ఉషారాణి అన్నారు. ఈ మేరకు ఆమె జోగింపేటలో డాక్టర్ అంబేద్కర్ బాలయోగి గురుకుల పాఠశాలను వసతిగృహాలను వైద్య సిబ్బందితో సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిశీలన చేశారు. విద్యార్థులకు హీమోగ్లోబిన్ పరీక్షలు, ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు, రక్తహీనత, ఇతర అనారోగ్య సమస్యలు ఏవైనా ఉన్న విద్యార్థులను ఎంతమందిని గుర్తించారు తదితర వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించే ముందు చేతుల పరిశుభ్రత పై విద్యార్దులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. సిక్ రూమ్‌లో ఉన్న బెడ్‌లకు దోమతెరలు ఉంచాలన్నారు. రక్తహీనత, ఇతర అనారోగ్య లక్షణాలు గుర్తించిన విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు వైద్య సిబ్బంది ఐరన్ మాత్రలు వేయించారు. విద్యార్దులకు పలు ఆరోగ్య అంశాలపై డాక్టర్ సూచనలు, జాగ్రతలు తెలిపారు. ఏ చిన్న అనారోగ్య లక్షణాలు ఉన్న వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని, సిబ్బంది వెంటనే తగు నివారణ చికిత్స అందించాలని, అనారోగ్యం కారణంగా విద్యార్థుల చదువుకు అవరోధం కలుగరాదని వసతిగృహ సిబ్బంది, వైద్య సిబ్బంది సమన్వయంతో విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ . సూపర్ వైజర్ , వైద్య సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు

## నిర్దేశించిన సమయంలోగా సామాజిక తనిఖీలు పూర్తి చేయాలి: ఎంపీడీవో



**గరుగుబిల్లి, జూలై 29, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు సంబంధించి గ్రామ పంచా యతీల్లో గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈఏడాది మార్చి 31వ తేదీ వరకు జరిగిన దాదాపు 20 కోట్ల 7 లక్షల 46వేల 472 రూపాయల పనులకు సామాజిక తనిఖీలను నిర్వహిం చడం జరుగుతుందని మండల పరి షత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు.మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయంలో గ్రామపంచా యతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులపై చేపట్టనున్న సామా జిక తనిఖీలకు సంబంధించిన డి ఆర్ పి లు, గ్రామస్థాయి సామాజిక తనిఖీ కార్యకర్తలకు మంగళవారం శిక్షణ కార్యక్రమమును నిర్వహించా రు.ఈసందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ సామాజిక తనిఖీలు నిర్వహించేందుకు అవస రమైన రికార్డులను సాంకేతిక మరి యు క్షేత్ర సహాయకులు సిద్ధంచేసి సామాజిక తనిఖీ బృందం సభ్యులకు అందజేయాలని పేర్కొన్నారు.సామా జిక తనిఖీ బృందం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపునాయుడు మాట్లాడుతూ సామాజిక తనిఖీలకు సంబంధించి మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి నియమించిన డి, ఆర్ పిలుతో పాటు గ్రామస్థాయి సామా జిక తనిఖీ కార్యకర్తలు నిర్దేశించిన సమయంలోగా సామాజిక తనిఖీలు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో 20 కోట్ల 7 లక్షల 46వేల 472 రూపాయలతో చేపట్టిన పనుల తో పాటు సామాజిక భద్రత పింఛన్ల ను సామాజిక తనిఖీ బృందం కార్య కర్తలు పరిశీలించడం జరుగుతుంద న్నారు.సామాజిక తనిఖీలకు అవస రమైన రికార్డులను సాంకేతిక సహా యకులు, క్షేత్ర సహాయకులు,అంద జేసిన మేరకు సామాజిక తనిఖీ బృందం సభ్యులు పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం గ్రామ స్థాయిలో సామాజిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ శ్రీ భరత్ పుట్టిన రోజు వేడుకలు



**లక్కవరపుకోట, జూలై 29, మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండల కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు బతుకుమిల్లి శ్రీభరత్ 36వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా స్థానిక నాయకులందరితో కలిసి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిరాంప్రసాద్ దంపతులు కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ" విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సందర్భంగా ఆ భగవంతుడి ఆశీర్వాదంతో భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయురారోగ్యాలతో, అష్టైశ్వరాలు ప్రాప్తించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల రామకృష్ణ,ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి,సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, మాజీ ఎంపిటిసి పిన్నింటి రమేష్ మరియు తేలేటి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్






**పార్వతీపురం, జూలై 29, మేజర్ న్యూస్:** దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని, అందుకోసమే పర్పుల్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. అందులో భాగంగా విభిన్న ప్రతిభావంతులను కూడా అన్ని రంగాల్లో ముందంజలో తీసుకు వెళ్ళడానికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో పర్పుల్ ఫెయిర్ కార్యక్రమం మంగళ వారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా పర్పుల్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఈ జిల్లాలో నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఇక్కడ దివ్యాంగులు ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించడం జరిగిందని, వారిలో ఉండే ప్రతిభతో చక్కని వస్తువులను తయారుచేశారని అన్నారు. విభిన్న ప్రతిభావంతుల్లో అసామాన్య ప్రతిభ ఉంటుందని, దాన్ని గుర్తించి ప్రోత్సహిస్తే, సామాన్యులు కంటే తీసిపోరని కలెక్టర్ గుర్తుచేశారు. శారీరకంగా మనసు పెట్టి ముందుకు వెళితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పిలుపునిచ్చారు. దివ్యాంగులందరిలో స్ట్రెంత్, ఇండిపెండెన్స్, డిగ్నిటీ ఉందని తెలియజేయడానికి దీన్ని జరుపుకుంటున్న సంగతిని కలెక్టర్ వివరించారు.ప్రభుత్వ ఉద్యోగాలలో దివ్యాంగులకు రిజర్వేషన్స్ కల్పిస్తుందని, ఆరోగ్యపరంగా సమస్యలు ఉంటే మనకి ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కూడా పక్కనే ఉందని అన్నారు. బ్రెయిన్ హెల్త్ ఆర్టిజం మొదలైన వాళ్లకి ట్రీట్మెంట్ ఇవ్వడానికి పార్వతీపురంలో కూడా త్వరలోనే నీతి అయోగ్ వాళ్ళు మనకి ఒక సెంటర్ కూడా ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. తనలోని లోపాన్ని చూసుకోకుండా, విజయాన్ని సాధించడం గర్వకారణమని తెలిపారు. దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసం ఎక్కువగా ఉంటుందని, లోపాన్ని విడనాడి శారీరకంగా ముందుకు వెళితే, ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక శాసనసభ్యులు లేదా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ వివరించారు. అంతకుముందు వివిధ శాఖలు, సంస్థలు ఏర్పాటుచేసిన ప్రదర్శన స్టాళ్లను ప్రభుత్వ విప్ తో కలిసి పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులకు ఉపకరణాలను, స్టాళ్ల యాజమాన్యాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేతో కలిసి జ్ఞాపికలను అందజేసారు. ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరీ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉన్నాయని అన్నారు. దివ్యాంగులకు మనోధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపిస్తే, వారు కూడా ఒక మంచి స్థాయిలో ఉంటారని, కాబట్టి తల్లితండ్రులు ఆ మనోధైర్యాన్ని ఇవ్వాలని సూచించారు. కాబట్టి అవన్నీ మీరందరూ వినియోగించుకొని ఒక మంచి ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ సీఆర్పీ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. రేపటి తరంలో వెలిగే ధ్రువతారలు మీరని కితాబిచ్చారు. మీ కలలను సాకారం చేసుకునేందుకు ఇదో చక్కని అవకాశమని, ఒక ప్రత్యేకమైన ప్రతిభను కలిగి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్సీ డైరెక్టర్ మనోజ్ కుమార్, విభిన్నప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ ఎల్.ఎన్.వి.శ్రీధర్, జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజకుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై.నాగేశ్వరరావు, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త రెడ్డి తేజేశ్వర రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు యం.సుధా రాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి డా. టి.కనకదుర్గ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక సహాయకులకు ఉద్యోగ భద్రత కల్పించి.. బకాయి జీతాలను చెల్లించాలి

### గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి వినతిపత్రం సమర్పించిన టెక్నికల్ అసిస్టెంట్లు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 29, మేజర్ న్యూస్:**తాము పనిచేసిన కాలంలో అరకొర జీతాలతో విధులను నిబద్ధతతో నిర్వహించామని, తమకు 30 నెలల జీతాలను చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలని పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో టెక్నికల్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహించిన 28 మంది రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ లు పైడా చంద్రమౌళీశ్వరరావు, యోగేశ్వరరావు, కే. గణపతి లు మాట్లాడుతూ... తాము గత 2010 నుండి ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగాల్లో టెక్నికల్ అసిస్టెంట్ లుగా విధులు నిర్వహించామని, సుమారు 13 సంవత్సరాలు పాటు విధులు నిర్వహించామని అన్నారు. అయితే తమకు మూడేళ్ల నుంచి విధులకు రావద్దని పై అధికారులు చెప్పిన మేరకు తామంతా విధులకు హాజరు కావడం లేదని వాపోయారు. అంతేకాకుండా తాము పనిచేసిన కాలంలో సుమారు 30 నెలల పాటు తమకు బకాయి జీతాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు తమకు బకాయి జీతాలను ఇప్పించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రి సంధ్యారాణి కి వేడుకున్నారు.

## ఆడబిడ్డల నిధి కింద నెలకు రూ. 1500 ఇస్తామని చెప్పి మోసం చేసిన కూటమి ప్రభుత్వం: శంబంగి



**బొబ్బిలి, జూలై 29, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డల నిధి కింద నెలకు రూ.1500 లు ఇస్తామని చెప్పి న హామీని ఏమైందని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రశ్నించారు.ఈ మేరకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 8వ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు గారి మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ మేరకు ఇంటింటి ప్రచారం లో శంభంగి తదితరులు కు మహిళలు హారతులు తో బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ కార్యక్రమాలు ఇంటింటికీ అందజేశారని, ఈ కూటమి ప్రభుత్వం ఇంటింటికీ మోహం చేస్తుందని ఎద్దేవాచేశారు. అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్ల కు డబ్బులు ఇవ్వలేదని శంబంగి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయక పోయినా ఏడాది లోనే లక్ష కోట్ల రూపాయలు అప్పు లు చేశారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు కూటమి ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాల పై ఆ నాయకులు ను నిలదీయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,వార్డు ఇంచార్జ్ ముగిడి మురళీకృష్ణ,వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు,తూముల భాస్కరరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం వైఫల్యం

### జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, వైకాపా కన్వీనర్ అచ్యుతరావు



**గరుగుబిల్లి, జూలై 29, మేజర్ న్యూస్:** ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు అన్నారు.రాష్ట్ర వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మరియు మాజీ ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగ న్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని దళాయివలస, చినగుడబ, వల్లరి గుడబ, తదితర గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా ప్రచారం నిర్వహించా రు.ఈసందర్భంగా ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడుతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు,మండల పరిషత్ ఉపాధ్యక్షులు బత్తల లక్ష్మి, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిలి గౌరునాయుడు,తెర్లి ఎల్లం నాయుడు,దాసరి మాధవరావు నాయుడు, బొబ్బిలి పెదబాబు,గంట సింహాచలంనాయుడు,తదితరులు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం 14 నెలల పాలనలో సూపర్ సిక్స్ హామీలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయా గ్రామాలలో జరిగిన సమా వేశంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరి షత్తు చైర్మన్ బాపూజీనాయుడు మాట్లాడుతూ అర్హులైన చాలా మందికి పింఛన్లు, పక్కాగృహాలు మంజూరు కాలేదన్నారు.మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పార్టీలకతీతంగా అర్హు లైన ప్రతి ఒక్కరికి మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు.ఈసందర్భంగా మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైఫల్యాలపై వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుందన్నారు. అదే విధంగా ప్రజల పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రతిపక్షంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొ న్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 29, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా, జియ్యమ్మవలస మండలం, చింతల బెలగాం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించారు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కోట్లాది రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు, రావాడ వట్టిగడ్డ రిజర్వాయర్ చైర్మన్ ఎం సత్యం నాయుడు, వైస్ చైర్మన్ ముంజేటి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరడాన దాలి నాయుడు, దాసర రామారావు నాయుడు, గుల్ల దాలినాయుడు మాస్టారు, సోములు మాస్టారు కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు నిత్యం అందుబాటులో ఉంటా

### మార్కెట్ కమిటీ చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి



**పాలకొండ, జూలై 29, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ పెద్దలు, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చడానికి రైతులకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి అన్నారు. మంగళవారం ముందుగా స్థానిక ఎఎంసి కార్యాలయంలో ఎఎంసి చైర్మన్‌తోపాటు, జనసేన డైరెక్టర్లు ప్రమాణ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం స్థానిక రమా సత్యన్నారాయణ కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కష్టపడిన వారికి గుర్తింపునిస్తారన్న చెప్పడానికి ఎఎంసి పాకలవర్గం కూర్పే నిదర్శనమన్నారు. సంధ్యారాణి తండ్రి బిడ్డిక వెంకటరమణ తెలుగు దేశం పార్టీకి ఎనలేని సేవలందించారని, సంధ్యారాణి కూటమి గెలుపునకు శ్రమించారని, దాని ఫలితమే ఎఎంసి చైర్మన్ బాధ్యతలు అప్పగించారని వ్యక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ మాట్లాడుతూ రైతులకు, గిరిజన రైతులకు ప్రతి నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన సేవలందిస్తానన్నారు.ఈ సందర్భంగా పాలకొండ, వీరఘట్టం మండలాలకు కావాల్సిన రైతు బజార్లు నిర్మాణం వంటివి కూటమి ప్రభుత్వం పెద్దలు, ఎమ్మెల్యే సారథ్యంలో సాధిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ రైతులతో నిత్యం మమేకమై విప్లవత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కర్నేన అప్పలనాయుడు, జాడ శ్రీధర్, పాలకొండ పట్టణ నాయకులు పల్లా కొండలరావు, గంట సంతోష్,బి.వి. రావు, వెన్నపు శ్రీనివాసరావు, వావిలపల్లి రాజారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు, ఉద్యోగులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### వేదికను బహిస్కరించిన భూదేవీ వర్గం

కూటమి ప్రభుత్వం ఒప్పందాల్లో భాగంగా పాలకొండ జనసేనకు ఆరుగురు డైరెక్టర్లు, చైర్మన్, టీడీపీకి ఏడుగురు డైరెక్టర్లు, వైస్ చైర్మన్ పదవులు పంపకాలు జరిగాయి. ప్రభుత్వ పెద్దలు ఈ నెల 29 తేదీన ప్రమాణస్వీకరోత్సవానికి వేదిక ఖరారు చేశారు. అయితే ముందుగా చైర్మన్‌తోపాటు, జనసేన డైరెక్టర్లు హాజరయ్యారు. లాంఛనం ప్రకారం తంతు ముగిసిన తరువాత కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకరోత్సవ వేదికకు వెళ్లిపోయారు. టీడీపీ ఇన్‌చార్జ్ భూదేవీ వర్గీయులు మాత్రం రాలేదు. తరువాత వైస్ చైర్మన్‌తోపాటు, టీడీపీ బలపర్చిన డైరెక్టర్లు కు కనీస సమాచారం ఇవ్వలేదని వారు బహిస్కరించారు.పాలకొండ తెలుగు దేశం పార్టీ బాధ్యులు పడాల భూదేవి కి కనీసం ఆహ్వానించ లేదని టిడిపి డైరెక్టర్ లు అంటున్నారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే వర్గీయులు మాత్రం చైర్మన్ స్వయంగా ఫోన్ చేసి సమాచారమిచ్చిందని చెప్పగా, భూదవీ వర్గీయులు మాత్రం మాకు ఎటువంటి ప్రాధాన్యత కల్పించలేదని చెబుతున్నారు.ఈ విషయాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి కింజరాపు అచ్చేనాయుడు కు దృష్టి కి భూదేవి తీసుకు వెళ్లినట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఎఎంసి కార్యదర్శి కి ఫోన్ లో సంప్రదించగా ఆయన కనీసం ఫోన్ లిఫ్ట్ చెయ్యలేదు.

## చందులూరులో మృతి చెందిన వ్యక్తి మార్లా పల్లి వాసి: ఎస్ఐ

**లక్కవరపుకోట, జూలై 29, మేజర్ న్యూస్:**మండలం లోని చందులూరు దేవి గుడికి దగ్గర రోడ్డు ప్రక్కన అనుమాన స్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తి ని కుటుంబ సభ్యులు గుర్తించారు అని ఎస్ ఐ నవీన్ పడాల్ మంగళవారం విలేకర్ల కి తెలిపారు మృతుడు దగ్గర లోని మార్ల పల్లి గ్రామం కి చెందిన లెక్క ల ఈశ్వర రావు ( 51 )గా పేర్కొన్నారు ఇతని భార్య చెప్పిన వివరాలు ప్రకారం మృతుడు ఈశ్వర రావు నిత్యం తాగుడుకి బానిస అయ్యి అప్పుడపుడు ఇళ్లు వదిలి పోతుంటాడు అని ఆదివారం ఇంటి నుంచి వెళ్ళిపోయాడు అని తాగిన మత్తులో రోడ్డు ప్రక్కన ఎత్తు నుంచి క్రింద పడి పోయి ఉంటాడు అని ఎవరూ చూడక పోవడం తో చనిపోయి ఉంటాడు అని భార్య లెక్కల వరం తెలిపినట్టు ఎస్ ఐ తెలిపారు అతని మృతి పై తమకు ఎటువంటి అనుమానం లేదని ఆమె అలాగే కుటుంబ సభ్యులు తెలిపారు అని ఎస్ ఐ తెలిపారు అతనికి ఒక కుమారుడు 25 ఏళ్ళు కుమార్తె 23 ఏళ్ళు వయసు కలిగిన వున్నారు అని కుటుంబ సభ్యులు వివరణ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు

## ఎమ్మెల్యే విజయ్ చంద్రకు అపూర్వ స్వాగతం





**పార్వతీపురం, జులై 29, మేజర్ న్యూస్ :** సుపరిపాలన తొలి అడుగుఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం కోసం పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు అపూర్వ స్వాగతం లభించింది. వందలాది మంది ప్రజలు ఊరి పొలిమేర్లలో బాణాసంచా కాల్పులు, పూల వర్షం కురిపించి తమ అభిమాన నాయకుడికి ఘన స్వాగతం పలికారు. అభిమానులు తమ ప్రియతమ నాయకుడిని మేళ తాళాలతో గ్రామంలోకి తోడ్కొని వెళ్లగా, వారి అభిమానానికి ముగ్ధుడైన ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రజలతో కలిసి నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు. గ్రామంలోని వీధుల్లో తిరిగి ప్రజలను కలిసి గత ఏడాదికాలంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరించి ఇంకా ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశంపై ప్రజాభిప్రాయం సేకరించారు. గ్రామంలో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యేకు మహిళలు కుంకుమ దిద్ది, హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్రాన్ని సస్యశ్యామలు చేయడం పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా చంద్రబాబు పాలన సాగుతుందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కడుతున్నారంటే చంద్రబాబు సామర్థ్యం తెలుస్తోందని వెల్లడించారు. పి 4 విధానంలో నిరుపేదలు లేని సమాజాన్ని ఆవిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు. పెద్ద బొండపల్లి ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని, ఈ గ్రామాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బదిలీ అయిన సచివాలయ సిబ్బందికి ఘన సత్కారం



**పూసపాటిరేగ, జూలై 29, మేజర్ న్యూస్:** మండలంలోని చౌడువాడ గ్రామ సచివాలయం సిబ్బంది బదిలీ కావడంతో వారి సేవలను గుర్తిస్తూ సచివాలయం పరిధిలో ఉన్న చౌడువాడ, లంకలపల్లి పాలెం పంచాయితీలకు చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మంగళవారం ఘనంగా సత్కరించారు. సచివాలయానికి చెందిన ఉద్యానవన శాఖ సహాయకులు పార్థసారథి, బస్సు సవర్ధక శాఖ సహాయకులు విజయలక్ష్మి, మహిళా పోలీస్ విక్రమ్ పావని లకు వేరు వేరు ప్రాంతాల సచివాలయాలకు బదిలీ అయ్యారు. సచివాలయాలు ఏర్పడినప్పటి నుంచి వారు అందించిన సేవలకు గాను సచివాలయం పరిధిలో ఉన్న సర్పంచ్ ప్రతినిధి కొయ్య రామస్వామి, కొయ్య ఎల్లన్న రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఐదేళ్ల కాలంలో వారు సచివాలయ పరిధిలో ఉన్న పంచాయతీలకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సిబ్బంది బదిలీ కావడం కొంతమేర లోటుగా ఏర్పడినప్పటికి ప్రభుత్వపరంగా వేరే ప్రాంతాలకు బదిలీ అయినా సిబ్బంది అక్కడ కూడా గుర్తింపు పొందాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బందిని దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎస్ శ్రీనివాసరావు, నారాయణ అప్పారావు, మోహన్ రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన బలపడేదెప్పుడు?



- కార్యకర్తలున్నా నాయకత్వం లేమి
- దృష్టి పెట్టని అధిష్టానం
- ప్రజలకు చేరువ కాని పార్టీ

**విజయనగరం ,జూలై 27, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ ఏర్పడి 13 ఏళ్లు గడిచినా సంస్థాగతంగా జిల్లాలో ఇంకా బలపడలేదు. ఎప్పుడు బలపడుతుందో తెలియని పరిస్థితి ఉంది. ఇప్పటికీ ప్రజల్లోకి పార్టీ బలంగా వెళ్లలేదంటే అతిశయోక్తి కాదు. గ్రామస్థాయిలో కొంత క్యాడర్ ఉన్నా అన్ని స్థాయిల్లో నాయకత్వలేమి కనిపిస్తుంది. అధినాయకత్వం ఈ విషయంపై పెద్దగా దృష్టి సారించకపోడంతో పార్టీ భవిష్యత్ పై సర్వత్రా చర్చ జరుగుతోంది. ప్రముఖ సినీ నటుడు పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. 2014లో పార్టీ ఆవిర్భావం జరిగిన సమయంలో జిల్లాలో ఆయన సినీ రాజకీయ అభిమానులు వెంట నడిచారు. తరువాత కాలంలో మరికొంత మంది పార్టీలో చేరారు. కానీ అనుకున్న స్థాయిలో వృద్ధి చెందలేదన్నది రాజకీయ విశ్లేషకుల మాట.

### నాడూ నేడూ ఒకే పరిస్థితి

జిల్లాలో జనసేన పార్టీ పదేళ్ల క్రితం తో పోల్చి చూస్తే పెద్దగా మార్పు ఏమి కనిపించడం లేదు. 2014 ఎన్నికలకు ముందు ఉన్న కార్యకర్తలు ఇప్పుడు ఉన్నారు. వారంతా పవన్ కళ్యాణ్ అభిమానులే. సినిమా స్టార్ గా మెచ్చిన వారు కొందరైతే ఆయన వ్యక్తిత్వం నచ్చి పార్టీలో చేరిన వారు కొందరు. ఆ ఎన్నికల్లో జనసేన పార్టీ మద్దతు ఇవ్వడంతో టీడీపీ గెలిచింది అనే అభిప్రాయం అప్పట్లో వ్యక్తమైంది. తరువాత టీడీపీతో పవన్ కల్యాణ్ విభేదించడంతో 2019 ఎన్నికల్లో జనసేన ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పడంతో పార్టీలో పలువురు చేరారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు పాలవలస యశస్విని, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవితోపాటు అన్ని నియోజక వర్గాల్లో పలువురు చేరి నాయకులుగా ఎదిగారు. అయితే ఇప్పటికీ వారే నాయకులుగా ఉన్నారు. 2019 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పలు నియోజకవర్గాల్లో పార్టీ పోటీ చేసినా అందరూ ఓటమి చెందడంతో కొత్త నాయకులు ఎవరూ చేరలేదు. 2024 ఎన్నికలకు ఏడాది ముందు టీడీపీతో పొత్తు ప్రకటన జరిగినా జిల్లాలో ఒకటి కంటే ఎక్కువ సీట్లు ఇవ్వరని, నెల్లిమర్ల ప్రస్తుత ఎమ్మెల్యే లోకం మాధవికి తప్పక వస్తుందని ప్రచారం జరగడంతో మిగతా నియోజక వర్గాల్లో నాయకులు పెద్దగా చేరలేదు. టీడీపీతో పొసగక కొందరు బయటకు వెళ్లిపోయారు. కొత్త కార్యకర్తలు కూడా పార్టీలో పెద్దగా చేరలేదు అన్నది అందరికీ తెలిసిన విషయమే.

### అధికారంలో ఉన్నా అంతే

2024లో రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వం లో జనసేన కీలక భాగస్వామి కావడం , పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం కావడంతో జిల్లాలో పార్టీ బలపడుతుందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది. అయితే అనుకున్న స్థాయిలో జరగలేదు. నెల్లిమర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే లోకం మాధవి చొరవతో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. విజయనగరంలో వైసీపీ నాయకులు అవనాపు విక్రమ్ తో పాటు మరికొంత మంది చేరారు. మిగతా నియోజక వర్గాల్లో కొత్త నాయకులు ఎవరూ చేరలేదు. దీంతో ఇప్పటికీ నియోజక వర్గ కేడర్ ను నడిపే నాయకత్వం లేకపోవడంతో కొత్త నాయకులు, కార్యకర్తలు చేరే పరిస్థితి లేదు. పార్టీలోనే ఇలాంటి పరిస్థితి ఉండడంతో ప్రజల్లో కూడా పెద్దగా చర్చ జరగడం లేదని విశ్లేషకులు చెబుతున్న మాట. వాస్తవానికి పార్టీకి సరైన కేడర్ ఉంది. పవన్ కళ్యాణ్ ఏ పిలుపు ఇచ్చినా కార్యక్రమాలు చేసే పరిస్థితి ఉంది. కానీ ఆ దిశగా వారిని నడిపే నాయకులు జిల్లాలో లేరు. అధిష్టానం కూడా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే పెద్ద కార్యక్రమాలు లేవు. సంస్థ గతంగా బలపడి ఉన్న తెలుగుదేశం పార్టీ సూపర్ పాలన పేరుతో ప్రజల్లోకి వెళుతుండగా, వైయస్సార్ సీపీ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంతో ప్రజల వద్దకు వెళుతున్నారు. కానీ బలపడాల్సిన జనసేన పార్టీ మాత్రం ఇందుకు ఇటువంటి కార్యక్రమాలు చేయకపోవడం నిదర్శనం. కనీసం మండల, నియోజక స్థాయిలో కూడా సమావేశాలు పెట్టడం లేదు. దీంతో నాయకులు, కార్యకర్తలు ఎవరికి వారే అన్నట్లు ఉంది తీరు. ఇదే పరిస్థితి కొనసాగితే 2029 ఎన్నికల్లో కూడా ఆ పార్టీ పెద్దగా ప్రభావం చూపదనడం లో సందేహం లేదు.

## పాఠశాల స్థల సేకరణలో అధికారుల

# బేల చూపులు

**విమానాశ్రయ భూసేకరణలో పాఠశాల తొలగింపునకు ఆదేశాలు**
**బైరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలపై వీడని సందిగ్ధత**
**నిధులు మంజూరైనా ప్రశ్నార్ధకమేనా?**



**భోగాపురం, జూలై 29, మేజర్ న్యూస్:** భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం స్థల సేకరణలో పలు ప్రభుత్వ భవనాలు సైతం ఖాళీ చేయించడంతో పాటు కూల్చివేత జరిగిన సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో బైరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. విమానాశ్రయ నిర్మాణానికి మరికొంత భూమి అవసరం అవ్వగా స్థల సేకరణలో ఈ పాఠశాలను తొలగించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. దీనికి సంబంధించి ఆయా పంచాయతీకి ఆర్.అండ్.ఆర్ నిధులు రూ. 23లక్షలు కేటాయించినట్లు అధికారులు చెప్పుకొస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు వెళ్లగా స్థల సేకరణ జరిగిన వెంటనే పాఠశాలను కాళీ చేస్తామని అప్పుడు వరకు అందులోనే విద్యా బోధన జరుగుతుందని చెబుతున్నారు. ఈ విషయాన్ని మండల రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా త్వరితగతిన స్థల సేకరణ చేసేందుకు సన్నద్ధమయ్యారు. ఇంతవరకు బాగున్నా రెండు మూడు రోజులు హడావిడి చేసిన రెవిన్యూ శాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని పలు విమర్శలకు తావిస్తున్నాయి. పాఠశాల నిర్మాణానికి స్థల సేకరణ విషయంలో అధికారులు కినుకు వహించడంపై ప్రశ్నార్ధకంగా మారింది. పాఠశాలకు అవసరమైన స్థలం ఉందని రెవిన్యూ అధికారులు చెబుతున్నారే తప్ప హద్దులు వేసి స్థలాన్ని అప్పగించడం లేదంటూ విద్యాశాఖ అధికారులు మండిపడుతున్నారు. రేపో మాపో భవనం కాలీ చేయడం పై సంబంధిత అధికారుల ఆదేశాలను ఎలా స్వీకరించాలో తెలియడం లేదని, దీనిపై ఆయా గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు గ్రామంలోని 23 సెంట్లు స్థలాన్ని చూసినప్పటికీ అది గెడ్డ వాగులో ఉన్నట్లు సమాచారం. అదే స్థలంలో భవన నిర్మాణం జరిగినట్లయితే భవిష్యత్తులో స్థల విషయంలో చట్టపరమైన చర్యలు తప్పవని పలువురు నిపుణులు సైతం హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా రెవిన్యూ అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించి విద్యార్థుల భవితవ్యానికి పునాది వేస్తారని ఆశిస్తున్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి రమణమూర్తిని వివరణ కోరగా రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే భూమి హద్దులు వేసి చూపించినట్లైతే భవన నిర్మాణాన్ని ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రారంభిస్తామని తెలిపారు.

## పర్లలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కేంద్ర బృందం పర్యటన



**చీపురుపల్లి జులై 29 మేజర్ న్యూస్:** మండలంలోని పర్ల గ్రామ పంచాయతీ లో నిర్వహిస్తున్న స్వచ్ఛతను కేంద్ర బృంద సభ్యులు ఎల్ హారిక, టి వినోద్ లు మంగళవారం పరిశీలించారు. గ్రామంలో పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, ఆరోగ్య కేంద్రం, గ్రామ సచివాలయం, తదితర ప్రదేశాలులో మరుగుదొడ్లు వినియోగం, నిర్వహణ, గ్రామ పరిశుభ్రత, తడి పొడి చెత్త సేకరణ నిర్వహణ వంటి అంశాల పై సర్వే చేసారు. ఈ సర్వేలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మహంతి అప్పల నాయుడు, ఎంపిడివో ఇప్పలవలస సురేష్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎఈ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అశోక్, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ లక్ష్మణ్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## శివ్వాంలో ప్రభుత్వ ఏడాది పాలనపై “తొలి అడుగు”



**గరుగుబిల్లి, జూలై 29, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై మండల పరిధిలోని శివ్వాం గ్రామం లో ప్రభుత్వం అమలు చేసిన పథ కాలపై తెలుగుదేశం పార్టీ నాయ కులు ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగం గా ప్రభుత్వ పథకాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు బొంగు నారాయణ స్వామి, పల్ల మోహనరావు,మర డాన కృష్ణ మూర్తినాయుడు, బొంగు తిరుపతిరావు తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించారు.ఇంటింటి ప్రచార కార్యక్రమం అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణస్వామి తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుతోనే అభి వృద్ధి సాధ్యమన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంవత్సర పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని,అదే విధంగా రాబోయే రోజుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈరాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈసంవత్సరంలో ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరుగు తుం దన్నారు.ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బర్లీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన జోగారావు



**బలిజిపేట జూలై 29 మేజర్ న్యూస్:** మండలం, బర్లీ గ్రామానికి చెందిన వైసిపి ఎంపీటీసీ గులిపిల్లి శారద భర్త సీనియర్ నాయకులు గులుపిల్లి శంకరరావు కాలికి గాయమై బాధపడుతూ గత కొన్నాళ్లుగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆలజంగి జోగారావు మండల నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి జాగ్రత్తగా ఉండాలని వారికి ధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ పరామర్శలో ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, స్థానిక నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ ఇంటింటికి వంచన కార్యక్రమం



**పార్వతీపురం, జులై 29, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ ఇంటింటికి వంచన కార్యక్రమం మంగళవారం పార్వతీపురం పురపాలక సంఘం 13వ వార్డు ఇందిరా కాలనీలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వార్డు కౌన్సిలర్ వండాన కృపాభాయి నేతాజీల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ కుటమి ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా మోసం చేసింది అన్న వైనాన్ని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బోన్ గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షఫీ, షేక్ జలాల్, బిసి సెల్ అధ్యక్షులు గొర్లి మాధవరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్విసెట్టి శ్రీనివాసరావు, కోలా సుధా, కౌన్సిలర్ సభ్యులు సువ్వాడ లావణ్య, వై త్రినాథ, ఇన్చార్జీలు జి పద్మావతి, జి గాయత్రి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు చందాన ఆనంద్, రాష్ట్ర జిల్లా మరియు నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు పాత గౌరీ శంకరరావు, కాగాన ప్రకాష్, దేవుపల్లి నాగరాజు, ముగడ జగన్మోహన్ రావు, కోరాడ శేఖర్, యూత్ ప్రెసిడెంట్ శంకరరావు, వైసిపి సీనియర్ నాయకులు రెడ్డి రవి, గండి లక్ష్మీ, గండి ప్రభావతి, చింతగడ లక్ష్మీ, ఎస్ వి ఎస్ ఎన్ రెడ్డి, బోను ఆదినారాయణ, బుగత రాజు, కోరాడ చిట్టి, పి రాము, పి పెద్ద పోలు రమణ, పి రాధ, బి శ్రీనివాసరావు, డి గురు మూర్తి, ఏస్ చంద్ర, సూరిబాబు, బి గంగరాజు, శుభలేఖ శ్రీను, రెడ్డి, కిరణ్, బడే గౌరీ నాయుడు, సొండీ నారాయణరావు, బొత్స భాస్కరరావు, దనాన గణేష్, పి బాబురావు, వై లక్ష్మీనారాయణ, వై రవి, బి గణపతి, రాంబాబు, పట్టణ కార్యకర్తలు స్థానిక ప్రజలు, పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధాని విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఇల్లు ,అపార్టుమెంట్లుకు పెట్టొద్దు - ప్రజా సంఘాలు



**అచ్చుతాపురం, జూలై 29, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ఆదాని స్మార్ట్ మీటర్లను ఇంటికి బిగించ కుండ అడ్డుకోండని ఈరోజు తిమ్మరాజుపేట గ్రామంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షులు క(రి. అప్పారావు సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము మాట్లాడుతూ కరెంటు చార్జీలు భారం ప్రజలపై పడుతుందని గత మూడు నెలలుగా 300 వచ్చి కరెంట్ బిల్లు 1000 నుండి 2000 పైన వస్తుందని ఈ భారాన్ని మోయలేని పరిస్థితులు ఉంటే ఇప్పుడు కొత్తగా ఆదాని స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చి ప్రజలపై మరింత భారం పెరుగుతుంది ఇప్పటికే కేటగిరి టు లో షాపులకు స్మార్ట్ మీటర్లు బిగించారు ఈ బిల్లులు చూస్తే గుండె కుబేలుమని పరిస్థితులు నెలకొన్నాయి ఆదాన్ని స్మార్ట్ మీటర్ వలన ప్రీపెయిడ్ అదనపు భారం స్మార్టమీటరుకు సెల్ ఫోన్ పద్ధతి లో ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలి. ఇంటికి వచ్చే రీడింగ్ తియ్యరు. బిల్లు వ్వరు, ఆన్లైన్లోనే బిల్లు పంపుతుంది. సమాధానం చెప్పేనాదుడు ఉండరు డబ్బులు అయిపోతుండగా ముందుగా మెసేజ్ పెడతారు. రీఛార్జ్ చేపించుకోవాలి, మెసేజ్ చూడకపోయినా డబ్బులు లేకపోయినా కరెంటు ఆగిపోతుంది. ఇప్పటిలాగ 15 రోజులు ఆగి కట్టే అవకాశం లేకుండా పోతుంది, ముందే పెట్టుబడి పెట్టాలి, జవాబుదారీతనం ఉండదు. పగలు ఒకరేటు రాత్రి ఒక రేటు ఉంటుంది. మనం వాడే సమయం బట్టి ఉదయం 6 నుండి 10 వరకు రాత్రి ఆరు నుండి పది వరకు అది క రేట్లు వసూలు చేస్తారు. మీటర్ కయ్యే ఖర్చు సింగిల్ ఫేజ్ 8,927 రూపాయలు, మూడో పేజ్ 17,286 రూపాయలు 93 నెలలలో వసూలు చేస్తారు. రాష్ట్రంలో రెండు కోట్లు మీటర్లు ఆదానికి కంపెనీకికాంట్రాక్ట్ ఇచ్చారు. అందువలన సుమారు 25 వేల కోట్ల రూపాయలు జనం పై భారం పడుతుంది ఆదాన్ని లాభాల కోసం మన ఇంట్లో ఎందుకు పెట్టుకోవాలి ? అందువలన ఆదాన్ని స్మార్ట్ మీటరు మీ ఇంటికి బిగించకుండా అడ్డు కోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కలవరి సంఘం నాయకులు సరగడం రామనాయుడు ,నడుపూరు సన్యాసిరావు ,భాస్కర్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పూడిమడకలో భూ అక్రమాలు

### - ప్రభుత్వ భూములపై కబ్జా, అక్రమ నిర్మాణాలు!



**అచ్చుతాపురం, జూలై 29, మేజర్‌న్యూస్:** పూడిమడక గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నం. 51 నుండి 55 వరకు కలిపి 43.73 ఎకరాల ప్రభుత్వ భూములు 2014లో గెజెట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా నమోదు అయినప్పటికీ, అవి స్థానిక భూ కబ్జాదారుల హయాంలోనే ఉన్నాయి. 22(ఏ) నిషేధిత జాబితా నుంచి ఈ భూములను అనుమానాస్పదంగా తొలగించడం చర్చనీయ విషయం కాగా, అక్రమ రిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని పెంచింది.ఇటీవల సర్వే నం. 50-2లోని ఫోరంభోకు ప్రాంతంలో ఉప్పుగల్లిలపై గ్రావెల్ రోడ్డు, ఉప్పుటేరు మీదుగా కల్వర్టు నిర్మించినట్లు సమాచారం. ఈ పనులకు అవసరమైన అనుమతులు రెవెన్యూ, జలవనరుల శాఖల నుండి తీసుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. గ్రామస్తులు 13 పిర్యాదులు దాఖలు చేసిన తర్వాత అచ్యుతాపురం తహసీల్దార్ దర్యాప్తు ప్రారంభించి, త్వరలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, స్థానికులు గత రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, భూములను మళ్లీ 22(ఏ) నిషేధిత జాబితాలో చేర్చాలని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ పరిణామాలు ప్రభుత్వ భూ పరిరక్షణలో ఉన్న లోపాలు, నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తున్నాయి.

## ప్రభుత్వ ఆసుపత్రికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైర్ వితరణ.



**పాయకరావుపేట, జులై 29, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ప్రభుత్వ ఆసుపత్రి కి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాసరి నేస్తాలు మరియు జయలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో సుమారు 20,000 రూపాయల విలువగల వాటర్ ప్యూరిఫైర్ ని అందచేశారు. ఈ సందర్భంగా క్లబ్ చేస్తున్న సేవలను డాఎఎ సుభాష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సత్యన్నారాయణ,సెక్రెటరీ వాసు,కోశాధికారి ప్రదీప్,సభ్యులు కట్టమూరి నూకరాజు,దాసరి రాజ్ కుమార్,తాతాజీ,వెంకటేష్, వెంకటేశ్వర్రావు,నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి.

### గంజాయి, మద్యం, మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు..



**నర్సీపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాలలు. కళాశాలలు. గ్రామాలలో ముమ్మరంగా ప్రజలకు విద్యార్థులకు పోలీసు చక్రాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం శివపురం ఎంపీపీ స్కూల్ వద్ద పట్టణ ఎస్సై ఉమామహేశ్వరరావు మరియు ఏఎస్ఐ. శక్తి పోలీస్ సిబ్బంది కలిసి విద్యార్థిని విద్యార్థులకు మాదక దవ్యాల వలన వచ్చే నష్టాలను వివరించారు. ఈ సంధర్భముగా పోలీసులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలైన గంజాయి, మధ్యంకు మరియు ధూమపానంకు దూరంగా ఉండాలని, అదే విధంగా డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, అతి వేగంగా బండిని నడపవద్దని, యాక్సిడెంట్ లు వల్ల జరిగే అనార్ధాలు గురించి తెలియచేస్తూ. ఈవిటేజింగ్ పోక్స్. సైబర్ క్రైమ్ , క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ , కేసులు గురించి స్టూడెంట్ లకు చట్టాల పై అవగాహన కలిగిస్తూ, ఏదైనా నేరంలో స్టూడెంట్స్ అనే వారు ఉంటే, వారికి భవిష్యత్తులో కలిగే ఇబ్బందులు గురించి వివరించినారు. ప్రలోభాలకు గురై లోన్ ఆప్స్ జాబ్స్ ఫ్రాడ్స్ వంటి యాప్ లకు దూరంగా ఉండాలని వివరించారు విద్యార్థులు కు భవిష్యత్తులో ఎదగాలి మంచి ఉద్యోగాలు ఎలా పొందాలి కుటుంబ సభ్యులకు మంచి పేరు ఎలా తీసుకురావాలని అంశాలపై విద్యార్థులను ఆలోచింపజేసే సూచనలు, సలహాలు ఇచ్చారు. . కార్యక్రమంలో విద్యార్థులు పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

## యాళ్ళ వరహాలబాబు ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం



**పాయకరావుపేట, జులై 29, మేజర్‌న్యూస్:** టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాలు బాబు ఆధ్వర్యంలో పాయకరావుపేట ఇంద్ర కాలనీలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మజ్జూరి నారాయణరావు,సుంకర గణేష్,టిడిపి మండల యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,బోడపాటి శ్రీను, చిరుకూరి పేర్రాజు,వార్డ్ మెంబర్ తాటిపాక లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ దేవాలయానికి 50వేలు విరాళం -కర్రి సాయికృష్ణ




**మునగపాక, జూలై 30, మేజర్‌న్యూస్:** మండలం లో మునగపాక లో వెలసియున్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారి దేవాలయ నిర్మాణ నిమిత్తం 50 వేలు రూపాయలను కమిటీ సభ్యులు సమక్షంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మంగళవారం అందజేసారు. కర్రీ సాయికృష్ణ మాట్లాడుతూ మోదకొండమ్మ వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్ , యూనిట్ ఇన్చార్జి విల్లూరి నరసింగరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, పెంటకోట శ్రీరామమూర్తి, సూరిసెట్టి అప్పల నాయుడు మోదమాంబ కమిటీ సభ్యులు జంపా శ్రీను, బీరా శ్రీను , బీరా ఈశ్వరరావు, ఇంటి శ్రీను, బీరా నాగేశ్వరరావు, బీరా వాసు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**పద్మనాభం, జులై 29, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జోన్ 3 విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అనుమతితో బుధవారం పద్మనాభం మండలం రెడ్డిపల్లి ఫీడర్ పై డామేజ్ మరియు కొత్త స్తంభాలు వేస్తున్న పనులు చేస్తున్న కారణం చేత, బుధవారం పొట్నూరు గ్రామానికి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ ఇంజనీరు జగన్మోహన్ తెలిపారు. పొట్నూరు గ్రామానికి విద్యుత్ సరఫరా ఉండదు కావున వినియోగదారులు సహకరించగలరని తెలిపారు.

# రైతన్న ప్రయోజనాలే..వ్యవసాయ మార్కెట్ కమిటీల లక్ష్యం

## - కూటమి ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత
## - పలాస ఏఎంసీ కి మరింత వన్నె తెస్తా
## - పలాస ఏఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు



**పలాస, జూలై 29, మేజర్‌న్యూస్:** రైతన్న ప్రయోజనాలే వ్యవసాయ మార్కెట్ కమిటీ లక్ష్యం అని కూటమి ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని పలాస ఏఎంసీ కి మరింత వన్నె తెచ్చే విధంగా తాను పాటుపడతానని పలాస ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు తెలిపారు.మంగళవారం పలాస ఏఎంసి చైర్మన్ గా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు.అచ్చెన్నాయుడు,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో తాను ఏఎంసి చైర్మన్ గా ఉన్న సమయంలో మార్కెట్ యార్డును ఎంతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, అందుకు గోదాములు నిర్మాణమే నిదర్శనమన్నారు. కొన్ని కోర్టు కారణాలు వల్ల రైతు బజారు, శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయలేకపోయామని,కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు,మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సహకారంతో తాము మొదటగా రైతుబజారు నిర్మాణం చేపట్టి ప్రజలకు, రైతులకు మేలు చేకూర్చే విధంగా తమ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.అదే విధంగా జీడి రైతులు,వ్యాపారుల కోసం శీతల గిడ్డంగులు ఏడాది కాలంలోనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు.మార్కెట్ కమిటీల అభివద్ధితో పాటు,మార్కెట్ కమిటీల ద్వారా రహదార్లు నిర్మాణం కూడా చేపడతామని హామీ ఇచ్చారు. దీనికి రైతులు,వ్యాపారులు,తమ పార్టీ నాయకులు సహకరించాలని ఆయన కోరారు.ఎంతో బాధ్యత తో కూడిన ఈ పదవి తనకు రావడానికి సహకరించిన కేంద్ర,రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు అచ్చెన్నాయుడు,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జూనియర్ కళాశాలలో గణనీయంగా పెరిగిన అడ్మిషన్లు



**నరసన్నపేట, జూలై 29, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల, నరసన్నపేటలో ఈ ఏడాది అడ్మిషన్లు గణనీయంగా పెరిగాయనీ ప్రిన్సిపాల్ పవన్ మరపట్ల తెలిపారు. గత ఏడాది మొత్తం విద్యార్థుల సంఖ్య 452 కాగా, ఈ ఏడాది 513 కి చేరిందనీ పేర్కొన్నారు. మొత్తం మీద 61 మంది ఎక్కువగా చేరినట్లు పవన్ తెలిపారు. విద్యార్థుల అడ్మిషన్లు పెరిగేందుకు కృషిచేసిన సిబ్బందిని ప్రిన్సిపాల్ అభినందించారు. పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరగడం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు అందజేయడం వంటి కీలక అంశాలు విద్యార్థులు చేరేందుకు కారణాలు కాగా, మరోపక్క తల్లిదండ్రుల వద్దకు అధ్యాపకులు వెళ్లి అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించడం కూడా సానుకూల ఫలితాలు ఇచ్చిందన్నారు. మరోవైపు ఎఫ్ఏసీ విధానాలకు స్వస్తి పలికి రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ ను నియమించడం, సైన్స్ విద్యార్థులకు ఎంసెట్ నీట్ మొదలగు పోటీ పరీక్షల మెటీరియల్ పంపిణీ చేయడం, ఖాళీగా ఉన్న పోస్టుల స్థానాల్లో అతిథి అధ్యాపకులను భర్తీ చేయడం వంటి చర్యలు అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు దోహదం చేశాయని పవన్ తెలిపారు. నరసన్నపేట కళాశాల విద్యార్థులు ఏడుగురు ఏపీఆర్డీసీ నాగార్జున సాగర్ కు, కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలకు ఎంపిక కావడం, ఏపీఎంసెట్ లో ఉత్తమ ఫలితాలు సాధించడం తమ కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చాయనీ వెల్లడించారు. కళాశాలలో విశాలమైన లైబ్రరీ, లేబోరేటరీలు, ఆటస్థలం వంటి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. కళాశాలలో నాలుగు జనరల్ కోర్సులు, మూడు వృత్తి విద్యా కోర్సులు అందుబాటులో ఉన్నాయనీ, ఈనెల 31వ తేదీ వరకు పదో తరగతి పాసైన విద్యార్థులెవరైనా కళాశాలలో ప్రవేశం పొందవచ్చు అని పవన్ కోరారు.

# ఇసుక అక్రమ త్రవ్వకాలను అడ్డుకొన్న వసప రైతులు



**కొత్తూరు, జులై 29, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం వసప వద్ద వంశధార నది లో ఇసుక త్రవ్వకాలను వసప గ్రామస్తులు, రైతులు వాహనాలను అడ్డుకొన్నారు.నది నుండి వస్తున్న ఇసుక వాహనాల ఎదుట రైతులు బైటాయించి ధర్నాతో అడ్డుకొన్నారు.రైతులు పొలాలకు వెళ్లే త్రోవ గుండా ఇసుక వాహనాలు రాకపోకలు సాగిస్తుండడం తో తమపొలాలకు ఎరువులు , వ్యవసాయ పనిముట్లు తీసుకొని వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు వెల్లడించారు.పొలాలకు ట్రాక్టర్లు కూడ వెళ్లే పరిస్థితి లేదని , తమ భూముల్లో ఉన్న చెట్లు దౌర్జన్యం గా నరకివేసి రోడ్లు వేశారని రైతులు తెలిపారు. ఇసుక అక్రమ త్రవ్వకాలతో వంశధార నదీ ప్రవాహం దిశ మారే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక లారీల తో గ్రామస్తులు ప్రాణాలకే ప్రమాదం ఉందని ఆందోళన కారులు అన్నారు. ఇసుక లారీలు ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు, గ్రామస్తులు హెచ్చరించారు.

# అత్యవసర పరిస్థితుల్లో అండగా శక్తి టీం




**ఆమదాలవలస, జూలై 29, మేజర్‌న్యూస్:** మహిళలు, బాలికలు అత్యవసర సమయాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శక్తి టీం అండగా ఉంటుందని శక్తి టీం ఎస్ఐ జి.వాసుదేవరావు అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు శక్తి టీమ్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం పరిధి చింతాడ గ్రామం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో తమని తాము ఎలా రక్షించుకోవాలో,ఏ ఫోన్ నెంబర్ల ద్వారా సమాచారం అందించవచ్చు అన్న విషయాలపై అవగాహన కల్పించారు. బాలికలు, మహిళలకు పోక్సో యాక్ట్ ఎలా ఉపయోగపడుతుంది అనే విషయాలను అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో 100,112,1091, 1930 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందిస్తే వెంటనే పోలీసులు రక్షణ కల్పిస్తారన్నారు. తప్పిపోయిన వారిని గుర్తింపు చేపట్టేందుకు సకాలంలో పోలీసులకు సమాచారం అందించినట్లయితే తప్పిపోయిన వారిని పట్టుకునేందుకు అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చేయడం నేరమని అటువంటి వివాహాలు జరిగినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందిస్తే పోలీసులు బాల్యవివాహాలను నిలుపుదల చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా అనేక విషయాలను కూలంకుషంగా విద్యార్థులకు శక్తి టీమ్ సభ్యులు వివరించడంతోపాటు కరాటే క్లాస్ బాలికలతో చేయించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించే పనిలో భాగంగా డ్రోన్ కెమెరాలతోనూ పరిసరాలను నిఘా పెంచారు. ఈ అవగాహన కార్యక్రమంలో శక్తి టీం ఏ ఎస్ ఐ డి.రమణమూర్తి కానిస్టేబుల్ జి మోహనరావు మహిళా కానిస్టేబుల్ ఉషారాణి లక్ష్మి తో పాటుగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ టి బి ఎల్ థియేటర్‌పై అధికారుల ఆకస్మిక తనిఖీ

### - అక్రమ వసూళ్లపై చర్యలు ప్రారంభం




**అచ్చుతాపురం, జులై 29, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, అచ్చుతాపురం తహసీల్దార్ గారి నేతృత్వంలో స్థానికంగా ఉన్న బాలాజీ సినీ విలేజ్ ఎస్ టి బి ఎల్ థియేటర్ పై మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఈ థియేటర్‌లో వివిధ పేర్లతో అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో అధికారులు రంగంలోకి దిగారు.తనిఖీ సందర్భంగా థియేటర్ పరిధిలో బైక్‌లు, కార్లు, ఆటోలు పార్క్ చేసినందుకు అధిక ధరలుగా పార్కింగ్ ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేగాక, స్వీట్ కార్న్‌ను రూ.40కి, ఫ్రెంచ్ ఫ్రైస్‌ను రూ.50కి, కూల్ డ్రింక్‌ను రూ.100కి విక్రయిస్తున్నారు. అక్కడే అందిస్తున్న లూజ్ టీని కూడా అంతా ఉన్న గ్లాస్‌లో వేసి రూ.50కి విక్రయించడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది.ఈ విషయాలన్నీ అధికారులకు వివరించగా, వారు బాధితుడిగా స్టేట్మెంట్‌ను రికార్డ్ చేశారు. తహసీల్దార్ గారు వెంటనే స్పందించి తగిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు భారం వేసే విధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ ఘటన అచ్చుతాపురంలో కలకలం రేపింది. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన బాధ్యతగల పౌరుడి ప్రయత్నం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తోంది. ఇకనైనా వినియోగదారుల హక్కులను కాపాడే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అధికారులు,టిడిపి నాయకులు సమక్షంలో పాటి కాలువ పూడికతీత



**పాయకరావుపేట, జులై 29, మేజర్‌న్యూస్:** అధికారులు,టిడిపి నాయకులు సమక్షంలో గోపాలపట్నం గ్రామంలో పాటి కాలువలో పూడికలు తీయించారు.పనులు చేస్తుండగా ఒక వ్యక్తి అడ్డు తగిలారంటూ రైతులు తహసిల్దార్, ఇరిగేషన్, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో తహసిల్దార్ మహేశ్వరరావు సర్వే చేయించి,హద్దులు నిర్ణయించగా,ఇరిగేషన్ ఏ ఈ వినయ్ కాలువలో పూడిక తీయించారు. కాలువ గట్లు,ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుంటే చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ మహేశ్వరరావు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, ఎంపీటీసీ కలిదిండి సతీష్ రాజు, శ్రీరాంపురం పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, కాలువ సంఘం చైర్మన్ గణపర్తి చంద్ర నరసింహారావు, గణపర్తి రాజబాబు, చంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించిన యాళ్ళ వరహాలు బాబు



**పాయకరావుపేట, జులై 29, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ఇంద్ర కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు పరిశీలించారు.నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మజ్జూరి నారాయణరావు,టిడిపి మండల యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి నాగు, బోడపాటి శ్రీను,చిరుకూరి పేర్రాజు,వార్డ్ మెంబర్ తాటిపాక లోవరాజు,సలికే రమణ,కుంచె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రామగిరిలో సుపరిపాలనలో తొలి అడుగు

**మునగపాక, జులై 29, మేజర్‌న్యూస్:** జాతీయ టిడిపి పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుఆదేశాలమేరకుఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మునగపాక మండలం రామగిరి గ్రామపంచాయతీ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు ప్రతి ఇంటికి నాయకులు గ్రామ కార్యకర్తలు వెళ్లి ప్రభుత్వ పథకాలపై వివరించితూ జరుగుతున్నది. మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారిమంజు, ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, మరికొన్ని రోజుల్లో మిగతా పథకాలు పూర్తిగా అమలు కాబోతున్నాయని అన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ కాండ్రేగుల శంకర్రావుఅధ్యక్షతన మండల ఐటీడీపీ అధ్యక్షులు పెంటకోట శ్రీరామ మూర్తి, అప్పారావ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లా రమేష్, ఎదురు రాము, గవ్వ శివ, బంధం రఘురాం, కొప్పుని సురేష్ పళ్ళ దేవుళ్ళు ధూళి అప్పారావు ఉప్పుని సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మాకు న్యాయం చేయండి అంటూ ఏడు రోజులుగా దళిత రైతులు నిరాహార దీక్షలు

### రైతులకు న్యాయం చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

### ఎఐ బిఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బి. పరంజ్యోతి



**నర్సీపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద మాకవరపాలెం మండలం జి. కోడూరు,సుభద్రయ్యపాలెం గ్రామల దళిత రైతులు, రాళ్ల క్వారీని రద్దు చేయాలనీ చేస్తున్న నిరాహార దిక్ష నేటికీ ఏడువ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా మంగళవారం ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ బి. పరంజ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై, నిరాహారదిక్షకు మద్దతు తెలిపారు. జీ .కోడూరు లో ఉన్న రాతి క్వారీ ని పరిశీలించి రైతులతో మాట్లాడారు .ఈ సందర్బంగా అయన అయన మాట్లాడుతూ గత వారం రోజులుగా ఆందోళనలు, నిరసనలు మరియు నిరాహార దిక్షలు చేస్తున్న అధికారులు నాయకులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరు అదే క్వారీని రద్దు చేయాలని పలు ఆందోళనలు చేపట్టి, క్వారీ రద్దు చేయించారు. ఇప్పుడు మీరు అధికారులకు రాగా మళ్లీ కొత్తవారికి క్వారీ లీజుకు ఇవ్వడం దారుణం అన్నారు. మీకు ఓట్లు వేసి గెలిపించిన బహుజన వర్గాలకు వారి భూములకు అన్యాయం జరుగుతుంటే కనీసం స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. అలాగే అక్రమ మైనింగ్ లకు ఈ కూటమి ప్రభుత్వం కొమ్ముకాసి, దళిత గిరిజన రైతులను అన్యాయం చేస్తుందన్నారు. ఈ క్వారీని రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాగే ఏఐబిఎస్పి రాష్ట్ర మహిళ సంఘం అధ్యక్షురాలు హేమేశ్వరి మాట్లాడుతూ అక్రమ మైనింగ్లు చేపట్టి, క్వారీని ఆనుకొని ఉన్న భూమి గల రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు . రాళ్ల క్వారీ వలన ఎప్పుడు ఏ బాంబులు పేలుస్తారోనని భయంతో అక్కడ వ్యవసాయం చేస్తున్నామన్నారు. క్వారీని రద్దు చేసేంతవరకు పోరాటం చేస్తామని సందర్భంగా ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో ఐ బి ఎస్ పి రాష్ట్ర మహిళ కన్వీనర్ లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి బహుజన బొట్టా నాగరాజు, జిల్లా మహిళా సంఘం ఎన్.తులసి, కాంగ్రెస్ నాయకులు బొంతు రమణ, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఈరెల్లి చిరంజీవి, కన్వీనర్ కొల్లు గంగాధర్, సూరిబాబు, అప్పారావు, పెంటయ్య, మారేసు, దేముడు, లోవరాజు, వంశీ,శివ, నాగేశ్వరావు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంటకు రైవాడ నీరు విడుదల

### - కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేసిన మాడుగుల, చోడవరం ఎమ్మెల్యేలు

### - హర్షం వ్యక్తం చేసిన ఆయకట్టు రైతులు



**దేవరాపల్లి, జులై 29, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ పంటకు రైవాడ జలాశయం నుంచి సాగునీటిని మాడుగుల, చోడవరం ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, కె ఎస్ ఎస్ ఎన్ రాజు మంగళవారం ఉదయం విడుదల చేశారు. జలాశయం ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు ఆధ్వర్యంలో ముందుగా ఇరువురు ఎమ్మెల్యేలు చేతుల మీదుగా జలహారతి ఇచ్చిన తర్వాత కుడి, ఎడమ కాలువల ద్వారా 150 క్యూసెక్కుల నీటిని దిగువ ఆయకట్టు భూములకు విడుదల చేశారు. ఈ రెండు కాలువలు నుంచి దేవరాపల్లి, కె. కోటపాడు, చోడవరం సహా 15,344 ఎకరాలకు సాగునీరు సరఫరా అవుతుంది. ప్రస్తుతం జలాశయం నీటిమట్టం 111.08 మీటర్ల వద్ద నమోదు అయింది. సకాలంలో ఖరీఫ్ కు సాగునీటిని విడుదల చేయడం పట్ల ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. త్వరలో రైవాడ నీరు రైతులకు అంకితం . పోలవరం నుంచి విశాఖకు తాగునీరు వచ్చిన వెంటనే రైవాడ నీరు రైతులకు పూర్తిగా అంకితం చేస్తామని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. రైవాడ నీరు విడుదల చేసిన అనంతరం జలాశయం దిగువన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మక కట్టడం గా నిలిచిన రైవాడ జలాశయం అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. 6వేల అదనపు ఆయకట్టు భూములకు త్వరలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణాల వల్ల ఈ ప్రాంత గిరిజనులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. దీనిపై ముఖ్యమంత్రి లేఖ రాశానని అందుకు చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ ఈ ప్రాజెక్టులను నిలుపుదల చేసేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. రైవాడ జలాశయం పరిధిలో ఉన్న సాగునీటి సంఘాలకు కాలువల అభివృద్ధి కోసం ఒక్కొక్కరికి 10 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేస్తామన్నారు.

# రాజీ మార్గమే - రాజమార్గం

**- లోక్ అదాలత్‌లో కేసులు రాజీ అయ్యేలా చూడాలి**

**- జూనియర్ సివిల్ జడ్జి మాధురి**



**పలాస, జూలై 29, మేజర్‌న్యూస్:** రాజీ మార్గమే రాజ మార్గం అని, సెప్టెంబర్ 13 వ తేదీన జరగబోయే లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా చూడాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి యు.మాధురి కోరారు.రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆదేశాలమేరకు సెప్టెంబర్ 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవ సంఘం అధ్యక్షులు మరియు జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి తెలిపారు. మంగళవారం పలాస కోర్టులో 13వ తేదీన జరగబోయే లోకదాలత్ గురించి న్యాయవాదులు కాశీబుగ్గ,వజ్రపుకొత్తూరు పోలీస్ సిబ్బంది,ఎక్సైజ్ సిబ్బంది మరియు చిట్ ఫండ్ కంపెనీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యో విధంగా చూడాలని కక్షిదారులు అందరికీ ముందుగానే ఈ విషయంపై అవగాహన కల్పించాలని కోరారు. రాజీమార్గమే రాజమార్గమని అన్నారు.రాజీ పడ్డ సివిల్ మరియు క్రిమినల్ కేసులను ముందుగానే తెలియజేయడం వల్ల ఫ్రీ లోక్ అదాలత్ ద్వారా కేసులు సిద్ధం చేసి రాజీ చేస్తామని జూనియర్ సివిల్ జడ్జి కు తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు బి.కె.ఆర్ పట్నాయక్,జాయింట్ సెక్రెటరీ జీఎం ఎస్ అనిల్ రాజు,ఏజీపీ పిండి వెంకటరావు,సీనియర్ న్యాయవాదులు ఎల్ చంద్రశేఖర రావు,కె.రజనీ కుమార్, వి.రవికుమార్,జి ప్రభాకర్ రావు,కె.లోకేశ్వర, శ్యామ్ సుందర్ రావు,ఎర్రన్న, చిట్టిబాబు, రామకృష్ణ, గణపతి రావు, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, ధర్మారావు, సూపరింటెండెంట్ కె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మూడు లక్షలతో జర్నలిస్టుల కాలనీ సీసీ రోడ్డు..



**నరసన్నపేట, జూలై 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ జర్నలిస్ట్ కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులు మూడు లక్షల రూపాయలతో మంగళవారం సి సి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను ఉప సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు ఇతర పెద్దలు పూజలు చేసి ప్రారంభించారు. పూర్తి శిథిలావస్థకు చేరుకున్న రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడంపై స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్ట్ కాలనీ ప్రాంతంలోని స్థానిక ఎస్సీ బాలికలు వసతి గృహం వద్ద మురుగుకాలువ నీరు నిలవడం వల్ల దుర్వాసన వ్యాప్తి చెందుతుందని, విద్యార్థులు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు నిర్వహించినా మళ్లీ సమస్య పునరావృతం అవుతుందని, గ్రామపంచాయతీ పెద్దలు డ్రైనేజ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సిమెంట్ రహదారి పనుల ప్రారంభంలో టీడీపీ నాయకులు గొద్దు చిట్టిబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, నేతింటి విశ్వేశ్వరరావు, ఊన్న వెంకటేశ్వరరావు, బలివాడ చిట్టీ పంతులు, పుచ్చల కల్పనాప్రసాద్, పీశకృష్ణ, కింజరాపు చిన్నవాడు, గోందు సత్యం, సదాశివుని క్రిష్ణ. కాంట్రాక్టర్ నేతింటి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్గా రమణ సాహూ...



**నరసన్నపేట, జూలై 29, మేజర్‌న్యూస్:** లైన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ గా రమణ సాహు నియమింపబడ్డారు. 2025/26 సంవత్సరాలకు జోన్ చైర్మన్ గా డిస్ట్రిక్ట్ 316 గవర్నర్ డి. సూర్య ప్రకాష్ నియామక పత్రం అందించినట్లు రమణ సాహూ తెలియజేశారు. నరసన్నపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఇంతవరకు సేవలందించానని, తనకు అప్పగించిన జోన్ చైర్మన్ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన అన్నారు. జోన్ చైర్మన్ గా శ్రీకాకుళం, నరసన్నపేట, ఆముదాలవలస , పొందూరు , టెక్కలి, లైన్స్ క్లబ్ ల పనితీరు బాధ్యతలను అప్పగించినట్లు ఆయన తెలియజేశారు. తన పరిధిలోని లైన్స్ క్లబ్ అభివృద్ధికి బాధ్యతగా పని చేస్తానన్నారు. నరసన్నపేట నూతన లైన్స్ క్లబ్ కార్యవర్గానికి ప్రత్యేక అభినందన తెలియజేశారు. రమణ సాహూ జోనల్ చైర్మన్గా నియమింపబడిన పట్ల స్థానిక లైన్స్ క్లబ్ ప్రతినిధులు కార్యవర్గ సభ్యులు రమణ సాహకు అభినందించారు..

## రైతులకు ఎరువుల కష్టాలు తీర్చండి

**ప్రభుత్వానికి చింతాడ రవికుమార్ డిమాండ్**



**ఆమదాలవలస, జూలై 29, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గంలో రైతులకు ఎరువుల కష్టాలను తీర్చాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చింతాడ రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమదాలవలస పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రైతులు ఒక కట్ట యూరియా కోసం గంటల తరబడి పనులు మానుకొని అధికారులు, రైతు సేవా కేంద్రాలు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. గ్రామాలకు వస్తున్న ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్నాయని, టీడీపీ నాయకులు ఎరువులను తమ ఇళ్ల వద్ద దాచుకొని బయట అమ్ముకుంటున్నారని విమర్శించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి రైతుల కష్టాలు తీర్చాలని కోరారు. నియోజకవర్గంలో సాగుచేస్తున్న 53,000 ఎకరాల సాగు విస్తీర్ణానికి గాను 2850 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రభుత్వం కేవలం 1600 మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసిందన్నారు. ఇంకా పొందూరు మండలంలో దాదాపు 4000 ఎకరాల్లో సాగు చేస్తున్న మొక్క జొన్న పంటకు వీటికి అధనంగా 600 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, వైసీపీ నాయకులు సాకేటి శ్రీనివాసరావు, అన్నపు కృష్ణ, ధనుజయరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకింగ్ రంగంలో వినియోగదారులను ఆకర్షించు కోవడం ఎలా

## ఐతమ్‌లో పూర్వవిద్యార్థి చాణిక్య కశ్యప్ప అవగాహన



**టెక్కలి, జూలై 29, మేజర్‌న్యూస్:** స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల లో మంగళ వారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల పూర్వ విద్యార్ది చాణిక్య కసప. ప్రస్తుత ఇంజనీరింగ్ మరియు ఎమ్ బి ఎ. విద్యార్థులతో సమావేశమై . బ్యాంకింగ్ రంగంలో మార్పులు, అభివృద్ధి మరియు సాఫ్ట్ వేర్ రంగాలలో స్థిర పడడం వంటి అంశాలపై ప్రసంగిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ఎస్ శ్రీనివాసరావు, అసోసియేట్ డీన్ అల్యూమిన్ రిలేషన్ డాక్టర్ డి యుగంధర్, కోఆర్డినేటర్ సాలీన పూజ, రామ్మోహన్ రావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్. "కశ్యప్ప" ను మెమెంటో అందజేశారు.

## నాలుగు మండలాల నూతన కమిటీల జాబితా విడుదల



**దేవరాపల్లి, జూలై 29, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గంలో నాలుగు మండలాల నూతన పార్టీ కమిటీలను మంగళవారం రైవాడ జలాశయం అతిథి గృహం వద్ద విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వై.యేసుదాసు నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్ ఇన్చార్జులు, కో-కన్వీనర్ల పేర్లను ప్రకటించారు.ఈ సందర్భంగా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ..పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులకు నిశ్చయంగా న్యాయం చేస్తామన్నారు. నియోజకవర్గ స్థాయిలో రాష్ట్ర కమిటీలో ఒకరికి అవకాశం కల్పిస్తామన్నారు. జిల్లా స్థాయిలోనూ, మెరుగైన సేవలందిస్తున్న నాయకులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రతి మండల కమిటీలో ఆరుగురు సభ్యులు ఉండేలా ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో ఇద్దరు మహిళలు, ఒకరు ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి చెందినవారిగా నిబంధనల ప్రకారం ఎంపిక చేసినట్లు వివరించారు. కె.కోటపాడు మండల పార్టీ అధ్యక్షుడిగా రొంగల మహేష్, కార్యదర్శిగా జురెడ్డి రాము, క్లస్టర్ ఇన్‌ఛార్జిగా కన్నూరు సూర్యనారాయణ, కో-క్లస్టర్ ఇన్‌ఛార్జిగా కొట్యాడ నారాయణరావు, మరో క్లస్టర్‌కి వెలగల పైడం నాయుడు, బోజంకి మహేశ్వరి నియమితులయ్యారు. చీడికాడ మండల పార్టీ అధ్యక్షుడిగా పోతల చిన్నం నాయుడు, కార్యదర్శిగా పంచాడ దాలినాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌గా జాజిమొగ్గల గణేష్, ఆయనకు సహాయంగా నానాజీ కో-క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించనున్నారు. మరో క్లస్టర్‌కి పైల ముత్యాల నాయుడు ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. కో-ఇన్‌ఛార్జ్ స్థానానికి ఇంకా నియామకం జరగాల్సి ఉంది. మాడుగుల మండల పార్టీ అధ్యక్ష పదవికి నందరాపు సంయాసి రావు ఎంపికయ్యారు. పుప్పల రమేష్ కార్యదర్శిగా, క్లస్టర్-1 కు మజ్జి లక్ష్మణరావు ఇన్‌ఛార్జ్‌గా, కో-ఇన్‌ఛార్జ్‌గా బీసెట్టి విజయలక్ష్మి ,క్లస్టర్-3కు వడ్డి రాజ్ కుమార్ నియమితులయ్యారు. మిగతా క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు త్వరలో ఖరారు చేయనున్నారు. దేవరాపల్లి మండల పార్టీ అధ్యక్షుడిగా పెద్దాడ వెంకటరమణ, కార్యదర్శిగా దొగ్గ దేముడునాయుడు, క్లస్టర్-6 కు చామంతుల వెంకన్నదొర ఇన్‌ఛార్జ్‌గా ఎంపిక కాగా, కో-కన్వీనర్‌గా మొల్లి కృష్ణమూర్తి నియమితులయ్యారు.

## వేములపూడి వైసీపీ నాయకుడు
# గుడివాడ లోవరాజు అరెస్ట్



**నర్సీపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు గుడివాడ లోవరాజు ను అరెస్టు చేసినట్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం తేదీ 19.07.2025న శ్రీరామ్ ఫైనాన్స్ %-% నర్సీపట్నం బ్రాంచ్ మేనేజర్ బిల్లా జగదీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, గుడివాడ లోవరాజు తండ్రి అర్జున్, వేములపూడి గ్రామం, నర్సీపట్నం మండలానికి చెందిన వ్యక్తి, మరి కొంత మంది వ్యక్తులతో కలిసి జూన్%-%2025లో రూ.1.25 కోట్లు విలువ గల హైడ్రాలిక్ ప్రోక్లైన్ మెషిన్‌ను లోన్-కమ్-హైపోథికేషన్ విధానంలో ఫైనాన్స్ ద్వారా తీసుకున్నారు. అయితే, హైపోథికేషన్ నిబంధనలను ఉల్లంఘించి, అక్రమంగా ఎక్కువ మొత్తం లభించాలనే దురుద్దేశంతో, సంబంధిత హైడ్రాలిక్ ప్రోక్లైన్ మెషిన్‌ను వేర్వేరు సంస్థల ద్వారా హైదరాబాదు నుండి ముంబయి పోర్టు మీదుగా విదేశాలకు తరలించారు అని పోలీస్ ఎంక్వయిరీ లో తేలిందని అన్నారు. ఈ ఘటనపై నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్లో సంబంధిత నేర సెక్షన్ల కింద కేసు నమోదు చేయబడింది అని. దర్యాప్తు సందర్భంగా సేకరించిన ఆధారాల ఆధారంగా నిందితుడు చేసిన నేరం రుజువైన కారణంగా, తేదీ 29.07.2025న మంగళవారం లోవరాజును అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం గౌరవనీయ %ూజీఖీజవీ%. ఏ జె ఎఫ్ సీఎం కోర్టులో హాజరుపరచడమైనది అని. తదుపరి గౌరవ కోర్ట్ వారు ఉత్తర్వాలు పాటించడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు.

## పంచాయతీలో డ్రైనేజ్ అవ్యవస్థ కోణం పాలెం నరకయాతన



**అచ్చుతాపురం, జూలై 29, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం పంచాయతీ పరిధిలోని కోణం పాలెం గ్రామం డ్రైనేజ్ సమస్యలతో అట్టుడుకుతోంది. గ్రామంలోని మురుగు నీరు వెళ్లే సరైన మార్గాలు లేకపోవడంతో స్థానికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు నీరు అపార్ట్‌మెంట్ చుట్టూ నిల్వవుతున్న దృష్ట్యా దుర్వాసన, దోమల ప్రభావం పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతోంది.ఆందోళనకరంగా మారిన మరో అంశం ఏమిటంటే %-% పక్కనే ఉన్న మురుగు కాలువలను రాత్రిపూట మూసివేశారు. దీని వల్ల మిగిలిన నీరు కూడా వెళ్లకుండా నిలిచిపోతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇలా కాలువలను కప్పేయడం ప్రభుత్వ నిబంధనలకు స్పష్టంగా విరుద్ధం. "ఇది మాకు రోజు రోజుకీ నరకయాతనగా మారుతోంది. చిన్నారులు జ్వరాల బారిన పడుతున్నారు. అనేకసార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు," అంటూ కోణం పాలెం అపార్ట్‌మెంట్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల డిమాండ్లు: మూసివేసిన డ్రైనేజీ కాలువలను తవ్వి పునరుద్ధరించాలి. అపార్ట్‌మెంట్‌లకు ప్రత్యేక మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటు చేయాలి. పరిసరాలను శుభ్రపరిచి, నిర్వహణ క్రమబద్ధంగా ఉండేలా చూడాలి. ఇప్పుడు పంచాయతీ అధికారులు, రెవెన్యూ శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో తక్షణమే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలి. లేకపోతే ప్రజలు ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి



**దుంబ్రిగుడ, జూలై 29, మేజర్‌న్యూస్:** విద్యార్థులు హైస్కూల్ దశ నుంచే భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అరకు సీఐ హిమగిరి అన్నారు. మండలంలోని మారుమూల నందివలస ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కార్యక్రమంలో భాగంగా పోక్సో, బాల్య వివాహాల నిషేద చట్టం, గంజాయి, మాదకద్రవ్యాల వ్యతిరేకతపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న అసమానతలపై సామాజిక స్పృహతో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఆరోగ్యవంతులుగా ఉండి విద్య దశను అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని సరోమా, వార్డెన్ కళావతి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకయ్య నాయుడుకి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తన కుమార్డు వివాహ ఆహ్వాన పత్రిక



**భీమునిపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్:** భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి మాజీ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమారుడు శివనందీష్ వివాహానికి ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేశారు. అవంతి శ్రీనివాసరావుతో పాటు అవంతి విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## నర్సింగ్ వృత్తి దైవంతో సమానం: స్పీకర్ అయ్యన్న
### నర్సింగ్ విద్యార్థినులకు టోపీలను ధరింపజేసిన స్పీకర్ సతీమణి పద్మావతి






**నర్సీపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గ ధర్మసాగరం, నర్సీపట్నంలోని మదర్ నర్సింగ్ సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం నాడు 22వ బ్యాచ్ మదర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ మరియు 7వ బ్యాచ్ మదర్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థుల జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, మదర్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్‌పర్సన్ చింతకాయల పద్మావతి అధ్యక్షుడు డా. ఎం. దలయ్య నాయుడు (ఎంబీబీఎస్) హాజరయ్యారు. మొదటి సంవత్సరం బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేపించారు. అనంతరం కౌన్సిలర్ పద్మావతి గారు, డాక్టర్ ఇందిరా దేవి గారు విద్యార్థినులకు నర్సింగ్ టోపీలను ధరింపజేసి నర్సింగ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, "నర్సీపట్నాన్ని విద్యా హబ్‌గా అభివృద్ధి చేయడం లక్ష్యంగా డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ మరియు నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. ల్యాంప్ లైటెనింగ్ సెర్మనీ ఒక నర్సింగ్ విద్యార్థి జీవితంలో పవిత్రమైన ప్రారంభం. దీపం వెలిగించడమంటే మానవ సేవ అనే మార్గంలో వెలుగు పంచడం. నర్సింగ్ వృత్తి కేవలం ఉద్యోగం కాదు, అది త్యాగ మార్గం, ఆత్మసంతృప్తికి దారి తీసే పయనం." అని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో విజయవాడలో బసవతారక క్యాన్సర్ హాస్పిటల్, విశాఖపట్నంలో ఏఐజి హాస్పిటల్ ప్రారంభం కాబోతున్నాయని, వీటితో మీరు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా ఉద్యోగావకాశాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎన్.ఏ.వి.ఎస్.కె. రవికుమార్ గారు (ఎంబీబీఎస్, ఎం.డి %-% జనరల్ మెడిసిన్), విశ్రాంత ప్రొఫెసర్, మాస్టర్ యోగా ట్రైనర్, ఏఎంసీ, విశాఖపట్నం డా. ఎం. ఇందిరా దేవి గారు (ఎంబీబీఎస్., డి.జి.ఓ), డైరెక్టర్, శ్రీ సాయి నర్సింగ్ హెూం మదర్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్లు వి.వి. రామూర్తి నాయుడు, జె.వి. రాజ్ కుమార్, లాలం భరత్ తదితరులు పాల్గొన్నారు. జడ్పీటీసీ రమణమ్మ గారు, మదర్ కాలేజ్ కార్యదర్శి %ఒ% అకడమిక్ డైరెక్టర్ డా. ఎం.వి. రమణ (ఎం.ఎస్ %-% ఆఫ్తాల్మాలజీ), ప్రిన్సిపాల్ కె. చైతన్య (ఎంఎస్సీ నర్సింగ్), వైస్ ప్రిన్సిపాల్ ఆర్. అరుణ కుమారి (ఎంఎస్సీ నర్సింగ్, పీహెచ్.డి) విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు వేములవలసలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆనందపురం, జూలై 29, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వేములవలస గ్రామపంచాయతీ శ్రీకృష్ణుడి గుడి వద్ద బుధవారం ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని వేములవలస మాజీ సర్పంచ్ కోరాడ అప్పలస్వామి నాయుడు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధురవాడ నియోగ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం శర్మ సంబంధిత వైద్య శిబిరాలు నిర్వహించబడతాయని అలాగే అవసరమైన వారికి ఆపరేషన్ నిమిత్తం ఉచితంగా చేపడుతుందని ఉచితంగా మందులు అందిస్తారని గ్రామ ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాజ్యలక్ష్మి ఒక ప్రేమ మూర్తి...



**జలుమూరు, జూలై 29, మేజర్‌న్యూస్:** జలుమూరు పీహెచ్సీలో పీ.హెచ్.ఎన్ గా పదవీ విరమణ పొందుతున్న చిలకూరు రాజ్యలక్ష్మి సన్మాన సభలో మంగళవారం ఘనముగా ఆమెను దుస్సాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వైద్యాధికారిని జి సుజాత నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్న రాజ్యలక్ష్మి ఒక ప్రేమ మూర్తి అని, ద్వేషము అనేది ఆమెలో లేదని కొనియాడారు. 37 సంవత్సరములు పాటు తన విధి నిర్వహణలో అంకితభావంతో ప్రజలు మన్ననలు పొందినట్లు పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు తాడేల శ్రీకాంత్, గురునాథరావు, సుజాత, ప్రసన్నలక్ష్మి, సంధ్య, హేమలత, హెచ్ఎస్ సోమేశ్వరరావు, చిన్నారావు, ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడాదిలో ప్రజా సంతృప్తికర సంక్షేమ పాలన...

**: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, జూలై 29, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెట్టింపు స్థాయిలో ప్రజా సంతృప్తికర సంక్షేమ పాలన అందించారని, ఇక మీదట కూడా మరింత రెట్టింపుగా సంక్షేమ పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు.మంగళవారం సాయంత్రం పోలాకి మండలం దీర్ఘాశి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ,రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని తెలిపారు.ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు.జగన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోయినా కూడా రీకాల్ చంద్రబాబు కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటన్నారు. వైకాపా ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయిందని ఎద్దేవా చేశారు. ఐదేళ్లు దందాలు, అరాచకాలు, మోసాలు, ఆక్రమణలతో ప్రభుత్వ సమయాన్ని వృథా చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్ రెడ్డి ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా వారి ప్రయత్నాలు ఫలించవన్నారు. కూటమిని ఆదరించినందుకు ఏడాది పాలనలోనే ప్రజలకు మంచి చేశామన్నారు. రాష్ట్రంలో కూటమి పాలనలో, చంద్రబాబు నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , పోలాకి పిఏసిఎస్ చైర్మన్ ఖైరి భాస్కరరావు , సూరపు నారాయణదాసు , కిల్లి వేణుగోపాలస్వామి ,చిట్టి సింహాచలం , ప్రగడ ఆనందరావు , తాడేల మల్లేశ్వరరావు, పంగ శ్రీనివాసరావు ,మాజీ సర్పంచ్ పల్లి సూరిబాబు , మాజీ ఎంపిటీసీ మెండ శ్రీనివాసరావు , బోర వెంకట్రావు తర్ర లక్ష్మీనారాయణ ,మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు లక్షలతో జర్నలిస్టుల కాలనీ సీసీ రోడ్డు..



**నరసన్నపేట, జూలై 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ జర్నలిస్ట్ కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులు మూడు లక్షల రూపాయలతో మంగళవారం సి సి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను ఉప సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు ఇతర పెద్దలు పూజలు చేసి ప్రారంభించారు. పూర్తి శిథిలావస్థకు చేరుకున్న రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడంపై స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్ట్ కాలనీ ప్రాంతంలోని స్థానిక ఎస్సీ బాలికలు వసతి గృహం వద్ద మురుగుకాలువ నీరు నిలవడం వల్ల దుర్వాసన వ్యాప్తి చెందుతుందని, విద్యార్థులు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు నిర్వహించినా మళ్లీ సమస్య పునరావృతం అవుతుందని, గ్రామపంచాయతీ పెద్దలు డ్రైనేజ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సిమెంట్ రహదారి పనుల ప్రారంభంలో టీడీపీ నాయకులు గొద్దు చిట్టిబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, నేతింటి విశ్వేశ్వరరావు, ఊన్న వెంకటేశ్వరరావు, బలివాడ చిట్టి పంతులు, పుచ్చల కల్యానప్రసాద్, పీశకృష్ణ, కింజరాపు చిన్నవాడు, గొందు సత్యం, సదాశివుని క్రిష్ణ. కాంట్రాక్టర్ నేతింటి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే "మాకు ముఖ్యం"

**- శాసనసభ్యులు గొండు. శంకర్**



**శ్రీకాకుళం టౌన్, జూలై 29, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యమని శాసనసభ్యులు గొండు. శంకర్ మంగళవారం అన్నారు. సుపరిపాలన తొలిఅడుగులో భాగముగా స్థానిక ఏపీహెచ్బి, కంపోస్టు కోలనీలో పర్యటించి ఏడాదిపాలనను వివరిస్తూ, అన్ని పథకాలూ అందరికీ అందాలనే ముఖ్య ఉద్దేశ్యమని, ప్రతీపేదవానికీ పక్కా ఇల్లు అందిస్తామని, ఏ సమస్యలున్నా మాకు సమాచారమందించాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్ర బాబు నాయుడు, బావితరనేత నారా. లోకేష్ బాబు, ఉపముఖ్యమంత్రి కొణిదెల. పవన్ కళ్యాణ్ లు, కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారన్నారు. యువ కెరటం కేంద్ర మంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు. అచ్చెన్నాయుడు రాష్ట్రాభివృద్దిలో భాగమౌతున్నారని, శ్రీకాకుళం సుందరంగా తీర్చిదిద్దటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రజల సమస్యలను, వీలైనంతవరకు శాశ్వత పరిష్కారమందిస్తామని హామీనిచ్చారు.

## ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ...



**నరసన్నపేట, జూలై 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం గుండువిల్లిపేట ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ ఉప్పాడ శాంతారావు తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేకత శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులు ఆదేశించారు. అనంతరము డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో సహపంక్తి భోజనాన్ని చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యత బాగుందని కితాబిచ్చారు. ఈ తనిఖీలలో సిఆర్ఎంటిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్లాడ,అన్నాపురం పంచాయితీల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ

**బాబూ మోసాలపై ర్యాలీ**



**నందిగాం, జూలై 29, మేజర్‌న్యూస్:** వైయస్సార్‌సిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ పిలుపుతో నందిగాం మండలం కల్లాడ, కైజోల భర్తుపురం, మదనాపురం, అన్నాపురం గ్రామాల్లో రైతు సంఘం అధ్యక్షులు నందిగాం శ్యాంసుందర్రావు, సర్పంచ్ బార్నాన బాబురావు ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలు పైన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై నందిగాం ఎంపీపీ లినదుపూరు శ్రీరామమూర్తివైఎస్ఆర్పీపీ నాయకులు మహిళలకు,రైతులకు,ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో, వైఎస్సార్ సీపి మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫల్గుణ రావు,నాయకులు జద్యాడ జయరాం, రేగల కూర్మారావు, పోలాకి మోహనరావు, తమిరి రాజు, అంబోటి విష్ణు, బార్నాన జోగారావు, తమిరి దేవేందర్ రావు, బార్నాన బాలకృష్ణ, దీర్ఘాసి కృష్ణారావు, టొ%శీ%ప రామారావు, సురారపు పోలయ్య, తెంబూరు కనేశ్వరరావు, నందిగాం మహేష్, కొప్పల ధనుష్, పద్ద లూసేశ్వరరావు, పొడి సూకరాజు,పద్ద చంద్రశేఖర్,చిరంజీవులు నందిగాం నాగేశ్వరరావు, ఇసై బుజ్జి, నమ్మి బాబూరావు మోతికవలస రవికుమార్ నందిగాం మండలంలోని సర్పంచులు ఎంపిటీసీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొట్లాట కేసులు నిందితుడుకి జైల్

**సంతబొమ్మాళి, జూలై 29, మేజర్‌న్యూస్:** కొట్లాట కేసులు నేరం ఋజువు కావడంతో ముద్దాయి నౌపడ గ్రామానికి చెందిన రోకళ్ళ ఎర్రన్న కు కోటబొమ్మాళి ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎం. రోషిని రెండు నెలలు జైలు శిక్ష విధించినట్లు నౌపడ ఎస్సై నారాయణస్వామి తెలిపారు. ఎస్సై అందించిన కేసు వివరాలు నౌపడ గ్రామానికి చెందిన ఫిర్యాది చెన్నూరి వెంకట్ రాజు పై నిందితుడు రోకళ్ల ఎర్రన్న దాడి చేయగా నౌపడ పోలీసులు కేసు నమోదు చేయగా నేరం రుజువు కావడంతో కోర్టు రెండు నెలలు కారాగార శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.

## అరకులోయలో ఈదురు గాలుల బీభత్సం



**అరకులోయ, జూలై 29, మేజర్‌న్యూస్:** అరకులోయ పరిసర ప్రాంతాల్లో ఈదురు గాలులు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఈదురు గాలులు బలంగా వీస్తుండడంతో ప్రజలకు పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.తీవ్ర గాలుల ప్రభావంతో ద్విచక్ర వాహనాలతో వాహన చోదకులు ప్రయాణం చేయలేకపోతున్నారు.ఇళ్ల పైకప్పు రేకులు ఎగిరెగిరి పడుతుండగా, పలుచోట్ల భారీ వృక్షాల కొమ్మలు విరిగి రోడ్లకు అడ్డంగా పడుతుండడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.గిరిజన ప్రాంతంలో జోరుగా కురుస్తున్న వర్షాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణి ప్రభావంతో అనంతగిరి, అరకులోయ,డుంబ్రిగుడ మండలాల్లో గత కొద్ది రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా ఈ ప్రాంతంలో అత్యవసర సేవలకు అంతరాయం ఏర్పడుతోంది.భారీ వర్షాల వల్ల లోతట్టు,పల్లపు ప్రాంతాలన్నీ జలమయం కాగా,గెడ్డలు, వాగులు పొంగి పొర్లుతున్నాయి.దీంతో పొరుగు గ్రామాలతో గిరిజనులకు సంబంధాలు తెగిపోయాయి.అరకులోయ పరిసరాల్లో నేటికీ ముసురు వాతావరణం నెలకొని ఉంది. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇక్కడ వ్యవసాయ పనులు జోరందుకున్నాయి.

## వన్ ఫ్యామిలీ వన్ ఇంటర్‌ప్రెన్యూర్ ప్రభుత్వాల లక్ష్యం

### యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సింహాచలం నాయుడు



**ఆనందపురం, జూలై 29, మేజర్‌న్యూస్:** ఆనందపురం యూనియన్ బ్యాంక్, శాఖ ఆధ్వర్యంలో ఆనందపురం గ్రామ పంచాయతీలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ సింహాచలం నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింహాచలం నాయుడు, మాట్లాడుతూ ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలన్నారు. సైబర్ మోసాల నుండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధాన మంత్రి జీవిత భీమా యోజన ( పి ఎం జె జె బి వై), ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ( పి ఎం ఎస్ బి వై ) వంటి ప్రభుత్వ భీమా పథకాలలో ప్రతి ఒక్కరూ చేరాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం నుండి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. బ్యాంకులు ఆ దిశగా అవసరమైన మద్దతును అందిస్తున్నాయి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన మీసాల సూర్యనారాయణ, పీతల శ్రీను కుటుంబ సభ్యులకు చెరో రూ.2 లక్షల బీమా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఆనందపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి రావు, నాయకులు గ్రామ పెద్దలు శ్రీనాథ్ నారాయణరావు, చందక సూరిబాబు, కొట్టియాడా రెడ్డి బాబు, దొంతల రామారావు తదితరులు పాల్గొన్నారు.

### నర్సీపట్నం తాళ్లపాలెం రోడ్లు, వంతెనలు పాడవడంతో

# స్వయంగా చర్యలకు దిగిన స్పీకర్ అయ్యన్న

### రవాణా,పోలీసు అధికారుల వైఫల్యాన్ని ఎత్తి చూపిన అసెంబ్లీ స్పీకర్, అత్యధిక లోడుతో వెడుతున్న లారీలను రాజుపేట వద్ద ఆపి పోలీసులకు అప్పగించిన స్పీకర్



**నర్సీపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం తాళ్లపాలెం మధ్యలో పయనీర్ కంపెనీ కు అత్యధిక లోడుతో వాహనాల తిరుగుతూ రహదారులు వంతెనలు. పాడైపోవడంతో గత కొద్ది రజుల క్రితం అనకాపల్లి శాసనసభ్యులు అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించి అధిక లోడుతో వచ్చే వాహనాలను అరికట్టాలని అధికారులు అధికారులకు ఆదేశించినప్పటికీ పోలీసులు కానీ ఆర్టిఏ అధికారులు గానీ పట్టించుకోవడం వలన రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా రహదారులపైకి వచ్చి ఓవర్‌లోడ్ వాహనాలను ఆపి సముచిత చర్యలు తీసుకుంటూ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిచ్చారు. తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్న సంబంధిత శాఖలైన పోలీసులు, ఆర్టీఓ, రోడ్లు-భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో స్వయంగా స్పీకర్ గారే రంగంలోకి దిగారు.

తాళ్లపాలెం వంతెన ఇప్పటికే ఓవర్‌లోడ్ కారణంగా శిథిలావస్థకు చేరినదని స్పీకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాగే వాహనాలు మించి బరువుతో రాకపోకలు సాగిస్తే, వంతెన పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మాకవరపాలెం నుండి తాళ్లపాలెం వెళ్లే ప్రధాన రహదారి ఓవర్లోడ్ కారణం చేత గుంతల మయంగా మారింది.

ఈ నేపథ్యంలో, స్పీకర్ స్వయంగా రోడ్డుపై డ్యూటీ నిర్వహిస్తూ భారీ లోడ్ వాహనాలను ఆపి వాటి బరువు బిల్లులను పరిశీలించారు. అనంతరం పోలీసులకు వాహనాలను స్వాధీనం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

సంబంధిత శాఖల అలసత్వం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితి కనిపించడంతో, సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు స్పీకర్ వ్యక్తిగతంగా రంగంలోకి దిగారు. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన చేపట్టిన ఈ చర్యలు ప్రజలు గమనించి స్పీకర్ స్వయంగా వాహనాలను ఆపి రోడ్లు వంతెనలు బాగు కోసం చర్యలు తీసుకోవడంతో అయ్యన్న తీరుకు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఆంధ్రాబి ఒడిస్సా సరిహద్దు గ్రామాల్లో నిఘా



**అరకులోయ, జూలై 29, మేజర్‌న్యూస్:** ఆంధ్రా,ఒడిస్సా సరిహద్దు (ఏఓబి) గ్రామాల్లో పోలీసులు నిఘా పెట్టారు.మావోయిస్టు అమరుల వారోత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకుగాను పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఉంచారు. అరకులోయ పోలీస్ సర్కిల్ పరిధిలోని అనంతగిరి, అరకులోయ,డుంబ్రిగుడ మండలాలకు చెందిన కొన్ని ప్రధానమైన గిరిజన గ్రామాలు ఆంధ్రా,ఒడిస్సా సరిహద్దులో ఉండడం,మావోయిస్టు అమరుల వారోత్సవాలు జరపాలని మావోయిస్టులు ప్రకటించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాల మేరకు అరకులోయ పోలీస్ సర్కిల్ పరిధిలో గల మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి. మావోయిస్టు అమరుల వారోత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి ఈ ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు.అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి ఆధ్వర్యంలో మూడు మండలాల వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టారు.అరకు లోయ ఘాట్ రోడ్లలో రాకపోకలు సాగించే వాహనాలను సైతం వదిలిపెట్టకుండా సోదా చేస్తున్నారు.అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద సాయుధ బలగాలతో గస్తీ నిర్వహిస్తున్నారు.ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా హిట్ లిస్టులో ఉన్న పలువులు రాజకీయ నాయకులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.మావోయిస్టు అమరుల వారోత్సవాలను పురస్కరించుకొని ఇక్కడ నైట్ హాల్ట్ ఉండే ఆర్టీసీ బస్సులు పోలీసుల ఆధీనంలో ఉంటున్నాయి.

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - వాతావరణ మార్పులతో ప్రభలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి.

### - ఆర్ వి నగర్ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రాజా రవీంద్రనాథ్ చౌదరి



**చింతపల్లి, జూలై 29, మేజర్‌న్యూస్:** గ్రామాలలో నిర్వహించుతున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఆర్ వి నగర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజా రవీంద్ర నాథ్ చౌదరి అన్నారు. ఈ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని "టాంగుల గొంది "గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మన్యంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు కారణంగా వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల వలన ప్రభలే వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. అలాగే గ్రామాలలో నిర్వ హించుతున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ వైద్య శిబిరం లో వివిధ రుగ్మత లతో వచ్చిన రోగులకు ఆయన వైద్య సేవలు అందించారు. జ్వరం తో బాధ పడుతున్న వారికి రక్త పరీక్ష లు, తలనొప్పి, జలుబు, దగ్గు, చర్మ వ్యాధులు, ఒళ్ళు నొప్పు లతో బాధ పడుతున్న వారికి వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,, అవసరమైన మందులు అంద జేశారు.అదే విధంగా గ్రామం లోని పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, అక్కడ ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయడంతో పాటు, డైట్ ను పరిశీలించారు. ఈ సంద ర్భం గా వారికి ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో వైద్య సిబ్బంది నెహ్రూ, తో పాటు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పీహెచ్సీ పరిశీలించిన ఎంపీడీవో



**మెలియాపుట్టి, జూలై 29, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్ మంగళవారం పరిశీలించారు.వైద్యాధికారి అలేఖ్యకు పిహెచ్సి లో సమస్యలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురుస్తున్నందువలన వైద్య అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు సక్రమంగా అందించాలన్నారు. అలాగే కేజీబీవీ నుండి ముగ్గురు విద్యార్థులు, ఏకలవ్య పాఠశాల నుండి ఒక విద్యార్థి జ్వరంతో బాధపడుతూ పి హెచ్ సి కి వైద్య సేవలు నిమిత్తం వచ్చారు. వాటర్ ట్యాంక్ పరిశుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలని, వాటర్ ట్యాంకు వద్ద నాచు లేకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఆయనతో పాటు డిప్యూటీ ఎంపీడీవో. తారకేశ్వరి, పంచాయితీ కార్యదర్శి ఎస్ .కిషోర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్. బి ముకుందరావు, సింహాచలం, వైద్య సిబ్బంది ఉన్నారు.

## పరవాడలో నకిలీ మద్యం తయారీపై నిగ్గు తేల్చాలని అంటూ మండల పరిషత్‌లో తీర్మానం

(నేటి దినపత్రిక సూర్య ప్రభావం)

### ఎక్సైజ్ అధికారుల తీరిపై సభ్యుల నిరసన

సూర్య
www.suryaa.com
ఎఫెక్ట్

**పరవాడ, జూలై 29, మేజర్‌న్యూస్:** పరవాడ కేంద్రంగా అక్రమ మద్యం తయారీదారులపై ఎక్సైజ్ అధికారులు తీసుకున్న చర్యలు ఏమిటని అంటూ సమావేశానికి హాజరైన ఎక్స్ఛేంజ్ అధికారిని సర్వసభ్య సమావేశంలో సభ్యులు నిలదీశారు. మంగళవారం




నేటి దినపత్రిక సూర్య పత్రికలో వచ్చిన అక్రమ మద్యం తయారీ అమ్మకాలపై పట్టించుకోని ఎక్స్చేంజ్ అధికారులు వార్త ఆధారంగా మండల సమావేశంలో సబ్బవరం స్టేషన్ నుండి వచ్చిన ఎక్సైజ్ అధికారిని నిలదీస్తూ పరవాడల్లో అక్రమ మద్యం అమ్మకాలు నకిలీ మద్యం తయారీ పై ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అంటూ ఆందోళన చేశారు. పరవాడ గ్రామం కేంద్రంగా నకిలీ మద్యం తయారీ పై సూత్రధారులపై కేసు నమోదు చేయాలని అంటూ జిల్లా కలెక్టర్ ను విచారణ చేయించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని అంటూ మండల పరిషత్ లో తీర్మానం చేస్తూ తీర్మానాన్ని జిల్లా కలెక్టర్ కు పంపాలని సభ్యులందరూ ఏకగ్రీవంగా నిర్ణయించారు. అక్రమ మద్యం తయారీ అమ్మకాలపై ఎంపీటీసీ పైల శ్రీనివాసరావు, సర్పంచులు సిరపురపు అప్పలనాయుడు ,మోటూరు సన్యాసినాయుడు లు ఎక్సైజ్ అధికారిపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే పంచకర్ల ఆదేశించిన అక్రమ మద్యం తయారీ అమ్మకాలపై ఎందుకు ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోలేదని అంటూ నిలదీశారు. పరవాడ మండలంలో పోలీస్ స్టేషన్ ఎదిటే డ్రగ్స్ ,గంజాయి వంటివి దొరుకుతున్న వాటిపై ఏనాడైనా దాడులు చేశారా అంటూ ప్రశ్నించారు. మండలంలో గంజాయి ,డ్రగ్స్ అక్రమ మద్యం కారణంగా శాంతిభద్రతలు కొరబడుతున్నాయని ఎక్స్ఛేంజ్ అధికారులు వారి విధులు సక్రమంగా నిర్వహించాలని అంటూ సమావేశానికి హాజరైన సభ్యులందరూ ముక్తకంఠంతో కోరారు. వీటన్నింటికీ సమావేశానికి హాజరైన ఎక్స్ఛేంజ్ అధికారి తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపడతామని అన్నారు.

# సెప్టెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్టు ఫీజు కూడా వాపసు

### - ఫుల్ అడిషనల్ ఛార్జి జూనియర్ సివిల్ జడ్జి కుమారి ఎం.రోషిణి



**కోటబొమ్మాళి, జూలై 29, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 13 ఉదయం గం. 10.30 నుండి జరిగే "జాతీయ లోక్ అదాలత్" ను సద్వినియోగం చేసుకోవాలని ఫుల్ అడిషనల్ ఛార్జి జూనియర్ సివిల్ జడ్జి కుమారి ఎం.రోషిణి తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు మేరకు స్థానిక కోర్టుల సముదాయంలో జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి అనుకూలమైన కేసులు పరిష్కరించుకోవాలని, రాజీయే రాజమార్గం అని ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించబడునని తెలిపారు. ఈ అవకాశాన్నికక్షిదారులు వినియోగించుకోవాలని, రాజీకి వీల్కైనన్ని ఎక్కువ కేసులును జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని ఆమె తెలియజేశారు. అలాగే లోక్ అదాలత్ లో సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్టు ఫీజు కూడా వాపసు ఇవ్వబడునని అతను తెలియజేశారు.

# ఇకపై డ్వాక్రా గ్రూపు సభ్యులకు జీవనోపాదీ యూనిట్లకే రుణాలు ఇవ్వాలని నిర్ణయం

### డిఆర్డిఏ పిడి శశిదేవి



**రావికమతం, జూలై 29, మేజర్‌న్యూస్:** డ్వాక్రా గ్రూప్ సభ్యులలో 85 శాతం మందికి జీవనోపాధి యూనిట్లు ఏర్పాటుకు మాత్రమే రుణాలు మంజూరు చేయాలని సెర్ఫ్ ఆదేశాలు జారీ చేసిందని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శశిదేవి తెలిపారు. స్థానిక వెలుగు కేంద్రంలో సిబ్బందితో బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 40 వేల నాలుగు వందల డ్వాక్రా గ్రూపు సంఘాలు ఉన్నాయన్నారు. వీటిలో నాలుగు లక్షల మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. వీరిలో 85 శాతం మంది సభ్యులకు ఇకపై పాడి గేదలు, వివిధ రకాల దుకాణాలు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేవారికే మంజూరు చేయాలని సెర్ఫ్ నిర్ణయించిందని చెప్పారు. ఇప్పటికే సెర్ఫ్ కోయంబత్తూర్ కు చెందిన పెరియాగళం హార్టీ కల్చరల్ తో మునగాకు సేకరణ కు, గేట్ హౌస్ తో టీ, కాఫీ స్టాల్స్ ఏర్పాటుకు, కోరమీను, సముద్రపు నాచు సేకరణకు ఉదయ్ ఆక్వా తోనూ, చిరుధాన్యాలు, వెదురు పెంపకానికి కంపెనీలతో ఎం ఓ యు లు కుదుర్చుకున్నారని తెలిపారు. జిల్లాలో డ్వాక్రా గ్రూపు సభ్యులు వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. స్త్రీ నిధి రుణాలు వసూలులో అవకతలకు చెక్ పెట్టేందుకు కొత్తగా ప్రభుత్వం నూతనంగా ఒక యాప్ ను తీసుకొస్తుందన్నారు అతి త్వరలోనే దీనిని లాంచ్ చేయబోతున్నామని ఆమె వివరించారు.

# టెక్కలి ఆర్డిఓ ఆధ్వర్యంలో పొలిటికల్ పార్టీల సమావేశం



**టెక్కలి, జూలై 29, మేజర్‌న్యూస్:** స్థానిక టెక్కలి మండల కేంద్ర రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో ఎం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో టెక్కలి నియోజకవర్గం స్థాయి వివిధ రాజకీయ పార్టీల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వాటర్ జాబితా యొక్క శు ద్దీకరణ మరియు యువ వాటర్ల నమోదు కొరకు తదితర అన్ని ఇతర ఎన్నికల సంబంధిత విషయాలతో సమన్వయ పరుచుట గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు,టెక్కలి బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ,సంతబొమ్మాలి టిడిపి మండల అధ్యక్షులు జీర్ భీమారావుమరియు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పక్క పార్టీలో నాయకులను తమ పార్టీలోకి చేర్చుకునేందుకు లక్షల తీసుకున్న పార్టీ అధ్యక్షుడు ఎవరు

## అనకాపల్లిలో హాట్ టాపిక్‌గా మారిన విషయం

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 29, మేజర్‌న్యూస్:** అవినీతి పార్టీలో తాము చేసిన అవినీతి కప్పిపుచ్చుకునేందుకు ఒక పార్టీలో చేరేందుకు ఆ పార్టీ అధ్యక్షునికి లంచంగా లక్షలాధి రూపాయలు ముడుపులు చెల్లించుకున్నారని దీంతో ఆ పార్టీలో వారిని చేర్చుకునేందుకు పార్టీ అధ్యక్షుడు ముందుకు వచ్చాడని అనకాపల్లిలో విషయం హాట్ టాపిక్ గా మారింది. పార్టీ అధ్యక్షుడిగా చలామణి అవుతూ పార్టీ నియమాలను తుంగలోకి తొక్కి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ అధ్యక్షుడు తీరు పై ఆ పార్టీలోనే విమర్శలు వెలివెత్తుతున్న తనకు పట్టనట్లు వ్యవహరిస్తూ తాను అనుకునేది తాను చేస్తానని తనకు రావాల్సింది తనకు వచ్చాయని అంటూ ఆనందంతో పార్టీలో కొత్త నాయకులను చేర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పార్టీలో అనేకమంది సీనియర్ పార్టీ నాయకులు పార్టీలో అవినీతిపరుల ప్రవేశాలపై ఆందోళన వ్యక్తం చేస్తుండగా పార్టీ అధ్యక్షుడు మాత్రం తన ఇష్టం వచ్చినట్లు చేస్తానని అంటూ పార్టీ పరువును బజారులో వేసేందుకు సిద్ధపడ్డాడు. నీతి నియమాలు ,నిజాయితీ నిలువుట అద్దానికి మారుపేరుగా నిలిచిన పార్టీలో అవినీతిపరుడుగా నిలిచిన పార్టీ అధ్యక్షుడు తీరు పై సొంత పార్టీలోనే నిరసనగాళాలు వినిపిస్తున్నాయి. అధ్యక్షుడు తీరుపై ఇప్పటికేఉన్నత నాయకత్వానికి ఫిర్యాదులు వెళ్ళినప్పటికిని వారు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో నీతి నిజాయితీగా మారిపేరు ఆయన పార్టీ అవినీతి కూపంగా మారిపోవడానికి పార్టీ అధ్యక్షుడు కారణమవుతాడని ఊహించలేదని ఆ పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దోమల నివారణకు స్వయంగా ఫాగింగ్ చేసిన డిప్యూటీ ఎండిఓ



**రావికమతం, జూలై 29, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ మేడివాడలో దోమల నివారణకు స్వయంగా డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి ఫాగింగ్ చేసి పారిశుధ్య సిబ్బంది అవతారం ఎత్తారు. అన్ని పంచాయతీలలో దోమల నివారణకు పారిశుధ్య సిబ్బంది చే ఫాగింగ్ చేయాలని కార్యదర్శులకు ఆయన ఆదేశాల జారీ చేశారు. వీటి అమలను పరిశీలించేందుకు మంగళవారం మేడివాడలో పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది ఫాగింగ్ చేయడానికి సిద్ధపడ్డారు. సిబ్బంది చేతిలోంచి యంత్రాన్ని చేతిలోకి తీసుకొని డ్రైనేజీలలో ఫాగింగ్ చేశారు.

# ప్రాథమిక పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి

### అల్లూరి అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్




**అరకులోయ, జూలై 29, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు నాణ్యమైన విద్యను అందించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్ అన్నారు.మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన ఎండపల్లివలస ఎంఆర్ఎస్ పాఠశాల,కేజీబీవీ పాఠశాల, మాడగడ పంచాయతీకి చెందిన బోసుబెడలోని గుడ్ మార్నింగ్ రిసార్ట్సులలో నిర్వహిస్తున్న టీచర్స్ లీడర్ షిప్ శిక్షణా కార్యక్రమంలో అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణపై ఆరా తీసారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్యను అందిస్తే విద్యాభివృద్ధి చెందుతుందన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు,ప్రభుత్వ పాఠశాలలకు పెద్దగా వ్యత్యాసం లేదని ఆయన చెప్పారు.రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు,గిరిజన సంక్షేమ పాఠశాలలను సందర్శించానన్నారు.తాను గతంలో హైదరాబాదు ఇంటర్నేషనల్ పాఠశాలల్లో రెండు సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించినట్టు ఆయన తెలిపారు.అయితే ప్రతి చోట విద్యాభ్యాసం ఒకేలా ఉంటుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎం ఆర్ ఎస్ పాఠశాల,కేజీబీవీ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ తెలుసుకున్నారు.అదేవిధంగా ఎండపల్లివలస కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో నేచర్, యూనిసెఫ్ 120 మంది కిషోర్ బాలికలకు సికిల్ సెల్ ఎనీమియాపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ స్వామి నాయుడు,రాష్ట్ర పరిశీలకు రాలు శైలజ,మండల విద్యాశాఖ అధికారి వంతల.త్రినాథ రావు,అల్లూరి జిల్లా ఏఎంవో కె.భాస్కరరావు, సమగ్ర శిక్ష సహాయక సిబ్బంది, ఐ ఈ ఆర్ పి ఓ లు బి.అజయ్ కుమార్,కిరణ్ కుమార్, సీఆర్పీలు రమేష్,వాసు, శ్యామ్,బలరాం,మాణిక్యమ్మ, పద్మ,హేమ,కాంతారావు పాల్గొన్నారు.

# గాజువాక గౌరీ సంఘంలో సామూహిక మంగళ గౌరీ వ్రతాలు



**గాజువాక, జూలై 29, మేజర్‌న్యూస్:** శ్రావణమాసం పురస్కరించుకొని మంగళవారం మంగళ గౌరీ సామూహిక వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గాజువాక హై స్కూల్ రోడ్ లోని గౌరీ సంఘంలో మంగళవారం స్థానిక మహిళలు పెద్ద ఎత్తున మంగళ గౌరీ వ్రతాలను చేశారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి నోము నోచారు. గాజువాక గౌరీ సేవా సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బీ శెట్టి సింహాచలం నాయుడు, చదరము నూకరాజు, కోశాధికారి ఆడారి రాము, ఆడిటర్ బొడ్డేటి నరసింహామూర్తి, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ సర్పంచ్‌ల మధ్య వాగ్వివాదం

### అధికారులు అభివృద్ధి పనులకు సహకరించాలని అంటూ ఎంపీటీసీలు ఆవేదన



**పరవాడ, జూలై 29, మేజర్‌న్యూస్:** ఎంపీటీసీలు సర్పంచులు వారి హక్కుల గురించి వాదులాటతో సాధారణ సమావేశం కొంతసేపు వా డీ వేడిగా సాగింది. అనంతరం ఎంపీడీవో రమేష్ నాయుడు కలగజేసుకుని విషయాన్ని సమన్వయ పరచడంతోసమావేశం కొనసాగింది. మంగళవారం పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో గత సమావేశం లో ప్రజా ప్రతినిధులు అడిగిన సమస్యలు పై వివరణ ఇస్తూ, వాటి సమాధానాలు పై అన్ని శాఖల అధికారులు వారి నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయం , విద్య, ఆరోగ్య , గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణ, తదితర శాఖల పై ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మండల అధికారుల తో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిధులు వారి పంచాయతీ సమస్యలకు మరియు శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, ప్రతి శాఖలపై సమీక్షించారు. సమావేశం లో తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ పరవాడ మండలంలో పెదముషిడివాడ ,పరవాడ, దేశపాత్రునివానిపాలెం లో ప్రభుత్వ భూములు ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయని తమకు ఫిర్యాదులు వస్తున్నాయని వీటిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు తీర్చేందుకు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటానని ప్రతి రెవెన్యూ సమస్యను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రావాడ గ్రామంలో రి సర్వే పనులు ప్రారంభించేందుకు పాత సిబ్బందిని తిరిగి తీసుకువస్తున్నామని సమావేశంలో ఈ భౌనం సర్పంచ్ కల్పన తమ గ్రామంలో వీఆర్వో విధులు హాజరుకావడం లేదని గ్రామంలో ప్రజలకు అందుబాటులో లేరని తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు అలాగే పంచాయతీలో కార్యదర్శి విద్యుత్ మీటర్లకు పంచాయతీ అనుమతులు మంజూరు చేయడంతో విపరీతంగా అనాధికారి కట్టడాలు పెరిగిపోతున్నాయని వీటి విషయంలో చర్యలు చేపట్టాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.మండల పరిషత్ నిధులు నుండి ప్రతి ఎంపిటిసి సభ్యులకు సుమారు పది లక్షల రూపాయలతో కూడిన పనులకు ఆమోదం తెలిపి ప్రతిపాదనలు ఇవ్వడం జరగగా, కానీ ఇప్పటివరకు ప్రొసీడింగ్ లు ఇవ్వకపోవడం పై అధికారులు తీరును కొందరు ఎంపీటీసీ సభ్యులు తప్పు పట్టారు. అలాగే ఇటీవల జరిగిన పరవాడ కల్తీ మద్యం పై ఎటువంటి చర్యలు తీసుకున్నారని ఎక్సైజ్ అధికారులు తిరు పై ఎంపీపీ మరియు ఎంపిటిసి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గత సమావేశంలో ఆమోదం తెలిపిన పనులకు త్వరతిగతిన ప్రొసీడింగ్ లు సంబంధిత అధికారులకు అందజేసి, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టి ప్రజలకు ఉపయోగ పడే విధంగా చూడాలని, జిల్లా లో మన మండలం ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని తెలిపారు. అలాగే మిగతా శాఖల్లో సకాలంలో ఉండే పనులును పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో వివరించే అంశాలను దృష్టిలో పెట్టుకొని గ్రామ అభివృద్ధి కి తోడ్పడాలని కోరారు. శాఖల వారిగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఎంపీపీ ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు బాధ్యతగా పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశిస్తూ ప్రజా ప్రతినిధులు కు ఎ సమస్యలు ఉన్నా ఎంపీడీఓ, ఎంపీపీ దృష్టికి తీసుకురావాలని తక్షణమే అ సమస్య పరిష్కరనికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరవాడ ఎంపీడీఓ రమేష్ నాయుడు, ఎం.ఆర్.ఓ నాగ రాజు , డిప్యూటీ ఎండిఓ ధర్మారావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ షణ్ముఖ, సర్పంచులు సిరపురపు అప్పలనాయుడు, మోటూరు సన్యాసినాయుడు, బొండా కనకారావు, శివలంక లక్ష్మి ,వెన్నెల అప్పారావు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# దొండపూడిలో భూముల రీ సర్వే పూర్తి

### తహసీల్దార్ అంబేద్కర్



**రావికమతం, జూలై 29, మేజర్‌న్యూస్:** దొండపూడి గ్రామంలో భూముల రీ సర్వే పూర్తి చేశామని తాసిల్దార్ అంబేద్కర్ ప్రకటించారు. మంగళవారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ గ్రామంలో నిర్వహించిన రీ సర్వేలో 1988 ఖాతాలకు సంబంధించి ఇమిడి ఉన్న 2331.87 ఎకరాల భూములకు సంబంధించి రీ సర్వే పూర్తి చేసామన్నారు. అలాగే ప్రభుత్వ భూములు కూడా గుర్తించమని తెలిపారు. వీటికి సంబంధించి రెవెన్యూ యాక్ట్ 13 నోటిఫికేషన్ ను నర్సీపట్నం ఆర్డీవో జారీ చేశారన్నారు. వీటిపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై నిర్లక్ష్య వహిస్తే చర్యలు తప్పవు

### : కలెక్టర్ విజయ కృష్ణన్



**వి మాడుగుల, జూలై 29, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం ముకుందపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పర్యటన లొ ముందుగా పారిశుద్ధ్య పనులను పరిశీలించి అనంతరం చెత్త నుండి సంపద కేంద్రాలను సందర్శించారు. సచివాలయం సిబ్బందితో మాట్లాడారు ముకుందపురం గ్రామ సర్పంచ్ కర్రి గణేష్ గ్రామంలో కొన్ని సమస్యలపై కలెక్టర్ విజయ కృష్ణన్ కు తెలియజేశారు . దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. వెంటనే కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. పారిశుద్ధ్య పనులను వెంటనే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ కు చెప్పారు. అలాగే గ్రామంలో మహిళలతో మాట్లాడి ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనార్థాల ను ప్రజలకు వివరించారు. అలాగే పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇంచార్జ్ ఈ ఓ పి ఆర్ డి సతీష్ కుమార్ కు ఆదేశించారు. అధికారులుకొంతమంది పనితీరు బాగోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. . ఐదు రోజుల్లో ఈ గ్రామం పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి వివరాలు తమకు పంపాలన్నారు. అలాగే తహసిల్దార్ కే రమాదేవి తో మాట్లాడి ముకుందపురం ఈ సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఏ ఎన్ ఎం తో పాటు అంగనవాడి టీచర్స్ తోను ఆశా కార్యకర్తలతో మాట్లాడి గ్రామంలో ఉన్న అన్ని ఆరోగ్య సమస్యలపై పూర్తిగా వివరాలు అడిగి గర్భిణీ లుపరిస్థితి పై పూర్తిగా ఆరా తీశారు. ఎంపీడీవో కొంకి అప్పారావు, తాసిల్దార్ కే రమాదేవి, డిపిఓ ఈ సందీప్, జిల్లా పరిషత్ సీఈఓ పి నారాయణమూర్తి మండలంలో గల పలు అధికారులు గ్రామ సర్పంచ్ కర్రి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ పదవులకు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన పలకా రవి



**అనకాపల్లి ప్రతినిధి, జులై 29, మేజర్‌న్యూస్:** వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మరియు జె సి ఎస్ అనకాపల్లి జిల్లా కో ఆర్డినేటర్ పలక రవి వైసిపి పార్టీకి రాజీనామా చేశారు ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో విషయాన్ని తెలిపారు. తనకు తన కుటుంబ సభ్యులకు వైసీపీ పార్టీలో అత్యంత ఆదరణ అందిందని వీటి ఆధారంగానే 2021వ సంవత్సరంలో జరిగిన గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ ఎన్నికలలో నా భార్య అయిన పలకా యశోదకు 84వ వార్డు కార్పొరేటర్ టికెట్ ఇచ్చారని అన్నారు. ఆ ఎన్నికలలో దురదృష్టవశాత్తు ఓటమి పాలైతే, తనకు అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గా అవకాశం కల్పించారని అన్నారు. నా ఎదుగుదలకు ఉపయోగపడిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు నేను నా కుటుంబం కలిసి, పార్టీ పదవులకు మరియు పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని ప్రకటించారు.

## ఎన్నికల హామీలు అమలుచేస్తున్నా... ప్రతిపక్షం విమర్శలా...?

### – టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సూచనలు మేరకు భీమిలి జోన్ 3వ డివిజన్ తోటవీధిలో సుపరిపాలన – తొలిఅడుగు కార్యక్రమం గంటా నూకరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా ఈ ఏడాది కాలంలో కూటమి సర్కార్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన ఎన్నికల హామీలను వివరించారు. సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతీ హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేసేవిధంగా చేస్తున్నారని అన్నారు. 3వేల రూపాయలు ఉన్న ఎన్టీఆర్ భరోసా ఫించన్ 4 వేల రూపాయలకు పెంచారని అన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుది అని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పేదవాడికి కంటిమీద కునుకులేకుండా చేసిన ల్యాండ్ టైటలింగ్ చట్టాన్ని రద్దు చేశారని అన్నారు. సంవత్సరానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పిన హామీని దీపం పథకం ద్వారా అమలు చేశారని అన్నారు. ఉచిత ఇసుకను అందిస్తున్నారని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత బస్ ప్రయాణం అమలు చేసేవిధంగా అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఎన్నికల హామీలను రాష్ట్రం ఎంత ఆర్ధిక సంక్షోభంలో ఉన్నా అమలు చేసేవిధంగా కూటమి సర్కార్ ఉందని అన్నారు. పనిలేక వైసిపీ నాయకులు కూటమి సర్కార్ పాలనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఒకసారి ప్రజలవద్దకు వెళ్లి అడగండి వారు ఎంత సంతోషంగా ఉన్నారో అర్ధమవుతుంది అని గంటా నూకరాజు వైసిపీ నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, బొడ్డు రమేష్, వియ్యపు పోతురాజు, నెక్కెళ్ళ వెంకటరావు, శ్రీనివాసరావు మాస్టర్, పీతల వెంకటరావు, వాసుపల్లి వంశీ, సూరాడ పరదేశి, కర్రి రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### – విద్యా శాఖ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్




**అనకాపల్లి ప్రతినిధి, జులై 29, మేజర్‌న్యూస్:** జిల్లాలోని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సూచించారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలో డిఈఓ మరియు యంఇఓలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలు గల విద్యను అందించడంలో నిరంతర కృషి జరగాలని సూచించారు.పాఠశాలల్లో విదార్థులకు విద్యతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, బాలికల ఆరోగ్య పరిరక్షణ పట్ల పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో డిజిటల్ క్లాస్ రూమ్ ల వినియోగం పెరగాలని, ఉపాధ్యాయులు ఈ–హాజరు పూర్తి స్థాయిలో వుండాలని కలక్టర్ సూచించారు. జిల్లాలోని పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల అవసరతను తెలియజేయాలని కూడా కలక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పల నాయుడు, ఐసిడియస్ పిడి ఎన్.సూర్య లక్ష్మి, 24 మండలాల యంఇఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## 'బీకైండ్'ను ప్రారంభించిన అపోలో హాస్పిటల్స్

**విశాఖపట్నం, జులై 29, మేజర్‌న్యూస్:** సాంకేతికతకు అధిక ప్రాధాంన్యత ఇస్తోన్న ప్రపంచంలో చికిత్సలో ఎల్లప్పుడూ అత్యంత ముఖ్యమైన విషయం అయిన మానవత్వం పై అపోలో హాస్పిటల్స్ దృష్టి సారిస్తుందని అపోలో హాస్పిటల్స్ ప్రతినిధి డాక్టర్ ప్రీత రెడ్డి చెప్పారు. అసలైన స్వస్థత అనేది క్లినికల్ శ్రేష్ఠతకు మించి ఉండటం అనే అపోలో తత్వాన్ని నొక్కి చెప్పడానికి, ప్రతి వ్యక్తి పై అసమానమైన కరుణ చూపుతూనే , వారిని లోతుగా అర్ధం చేసుకోవటం మరియు హృదయపూర్వక మద్దతు అందించటం అనే వాగ్దానంతో రూపొందించిన ఒక కార్యక్రమం 'బీకైండ్'ను అపోలో ప్రారంభించింద న్నారు. అపోలో యొక్క 'బీకైండ్' కార్యక్రమం ప్రతీకాత్మక ప్రశంసకు మించి ఉంటుందిబీ ఇది ఆరోగ్య సంరక్షణ నిపుణుల భావోద్వేగ శ్రమను గుర్తించి వేడుక జరుపుకునే ఉద్యమం. ఆపరేషన్ గదుల నుండి సాధారణ వార్డుల వరకూ ప్రతి సంభాషణను సానుభూతి, సమిష్టి కృషి మరియు గౌరవంతో మార్గనిర్దేశం చేసే వాతావరణాలను సృష్టించడం పట్ల ఆసుపత్రి యొక్క నిబద్ధతను ఇది బలోపేతం చేస్తుంది. రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను అందించడానికి అవసరమైన ప్రేమ మరియు సంరక్షణతో సమృద్ధి చేయబడిన వాతావరణం యొక్క స్థిరమైన జ్ఞాపికగా 'బీకైండ్' కార్యక్రమం నిలుస్తోందన్నారు. "'బీకైండ్' అనేది అపోలో లో ఒక జీవన విధానం. ఇది మా సుదీర్ఘకాల టెండర్ లవింగ్ కేర్ (టిఎల్సి ) వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఏదైనా ఒక ఔషధం లాగానే కరుణ కూడా చాలా అవసరం అనే కాలాతీత సత్యాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఆరోగ్య సంరక్షణలో, దయతో కూడిన ప్రతి చర్య స్వస్థత కోసం ఒక నిశ్శబ్ద శక్తిగా నిలుస్తుంది. ప్రతి రోగ నిర్ధారణ వెనుక ఒక వ్యక్తిని చూడాలి, వినాలి మరియు గౌరవంగా చూడాలి. సానుభూతితో సంరక్షణ అందించినప్పుడు, అది నమ్మకాన్ని పెంచుతుంది. ప్రతి రోగికి స్వస్థత పొందడానికి అవసరమైన భావోద్వేగ భద్రతను సృష్టిస్తుంది" అని అన్నారు.

## జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు చర్యలు

### పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జులై 29, మేజర్‌న్యూస్:** జిల్లా ను పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు సత్వరమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) 15 వ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పి కె పి ప్రసాద్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏక గవాక్ష విధానం క్రింద గత మే 26 న జరిగిన సమావేశం నుండి ఇప్పటివరకు 685 దరఖాస్తులు వివిధ శాఖల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగ వాటిలో 615 ధరఖాస్తులను అమోదించడం జరిగిందని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల అనుమతులు యొక్క వివరాలను వివిధ శాఖల అధికారుల తో మాట్లాడి నిర్ణిత సమయంలో అమోదించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా జిల్లా లో 14 పరిశ్రమలకు సంబందించిన వివిధ రాయతీల కొరకు 37 దరఖాస్తులకు గాను 5.92 కోట్ల రూపాయలకు కమిటీ లో ఆమోదం తెలిపామన్నారు. జిల్లాలో 43 భారీ పరిశ్రమలు స్థాపనకై ప్రతిపదనలు వివిధ దశాలలో ఉన్నవి, వీటి ద్వారా 2,81,760 కోట్ల పెట్టుబడి మరియు 1,46,673 మందికి ఉపాధి కల్పించుటకు అవకాశలు ఉన్నాయన్నారు. సురక్షిత తనిఖీ –ప్రమాదకర, హానికర పరిశ్రమల తనిఖీల పై సమీక్షా నిర్వహించారు 2024 అక్టోబర్ 1 నుండి ఇప్పటి వరకు మొత్తం 196 పరిశ్రమలకు గాను 176 పరిశ్రమలకు తనిఖీలు చేయడం జరిగిందని, తనిఖీలలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆ పరిశ్రమలకు 485 పనితీరు మెరుగుదల సూచనలను ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు .ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థ (ఎ పి ఐ ఐ సి ) వారు నూతనంగా మంజూరు చేయుబోవు స్థలాల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీ.ఐ.ఈ.పీ.సీ ) జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు .ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పి కె పి ప్రసాద్, ఎ.పి.ఐ.ఐ.సి. జెడ్.ఎమ్. నరసింహా రావు , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇ.ఇ. ముకుందా రావు, జిల్లా రిజిస్ట్రార్ మన్మథరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్.వెంకటరమణ, ఇతర కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్య మిస్సింగ్.. భర్త ఫిర్యాదు

**భోగాపురం, జులై 29, మేజర్‌న్యూస్:** తన భార్య గత రెండు రోజుల నుంచి కనిపించట్లేదని భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. భోగాపురం గ్రామానికి చెందిన గృహిణి అదృశ్యంపై సిఐ దుర్గాప్రసాదరావు తెలిపిన వివరాలు ప్రకారం.. వీరికి వివాహమై రెండేళ్లు పూర్తికావస్తుందని ఏడాది చంటిపిల్లాడు ఉన్నట్లు తెలిపారు. ఈనెల 28(సోమవారం) రాత్రి బాబుతో కలిసి తన భార్య కనిపించట్లేదని చుట్టుప్రక్కల ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దీనిపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# మజ్జివలస, లక్ష్మీపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**భీమునిపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం మజ్జి వలస ,లక్ష్మీపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆగస్టు నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లాంచ్ చేయబడుతున్న అన్నదాత సుఖీభవ పథకం నకు అర్హత పొందిన రైతుల్లో ఇంకనూ భీమిలి మండలం లో దాదాపు 10 రెవెన్యూ విలేజ్ లలో సుమారు 56 మంది రైతులు బ్యాంకు అకౌంట్ నెంబర్ కు ,ఆధార్ జత చేయించుకోలేదు , మరియు క్రియాశీలకంగా కూడా లేవు.ఈ రైతుల వివరాలు కూడా రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా అన్ని గ్రామాలకు తెలియచేయడం జరిగింది. వారంతా వెంటనే సంబంధిత బ్యాంకులను సంప్రదించి బ్యాంకు అకౌంట్ నెంబర్ కు,ఆధార్ జత చేయించుకోవాలి అని భీమిలి వ్యవసాధికారి బి.శివ కోమలి తెలిపారు. అనంతరం వేరుశెనగ పొలాలని సందర్శించి, పంట పూత దశ లో ఉన్నందున 2వ గొప్పులో ఎకరానికి 200 కిలోల జిప్సం వేయటం ద్వారా వేరుశెనగ లో నూనె శాతం వృద్ధి ఉంటుందని తెలిపిరి.అంతేకాకున్న అన్నదాత సుఖీభవ స్కీమ్ కి సంబంధించి భీమిలి మండలం లో వ్యవసాయం భూమి ఉన్న రైతులకు ఎటువంటి సందేహం ఉన్న ,సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని లేదా నేరుగా వ్యవసాయ అధికారి (8331056420) వారినైనా సంప్రదించవచ్చని తెలిపారు.

## 33వ వార్డులో పేదలకు చీరలు పంపిణీ



**విశాఖపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్:** విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం శ్రీ భరత్ జన్మదిన వేడుకలు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్,ఎన్టీఆ ర్ రాష్ట్ర వైద్య సేవ చైర్మన్ సీతమ రాజు సుధాకర్ పిలుపు మేరకు జీవీఎంసీ 33 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం బయటనా మంగళవారం విల్లూరి చిన్న తల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరైన పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల కేరింతల మధ్య కార్యక్రమం నిర్వహించారు. విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, 33 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్, తిరుమల దేవి చక్రవర్తి కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. జిల్లా పార్టీ ఆఫీసులో శ్రీభరత్ జన్మదిన వేడుకలు గండి బాబ్జి నిర్వహించగా ఆ సందర్భంగా చక్రవర్తి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో ఎంపీగా ఎన్నికై విశాఖ అభివృద్ధికి అనేక ప్రణాళికలు రూపొందిస్తున్న యువ నేత శ్రీభరత్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, సుదీర్ఘకాలం కేంద్ర రాజకీయాల్లో కొనసాగాలని ఆకాంక్షించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు శ్రీభరత్ పుట్టినరోజు వేడుకల్లో సందడి చేశారు.ఈ సందర్భంగా దాదాపు వందమంది మహిళలకు చీరలు,వృద్దులకు పళ్ళు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వరా మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిశెట్టి శ్రీనివాసు,సూరిశెట్టి శంకర్రావు,కే భాస్కర్ ,అప్పారావు, కిల్లో సురేష్ ,టిడిపి బూత్ ప్రెసిడెంట్లు సింగంపల్లి మాధవి,గందాసత్య,ఎల్ దుర్గా,ఆర్ అరుణ,ఎం రామలక్ష్మి,సిహెచ్ వెన్నెల,పి ఆదినారాయణ, జి శాంతి, యమకోటి భూలక్ష్మి,బొడ్డేటి బిందు,గీత,లోకేష్,శ్రీను,అజయ్ అత్యధిక శాతం డ్వాక్రా సంఘం మహిళలు పాల్గొన్నారు.

# హిందూ ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి.

### హిందూ ధర్మ రక్షా సమితి డిమాండ్.

**గాజువాక, జూలై 29, మేజర్‌న్యూస్:** హిందూ ఆలయాల పై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని హిందూ ధర్మ రక్షా సమితి డిమాండ్ చేసింది. గాజువాక బానోజీ తోటలోని వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంపై ఈనెల 19వ తేదీన పెదగంట్యాడ తాసిల్దార్ ఆదేశాలతో వారి సిబ్బంది దాడి చేసి భక్తులను భయాందోళనలకు గురిచేసి ఆలయ విధ్వంసానికి పాల్పడ్డారని హిందూ ధర్మ రక్షా సమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షురాలు కొత్తలంక భువనేశ్వరి శర్మ, కార్యదర్శి ఎల్ భవానీ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వశిష్ట కిరణ్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ నాయక్, ఆడారి ప్రసాదు తదితరులు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయంను కూలగొట్టేందుకు ప్రయత్నించిన పెదగంట్యాడ తాసిల్దార్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తిరిగి ఆలయ నిర్వహకులపై తప్పుడు కేసులు పెట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తమ వినతి పట్ల జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని హిందూ ధర్మ రక్షా సమితి ప్రతినిధులు తెలిపారు.

## బోరు బావి బాగు చేయించిన డిప్యూటీ మేయర్



**పెదగంట్యాడ, జూలై 29, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ పరిధిలోని 64 వ వార్డు గంగవరం చిన పల్లిపాలెం గ్రామంలో బోరు బోరు బావి మరమ్మతులకు గురైంది. చిన పల్లి పాలెం గ్రామస్తులు చిప్పల అప్పలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 64 వ వార్డు జనసేన ప్రెసిడెంట్ చోడిపల్లి ముసలయ్య డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి జి వీఎంసీ అధికారులతో మాట్లాడి కొత్త పైపులు తెప్పించి బోరింగ్ బాగు చేయించారు. కర్రి అశోక్, యర బాల శ్రీను, గండి ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ



**ఆరిలోవ, జూలై 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10వ వార్డు రాజీవ్ నగర్ బూత్ నెంబర్ 71 లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి,చంద్రబాబు చేసిన మోసాలను కరపత్రాలు ద్వారా మంచి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి ,పార్టీ సీనియర్ నాయకులు వైదా నారాయణరావు , బోండా శ్రీను, కంట్రెడ్డి కన్నబాబు, స్థానిక 71 బూతు ఏజెంట్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖపట్నం స్టీలు ప్లాంట్ పోలీసు స్టేషన్ తీరుపై కేంద్ర గ్రీవెన్స్‌కు ఫిర్యాదు



**అగనంపూడి, జూలై 29, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కులో 2016లో జరిగిన ప్రమాదంలో చనిపోయిన తన భర్త కు సంబంధించి స్టీల్ ప్లాంట్ పోలీసులు ఆఖరి నివేదిక ఇవ్వడంలో అలసత్వం వహిస్తున్నారని మృతుని భార్య సీతిన లక్ష్మి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని గ్రీవెన్స్ కు ఫిర్యాదు చేశారు. మృతుని భార్య ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. అగనంపూడి కి చెందిన అచ్యుత రామ చంద్ర రావు ప్రమాదం లో చనిపోతే ,విశాఖ ఉక్కు అధికారులు ప్రమాద మరణం కాదనడానికి అడ్డ దారులు వెతికి ఆమెకు రావాల్సిన సహాయక సాయం జూన్ 2025 వరకు అందించ లేదు.దాంతో ప్రజా వేగు పట్టా కృషితో జెసిఎల్ దృష్టిలో పెట్టి ఆమెకు న్యాయం చేశారు.అదే స్ఫూర్తితో జీవిత భీమా సంస్థ వారి నుండి ప్రమాద బిమా సొమ్ము కోసం పట్టు పడితే వారు చెల్లించడానికి అంగీకరించారు.అయితే స్టీలు ప్లాంట్ పోలీసు వారు పూర్తి నివేదిక ఇవ్వలేదు అని ఎల్ ఐ సి వారు తెలిపారు. దాంతో స్టీలు ప్లాంట్ పోలీసులను మండల మెజిస్ట్రేట్ ఇచ్చిన తుది నివేదిక కోరితే సుమారు 15 రోజుల నుండి త్రిప్పి చావు కబురు చల్లగా చెప్పారు. పెద గంట్యాడ మండల మెజిస్ట్రేట్ కి మా అభ్యర్ధన పంపాము, అది వచ్చాక ఇస్తామని అన్నారు. దాంతో మృతుని భార్య పి జి అర్ ఏ యం ఎస్ లో పిర్యాదు చేశారు. పిర్యాదు నెం. Your grievance Registration Number - GOVAP/E/2025/0004433 .ఇప్పటికైనా మండల మెజిస్ట్రేట్ నివేదిక కాపీ ఇస్తే 9 సంవత్సరాల నుండి రాని ప్రమాద భీమా పరిహారం పొంది కొంతైనా పూరట పొందగలుగు తానని మృతుని భార్య సీతిన లక్ష్మి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## హెరిటేజ్ పాడి రైతులకు ఏరువాక బోనస్ పంపిణీ



**అచ్చుతాపురం, జూలై 29, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం మాటూరు గ్రామంలో హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపుశేషు 23 పాడి రైతులకు సంక్రాంతి బోనస్ 1.25 లక్షల25 వేలు రూపాయలు పంపిణీ చేశారు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ లో పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడి రైతుకు కృత్రిమ గర్భధారణ రాయితీ పైన రూపాయలు 50/లకే చెయ్యబడును అదేవిధంగా కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ పోట్టేటందుకు) రాయితీ పైన 500 రూపాయలు లకు చెయ్యబడును మేనేజర్ కూంద్రపు శేషు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ అన్ని విధాలుగా రైతు కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ లో సభ్యత్వం ఉన్న పాడిరైతుకు యాక్సిడెంట్లో మరణించినట్లయితే రెండు లక్షల రూపాయలు అదేవిధంగా సహజం సహజంగా మరణిస్తే అయితే 50 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమములో కె శ్రీనివాసరాజు బి.అప్పలరాజు బి సాయిరాజు బి నరసింహమూర్తి బి రాజు బి కుమార్ రాజు బి. కృష్ణంరాజు బి శేషురాజు మొదలైన రైతులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు బ్యాంకు రుణాలు సిద్ధం

### : ఏఓ శ్యాం సుందర్



**బొబ్బిలి, జూలై 29, మేజర్‌న్యూస్:** కౌలు రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలం లోని కమ్మ వలస మరియు గొర్ల సీతారాంపురం గ్రామంలో నిర్వహించడం జరిగినది. ఇందులో ప్రధానంగా ప్రస్తుత పంటలపై రసాయని ఎరువుల వాడకం జ్ఞాన యూరియా మరియు నానో డిఏపి యొక్క వాడకం పై రైతులకు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని కోరారు. అదే విధంగా కౌలు దారులకు గుర్తింపు కార్డులను ప్రతిఘటన తీసుకొని కౌలుదార్లు కూడా బ్యాంకు ద్వారా రుణాలను ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కనుక ఆసక్తిగల కౌలుదారులు సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదిస్తే బ్యాంకుకి వారిని అటాచ్ చేసి రుణాలు కూడా ఇప్పించడానికి ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో విధానముగా వేస్ట్ డీకంపోజర్ ఏ విధంగా తయారు చేయాలనేది కూడా రైతులకు పొలములో చేసి చూపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు హైమావతి అప్పలనాయుడు పాల్గొనడం జరిగినది.

## గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కావాలి

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు




**భోగాపురం, జులై 29, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ మరింత బలోపేతం కావాలంటే గ్రామ స్థాయిలో పార్టీ విస్తృతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణేదల నాగబాబు సూచించారు. మంగళవారం భోగాపురం మండలంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అధ్యక్షతన చేపట్టిన ఈ కార్యక్రమంలో నాగబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పనుల్లో ముందడుగు వేస్తు, నాణ్యతలో రాజీ పడకుండా చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఎందుకంటే పార్టీ నేడు ఈరోజు నిలబడిందంటే కేవలం ప్రజలు చూపించిన అభిమానమేనని, శక్తి వంచన లేకుండా పార్టీ కోసం శ్రమిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే పందాను కొనసాగిస్తూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నాయకత్వాన్ని మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పాలవలస యశస్విని, ఆదాడ మోహన్ రావు, భోగాపురం పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షులు వందనాలు రమణ, జలపారి అప్పుడు దొర తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మోసపూరిత హామీలివ్వడం

## చంద్రబాబుకి కొత్తకాదు

### : మజ్జి శ్రీనివాసరావు



**చీపురుపల్లి, జులై 29, మేజర్‌న్యూస్:** మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం చంద్రబాబు నాయుడు కి కొత్త కాదని జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. మండలంలోని కర్లం గ్రామంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంత్, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలు నాయుడు, బెల్లాన వంశీకృష్ణ, ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసపూరిత హామీలను వివరించి అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినా ఇచ్చిన హామీలను అమలు చెయ్యడంలో మీనమేషాలు లెక్కిస్తుందాన్నారు. విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్ మెంట్ రాలేదని, అలాగే నిరుద్యోగులకు ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు, రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అమలు చెయ్యలేదన్నారు. రైతాంగానికి ఎరువులు, విత్తనాలు సరిగా అందడం లేదని, రాష్ట్రంలో జరుగుతున్న మోసాలను వివరించారు. సూపర్‌సిక్స్ హామీలు మాటల్లోనే గానీ చేతల్లో అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొంచాడ శ్రీనివాస కుమార్, దన్నా న జనార్ధన్, ఎమ్ వి ఎస్ ఎన్ రాజు, బి శ్రీను, బి రమణ, కర్రోతు ప్రసాద్, సుంకరి శేఖర్ గుప్తా పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో పోలీసుల అవగాహన కార్యక్రమం

### విద్యార్థుల్లో చట్ట స్ఫూర్తి పెంపు



**అచ్యుతాపురం, జులై 29, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కాలేజీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ సిఐ విద్యార్థులకు ఈవిటీజింగ్, ఉమెన్స్ సేఫ్టీ, సైబర్ ఫ్రాడ్స్, రోడ్డు భద్రత (రోడ్ సేఫ్టీ) మరియు ప్రీకాషన్ చర్యలపై ముఖ్యమైన విషయాలు వివరించారు. సిఐ మాట్లాడుతూ – "పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. సాంకేతికతను సద్వినియోగం చేసుకోకపోతే, మనల్ని నష్టపరిచే ప్రమాదాలు పెరుగుతాయి. ముఖ్యంగా యువత – సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి" అని తెలిపారు. మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు తమ సందేహాలను అధికారులతో చర్చించి, చట్టపరంగా అప్రమత్తత పెంచుకున్నారు.

## సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన అదనపు సంచాలకులు



**సీతానగరం, జూలై 29, మెజర్‌న్యూస్:** మండలం లచ్చయ్యపేట గ్రామంలో రీసర్వే ప్రక్రియను సర్వే శాఖ అదనపు సంచాలకులు ఆర్ గోవిందరావు మంగళవారం తనిఖీ చేశారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి ప్రక్రియపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పలు లే అవుట్లను పరిశీలించిన పరిస్థితులకు అనుగుణంగా అర్హులకు వాటిని మంజూరు చేయుటకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన అదనపు మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియను రాష్ట్రంలో 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయుటకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి సర్వే పూర్తి చేయుటకు మొదటి, రెండవ విడతలలో పూర్తిచేసిన గ్రామాలు మినహా జిల్లాలలో మిగిలిన గ్రామాలన్నింటిలో 3వ దశలో రీ సర్వే చేపట్టాలని తెలిపారు. ఆగస్టు 5వ తేదీ కల్లా గ్రామ సరిహద్దులు గుర్తింపు, సెప్టెంబర్ 15 నాటికి రెవెన్యూ రికార్డు స్వచీకరణ, నవంబర్ ఐదు నాటికి ప్రభుత్వ స్థలాలు గుర్తింపు ప్రక్రియలు పూర్తి చేయాలని తెలిపారు. ఇళ్ల స్థలాలకు అవసరమైన స్థలాలను యిళ్ళ నిర్మాణాలకు అనువుగా ఉండే ప్రాంతాలలో ప్రతిపాదించాలన్నారు. జీవో నెంబర్ 30 ప్రకారం అర్హులైన పేదవారందరికీ క్రమబద్ధీకరణ చేయుటకు వివరాలు సేకరించాలన్నారు. పి జి ఆర్ ఎస్ కు సంబంధించి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఈ కార్యక్రమంలో అధిక ఫిర్యాదులు రెవెన్యూ కు సంబంధించినవి వస్తున్నాయన్నారు. రెవెన్యూ అర్జీ పరిష్కారంలో ఎండార్స్మెంట్ సక్రమంగా ఇవ్వాలన్నారు. ఆర్థికేతర అర్జీలు అన్నిటిని వెంటనే పరిష్కరించాలని, అర్జీదారులతో మాట్లాడి వారు సంతృప్తి చెందే విధంగా పరిష్కార విధానాన్ని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి .. మండల తాసిల్దార్ ప్రసన్నకుమార్. ఆర్ఐ శ్రీను. గ్రామ రెవెన్యూ అధికారులు తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దుకు కృతజ్ఞతలు తెలిపిన పాటి కాలువ రైతులు.



**పాయకరావుపేట, జులై 29, మేజర్‌న్యూస్:** గోపాలపట్నం గ్రామ పరిధిలో పాటి కాలువ పూడికతీతను ఒక వ్యక్తి అడ్డుకోవడంతో రైతులంతా ఆ సమస్యను టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే చించలపు పద్దు స్పందించి తహసిల్దార్ మహేశ్వరరావు మరియు ఇరిగేషన్ ఏఈ వినయ్ దృష్టికి తీసుకెళ్లగా అధికారులు మంగళవారం సర్వే చేసి హద్దులు నిర్ణయించి రైతులు సమక్షంలో మంగళవారం పాటి కాలువ పూడికలు తీయించి సమస్యను పరిష్కరించారు. దీంతో రైతుల సంతోషించి పద్దుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కలిదిండి సతీష్ రాజు, శ్రీరాంపురం పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, కాలువ సంఘం చైర్మన్ గణపర్తి చంద్ర నరసింహారావు, గణపర్తి రాజబాబు, గోపిరాజు, చంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.